ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



వార్త

సోమవారం 05, జనవరి 2026 16 పేజీలు



16వ పేజీలో...

## జిల్లాలో తొలిరోజు టెట్ పరీక్షలు ప్రశాంతం

### జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్

కొత్తగూడెం, జనవరి 4 ప్రభాతవార్త: జిల్లాలో నిర్వహిస్తున్న ఉపాధ్యాయ అర్హత పరీక్షలు (టెట్) మొదటి రోజు ఎలాంటి అవాంఛనీయ ఘటనలు లేకుండా



8వ పేజీలో...

# బూడిద.. దోపిడీ

కేజిఎఫ్ ని మించిన పాల్వంచ కేటీపీఎస్ బూడిద మాఫియా

ప్రభుత్వ సంస్థలోనే దోపిడీ రాజ్యం

సిండికేట్ కావాలంటూ సొసైటీలపై ఒత్తిడి

తరచుగా గొడవలు.. పోలీసులకు ఫిర్యాదు

**కొత్తగూడెం, ప్రభాతవార్త:** రాష్ట్రానికి తలమానికంగా ఉన్న కొత్తగూడెం థర్మల్ పవర్ స్టేషన్ (కేటీపీఎస్) కేంద్రంగా బూడిద దోపిడి యదేచ్ఛగా జరుగుతోంది. అచ్చం కేజీఎఫ్ సినిమాను తలపించే విధంగా పాల్వంచ కేటీపీఎస్ బూడిద మాఫియా జోరుగా సాగుతోంది... ప్రభుత్వ సంస్థలు దర్జాగా దోపిడి రాజ్యమేలుతున్న సిండికేట్ గా సొసైటీలో ఏర్పడాలని తరచూ గొడవలు జరుగుతున్న చర్యలు మాత్రం శూన్యం అంటూ పలువురు ఆరోపిస్తున్నారు. కేవలం బూడిద అనుకుంటే మీరు పొరపడినట్లే ఆ బూడిదతోనే లక్షలు సంపాదించు కుంటున్నారనేది అక్షర సత్యం...

అసలు బూడిదకు సంబంధించి టెండర్లు దక్కించుకొని వాటిని దర్జాగా విక్రయించు కోవడం తమ కాన్సర్లలోనే అధికారులు వద్ద సిబ్బందిని నియమించుకొని అధికార ప్రజాప్రతినిధుల అండదండలతో ఈ మాఫియాను జోరుగా సాగిస్తున్నట్లు తెలుస్తోంది.

పాల్వంచలోని కేటీపీఎస్ (కొత్తగూడెం థర్మల్ పవర్ స్టేషన్) కేంద్రంగా కొనసాగుతున్న బూడిద వ్యాపారం ఇక సాధారణ అవినీతి కాదు..

ఇది పూర్తిస్థాయి బూడిద మాఫియా, సిండికేట్ రాజ్యం, ప్రభుత్వ సంస్థలోనే సాగుతున్న బహిరంగ దోపిడీ అని స్థానిక ప్రజలు ఆరోపిస్తున్నారు. కొంతమంది ప్రజాప్రతినిధులు ప్రత్యక్ష-పరోక్ష కనుసన్నల్లో ఈ బూడిద మాఫియా నడుస్తోందన్న ఆరోపణలు ప్రజల్లో తీవ్ర ఆగ్రహాన్ని రగిలిస్తున్నాయి. లిక్కర్ సిండి కేట్‌ను కూడా మించిపోయే స్థాయిలో కేటీపీ ఎస్ బూడిద సిండికేట్ రోజువారీగా కోట్లు గడిస్తోందన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.




16 లో..

# సంపద కోసం సామ్రాజ్యవాద యుద్ధాలు

ప్రజాస్వామ్యంపై ట్రంప్ దాడి!

వెనుజులా పేరిట ప్రపంచానికి అమెరికా అసలుస్వరూపం

ఎన్ఆర్ఈజీఎస్ మార్పులు కార్పొరేట్ల కోసమే

సభకు రాని ప్రజాప్రతినిధులు రాజీనామా చేయాల్సిందే

జనవరి 18న సిపిఐ శతాబ్ది ఉత్సవాలు- సిపిఐ నేత డా. కె. నారాయణ

ఖమ్మం బ్యూరో, ప్రభాతవార్త

ప్రపంచంలో ప్రజాస్వామ్యాన్ని కాపాడుతున్నామంటూ మాట్లాడే అమెరికా, వాస్తవానికి సంపద కోసం దేశాలపై దాడులు చేస్తోందని సిపిఐ జాతీయ కంట్రోల్ కమిషన్ ఛైర్మన్ డా. కె. నారాయణ తీవ్రంగా విమర్శించారు. వెనుజులాలో మాదక ద్రవ్యాల సరఫరా పేరుతో ట్రంప్ ప్రభుత్వం చేస్తున్న ఆరోపణలు పూర్తిగా నిరాధారమని, అక్కడి చమురు సంపదనే లక్ష్యంగా పెట్టుకుని ప్రజాస్వామ్య ప్రభుత్వాన్ని కూల్చే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపించారు. ఆదివారం ఖమ్మంలోని గిరిప్రసాద్ భవన్‌లో జరిగిన మీడియా




16 లో..

# సమన్వయంతో పని చేస్తే అద్భుత ఫలితాలు : కలెక్టర్

## మధిర పీఠంపై మళ్లీ.. మగువనేనా?

జనాభాలో ఓటర్లలో మహిళలే అధికం




16వ పేజీలో...

## సంపద కోసం సామ్రాజ్యవాద యుద్ధాలు..

**(మొదటి పేజీ తరువాయి..)**

సమావేశంలో నారాయణ మాట్లాడుతూ, వెనుజులాలో ప్రజల చేత ఎన్నుకోబడిన ప్రభుత్వం ఉన్నప్పటికీ చర్చల మార్గాన్ని విస్మరి ంచి అమెరికా ప్రపంచ పోలీస్‌లా వ్యవహరి స్తోందని మండిపడ్డారు. అంతేకాకుండా అనేక సంచలనాత్మకమైన ఆరోపణలు చేశారు ఆయిల్ కోసమే వెనుజులాపై దాడివెనుజులా అధ్యక్షుడు, ఆయన కుటుంబ సభ్యులను బంధీలుగా మార్చడం ద్వారా అమెరికా తన అసలైన ఉద్దేశాన్ని బయట పెట్టిందని నారాయణ అన్నారు. ప్రజాస్వామ్య దేశాలపై విదేశీ శక్తులకు దాడి చేసే హక్కు లేదని స్పష్టం చేశారు. అణు ఆయుధాల పేరుతో ఇరాక్‌పై దాడి చేసి సద్దాం హుస్సేన్‌ను హతమార్చిన అమెరికా, ఆ ఆయుధాల ఆనవాళ్లు ఏమయ్యాయో ఇప్పటికీ చెప్పలేకపోతోందని నారాయణ గుర్తుచేశారు. అదే తరహా కుట్ర ఇప్పుడు వెనుజులాపై అమలు చేస్తున్నారని ఆరోపించారు. వెనుజులాపై అమెరికా దాడులు భారతదేశానికి కూడా నష్టకరమని నారాయణ హెచ్చరించారు. చమురు ఎగుమ తులను అడ్డుపెట్టుకుని భవిష్యత్తులో భారత్‌పై కూడా అమెరికా ఒత్తిడి తెచ్చే ప్రమాదం ఉందని పేర్కొన్నారు. దీనిపై కేంద్ర ప్రభుత్వం తక్షణమే స్పందించాలని డిమాండ్ చేశారు. ఎన్ఆర్ఈజీఎస్ మార్పుల వెనుక కార్పొరేట్ కుత్రమ్యానిస్టుల పోరాట ఫలితంగా వచ్చిన జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని కార్పొరేట్ ప్రయోజనాల కోసం నిర్వీర్యం చేస్తున్నారని నారాయణ ఆరోపించారు. 40 కుటుంబాలకు 28 లక్షల కోట్ల రూపాయల రాయితీలు ఇచ్చిన కేంద్ర ప్రభుత్వం, 85 కోట్ల మందికి 10 లక్షల కోట్లు ఖర్చు చేయడానికి వెనుకాడుతోందని విమర్శించారు. గాంధీ–నెహ్రూలపై బీజేపీ భావజాల దాడిబీజేపీ గాంధీ, నెహ్రూలను చరిత్ర నుంచి చెరిపివేయాలని చూస్తోందని నారాయణ విమర్శించారు. గాంధీజీని భౌతికంగా హతమార్చిన శక్తులే ఇప్పుడు ఆయన పేర్లను, భావజాలాన్ని మార్చే ప్రయత్నాలు చేస్తున్నాయని అన్నారు.

సభ బైకాట్ చేస్తే రాజీనామా తప్పదుశాసనసభకు వెళ్లకుండా ప్రజా సమస్యలను చర్చించని ప్రజాప్రతినిధులు వేతనాలు పొందడం అన్యాయ మని నారాయణ వ్యాఖ్యానించారు. సభను బైకాట్ చేసిన వారు వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. తెలుగు రాష్ట్రాల మధ్య నీటి వివాదాలను రాజకీయంగా కాకుండా చర్చల ద్వారా పరిష్కరించాలని సూచించారు. జనవరి 18న సిపిఐ చారిత్రిక సిపిఐ శతాబ్ది ఉత్సవా ముగింపుగా జనవరి 18న లక్షలాది మందితో సిపిఐ శతాబ్ది ఉత్సవాల చారిత్రిక సభ నిర్వహించనున్నట్లు నారాయణ తెలిపారు. దేశ విదేశాల ప్రతినిధులు హాజరయ్యే ఈ సభ మతోన్మాద శక్తులకు గట్టి హెచ్చరికగా ఉంటుందని అన్నారు.

# రవాణా మాసోత్సవాల్లో డ్రైవర్ల ఆరోగ్యానికి పెద్ద పీట

### ఖమ్మంలో ఘనంగా మెడికల్ క్యాంప్ ప్రారంభం

### 150 మంది డ్రైవర్లకు ఉచిత ఆరోగ్య, కంటి పరీక్షలు



**ఖమ్మం బ్యూరో, ప్రభాతవార్త**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న రవాణా మాసోత్సవాలు సందర్భంగా ఆదివారం ఖమ్మం జిల్లా రవాణా శాఖ కార్యాలయంలో డ్రైవర్లకు ఉచితంగా జనరల్ హెల్త్ చెకప్‌లు, కంటి చూపు పరీక్షలు నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో సుమారు 150 మంది డ్రైవర్లు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఆర్టీఏ అధికారులు, వైద్యుల సమన్వయంతో కార్యక్రమంతా కార్యక్రమంలో ఆర్టీఏ బోర్డు మెంబర్ గజ్జెల్లి వెంకన్న, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ స్వర్ణలత ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్లు దినేష్, సుమలత, రవిచందర్, స్పార్టకస్తో పాటు ప్రముఖ వైద్యులు డా. గౌతమ్ నరేష్, డా. మాదిరాజు అశోక్ డ్రైవర్లకు వైద్య సేవలు అందించారు. యూనియన్ నాయకులు, సిబ్బంది విస్తృత పాల్గొనడంతో శిబిరంలో ఆర్టీఏ సిబ్బంది రవి, సీతారాములు, సునీల్, హరి, విజయలక్ష్మి, కానిస్టేబుల్ రమేష్, సరిత, హోంగార్డులు పాషా, ఖాదర్, బాబు, ప్రభాకర్, సురేష్ పాల్గొన్నారు. అలాగే ఆటో యూనియన్ నాయకులు జిల్లా ఉపేందర్, పూర్ణ గౌడ్, నరసయ్య, లక్ష్మణ్, కార్ ట్రావెల్స్ అసోసియేషన్ నాయకులు సిటీ ట్రావెల్ ప్రభాకర్, శ్యామ్ ట్రావెల్స్ శ్యామ్, డ్రైవింగ్ స్కూల్ అసోసియేషన్ నాయకులు మధు, కార్ ట్యాక్సింగ్ డ్రైవర్స్ యూనియన్ నాయకులు వనం వీరభద్రం, సాగర్, నరేష్ రెడ్డితో పాటు పెద్ద సంఖ్యలో డ్రైవర్లు హాజరయ్యారు.

## ప్రజల పక్షాన నిలబడే ధైర్యమే వార్త దినపత్రిక ప్రత్యేకత.మంత్రి సీతక్క

**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త.**

మేడారంలోని హరిత హోటల్ వేదికగా ఆదివారం వార్త దినపత్రిక నూతన సంవత్సర క్యాలెండర్‌ను మంత్రి సీతక్క ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ.. తన చేతిలో మీదుగా వార్త దినపత్రిక నూతన క్యాలెండర్ ఆవిష్కరించడం తనకెంతో ఆనందంగా ఉందన్నారు. ఈ సందర్భంగా ఒక విషయం గర్వంగా చెప్పాలన్నారు.. వార్త దినపత్రిక కేవలం వార్తలను ప్రచురించే పత్రిక మాత్రమే కాదు, ప్రజల హృదయాల స్పందనను పట్టుకునే ఒక బాధ్యతాయుతమైన వేదిక అని మంత్రి సీతక్క అన్నారు. సమాజంలో ఎవరైనా బాధలో ఉంటే, వారి గొంతుగా నిలిచేది నిజమైన జర్నలిజం. అలాంటి జర్నలిజాన్ని వార్త దినపత్రిక నిబద్ధతతో కొనసాగి స్తోందని ,బడుగు, బలహీన, అనగారిన వర్గాల సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చి, పాలకుల దృష్టికి తీసుకెళ్లడంలో వార్తాపత్రిక చూపుతున్న చిత్తశుద్ధి అభినందనీ యమన్నారు. అనేక సమస్యలపై నిష్పక్షపా తంగా వ్యవహరిస్తూ, నిజం వైపు నిలబడటం అంత సులభమైన విషయం కాదు. ఒత్తిళ్లు ఉన్నా, ప్రలోభాలు ఎదురైనా, ప్రజల పక్షాన నిలబడే ధైర్యం వార్త దినపత్రిక ప్రత్యేకత. ముఖ్యంగా ఆదివాసీ, గిరిజన సమాజాల సంస్కృతి, సంప్రదాయాలు, వారి హక్కుల కోసం ఈ పత్రిక చేస్తున్న అక్షర సమరం ప్రశంసనీయం అన్నారు. ఇలాంటి విలువలతో కూడిన పత్రికలు మరింత బలపడాలని, నిజాన్ని చెప్పే కలం ఎప్పుడూ తలవంచకూడదని, భవిష్యత్తులో కూడా వార్త దినపత్రిక ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకుంటూ, సమాజ మార్పుకు దోహదపడే శక్తిగా ముందుకు సాగుతున్న యాజమాన్యానికి, పత్రికాధిపతి గిరీష్ కుమార్ సంఘీ కి హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మంత్రి సీతక్క, ములుగు జిల్లా బ్యూరో గంగాధర్ రెడ్డి, జిల్లా క్రైమ్ బ్యూరో వాసం నాగరాజు, రీజనల్ కోఆర్డినేటర్ దావూద్, కళ్లెం రవీందర్ రెడ్డి, వేమ సురేష్, బచ్చు రవిచందర్, గౌరీ శంకర్, పిల్లలమర్రి శివ,దామోదర్ పాల్గొన్నారు.



## ఆర్థిక సాయం చేసిన జాడి వెంకటేశ్వర్లు

**గంగారం జనవరి 04(ప్రభాతవార్త**



గంగారం మండలం మడగూడ గ్రామానికి చెందిన యాప కిరణ్ ఇల్లు శుక్రవారం విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో పూర్తిగా కాలిపోయి ఆర్థిక సహాయం కోసం ఎదురు చూస్తున్న కుటుంబానికి గంగారం కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జాడి వెంకటేశ్వర్లు పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రివర్యులు ధనసరి అనసూయ సీతక్క ఆదేశాల మేరకు ఆదివారం యాప కిరణ్ కుటుంబాన్ని పరామర్శించి నిత్యవసర సరుకులు బియ్యం, పప్పులు, కూరగాయలు, ఆర్థిక సాయం అందించారు. ఈ సందర్భంగా జాడి వెంకటేశ్వర్లు మాట్లాడుతూఅగ్నికి ఆహుతి అయి సర్వం కోల్పోయిన కుటుంబం తమ వస్తువులు బట్టలు , నగదు , ముఖ్యమైన పత్రాలు, నగలు..కోల్పోయి తీవ్ర ఆర్థిక, మానసికంగా ఇబ్బంది పడుతున్నారు, ఇన్ని సంవత్సరాల కష్టం,తో నిర్మించుకున్న ఇల్లు, ఉపాధి కోల్పోయి రోడ్డున పడ్డారు, కావున స్వచ్ఛంద సంస్థల ముందుకు వచ్చి నిరుపేద కుటుంబాన్ని ఆదుకోవాలని కిరణ్ కుటుంబానికి అండగా నిలబడదానికి ముందుకు రావాల్సిందిగా మేధావులకు, ఉద్యోగులకు, వ్యాపారస్తులకు , మానవతా దృక్పథంతో ఎవరైనా ఈ కుటుంబానికి తమకు తోసినంత ఆర్థిక సాయం చేసి వారికి అండగా నిలబడాలని మనసారా కోరుకుంటున్నాను అని అన్నారు. ఈ కార్యక్రమంలో మడగూడెం గ్రామ పంచాయతీ సర్పంచ్ ఈసం సురేష్, ఉపసర్పంచ్ దుర్గారావు శ్రీలత, మాజీ సర్పంచ్ సుంచ వెంకట్ లక్ష్మి ృ, కాంగ్రెస్ పార్టీ నాయకులు దుర్గం లవ్వయ్య, యాప అశోక్ , సమ్మయ్య, మోకాళ్ళ రాజు, దుర్గం ముత్తయ్య పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి గౌడ కౌండిన్య సంఘం భరోసా



**ఇనుగుర్తి, జనవరి 4, ప్రభాతవార్త:**

ఇనుగుర్తి మండల కేంద్రానికి చెందిన గౌడ కౌండిన్య సంక్షేమ సంఘ సభ్యులు బండారి శ్రీనివాస్ తల్లి సముద్రమ్మ అనారోగ్యం తో మృతి చెందటం తో ఆదివారం నాడు వారి కుటుంబాన్ని గౌడ కౌండిన్య సంక్షేమ సంఘ బాధ్యులు పరామర్శించి, సముద్రమ్మ చిత్రపటానికి నివాళులు అర్పించి, సంఘం తరుపున ఇచ్చే 2500 రూ. అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో సంఘం అధ్యక్షులు కూటికంటి మధు, కోశాధికారి వేముల శ్రీనివాస్, ఉపాధ్యక్షులు కందునూరి శ్రీనివాస్, సంఘం నాయకులు పాల సంపత్, కూటికంటి చిన్న మధు, దుబ్బాక రవి, బుర్ర సందీప్, బండారి రామక్రిష్ణ, బండారి లింగమూర్తి పాల్గొన్నారు.

## రాష్ట్ర వాలీబాల్ జట్టుకు లావణ్య ఎంపిక



**నరసింహుల పేట జనవరి 4 ప్రభాత వార్త**

మండలంలోని జయపురం గ్రామానికి చెందిన క్రీడాకారుని వందు లావణ్య తెలంగాణ రాష్ట్ర వాలీబాల్ జట్టుకు ఎంపిక కావడంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు వారణాసిలో జరుగుతున్న 72వ జాతీయ వాలీబాల్ పోటీలకు నేటి నుంచి 11వ తేదీ వరకు హాజరు కావడం జరుగుతుందని జే పురం గ్రామానికి చెందిన రిటైర్డ్ ఉపాధ్యాయుడు కోచ్ వీరారెడ్డి తెలిపారు లావణ్య ఎంపిక కావడంతో గ్రామానికి చెందిన వంగాల చారిటబుల్ ట్రస్ట్ శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ ఎగ్జిటివ్ డైరెక్టర్ ప్రవీణ్ కుమార్ రెడ్డి గ్రామస్తులు అభినందించారు.

# కోలెం రాజాలు అంత్యక్రియలకు ఆర్థిక సాయం

### అందజేసిన మద్దులపల్లి

### సర్పంచ్ నాగమణి, ఉప సర్పంచ్ వెంకటేశ్వర్లు

*కామేపల్లి, జనవరి 4 ప్రభాతవార్త :*

కామేపల్లి మండలం మద్దులపల్లి గ్రామా నికి చెందిన కోలెం శ్రీను తండ్రి కోలెం రాజాలు ఆదివారం మృతి చెందడంతోఅంత్యక్రియల నిమిత్తం సర్పంచ్



పడిగ నాగమణి, బిఆర్ఎస్ మండల ఉపాధ్య క్షులు సామ మోహన్ రెడ్డి, ఉప సర్పంచ్ గడ్డం వెంకటేశ్వర్లు రూ.5వేలను ఆర్థిక సహాయంగా అందజేశారు.రాజాలు మృతి పట్ల తీవ్ర సంతాపాన్ని వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.కు టుంబ సభ్యులను పరామర్శించి మనో ధైర్యం కల్పించారు.ఈ కార్యక్రమంలో సామ రామిరెడ్డి,మన్నెం వెంకటేశ్వర్లు,గణ పతి వీరన్న,మాజీ సర్పంచ్ పుల్సం జయ మ్మ,వర్ష బాబు,కదారీ సైదులు,మొర్రి మేక ల నాగయ్య,కాత్రాల కోటయ్య,పుల్సం శ్రీను,దరావత్ కోటయ్య తదితరులు పాల్గొన్నా రు.

# అంగన్‌వాడి పిల్లలకు యూనిఫాం పంపిణీ

### హెచ్ఎం గుడిపూడి శ్రీనివాసరావు

*కామేపల్లి, జనవరి 4 ప్రభాతవార్త :*

తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మ కంగా తొలిసారి రాష్ట్ర వ్యాప్తంగా అంగన్ వాడి పిల్లలకు ఉచితం గా యూనిఫాం పంపిణీ కార్యక్రమాన్ని ప్రవేశపెట్టిన విష యం తెలిసిందే.ఈ కార్యక్రమంలో భాగం గా నెమలిపురి తండా,సపావట్ తండా అంగన్‌వాడి కేంద్రాలలో ఉచిత




యూని ఫాం పంపిణీ కార్యక్రమాన్ని నెమలిపురి తండా పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు గుడిపూడి శ్రీనివాసరావు,వార్డు మెంబర్ బదావత్ సుజాత లు ప్రారంభించారు.ఈ సందర్భంగా ప్రధాన ఉపాధ్యాయులు గుడిపూడి శ్రీనివాసరావు మాట్లాడుతూ, అంగన్‌వాడి పిల్లలకు ఉచి తంగా యూనిఫార్మ్ పంపిణీ చేయడం ఎంతో శుభపరిణామ మని,దీని ద్వారా పిల్లల్లో విద్యపై ఆసక్తి పెరుగుతుందని అన్నారు.అలాగే ప్రభుత్వము ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల ను పూర్తిస్థాయిలో వినియోగిం చుకుంటూ అంగన్‌వాడి కేంద్రాలను మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని సూచించారు.ఈ కార్యక్రమం లో అంగన్‌వాడి టీచర్లు టి. పద్మ,జె.కవిత,ఉపాధ్యాయు లు ఎన్.వెంకన్న,ఏ.రాము, అంగన్‌వాడి పిల్లల తల్లిదండ్రు లు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఆదెర్ల సులోచన లక్ష్మీనారాయణ ను అభినందించిన రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి

*కామేపల్లి, జనవరి 4 ప్రభాతవార్త:*

కామేపల్లి మండలం మద్దులపల్లి గ్రామా నికి చెందిన ఆదెర్ల సులోచన లక్ష్మీ నారా యణ ను తెలంగాణ రాష్ట్ర అగ్రికల్చర్ కమిషన్ సభ్యులు రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి,మండల కాంగ్రెస్ అధ్యక్షులు గింజల నరసింహారెడ్డి ఆదివారం అభినందించా రు.ఇటీవల జరిగిన పంచాయతీ ఎన్నికల్లో 10 వార్డు సభ్యురాలుగా విజయం సాధిం చటంతో శాలువా కప్పి సత్కరించారు.



నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని స్వీట్స్ పంపిణీ చేసి శుభాకాంక్షలు తెలి పారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకు లు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# మూడు ఇసుక టిప్పర్లు పట్టివేత

*తల్లాడ, జనవరి 04, ప్రభాతవార్త*

ఆంధ్రప్రదేశ్‌లోని తూర్పు గోదావరి జిల్లా, కొవ్వూరు నుండి ఖమ్మంకు అక్రమంగా తరలిస్తున్న మూడు ఇసుక టిప్పర్లను ఎస్సై ఎన్. వెంకటకృష్ణ



ఆధ్వర్యంలో సిబ్బంది స్వాధీనం చేసుకున్నారు. తెల్లవారుఝామున వాహనాలు గ్రీన్ ఫీల్డ్ హైవేపై అధికారుల కళ్ళు గప్పి, తల్లాడ మండలం, కేశవాపురం వద్దకు రాగానే సమాచారం అందుకున్న ఎస్సై వాటిని స్వాధీనం చేసుకుని ముగ్గురు డ్రైవర్లతోపాటు ఖమ్మంకు చెందిన స్మగ్లర్ సుమంత్‌పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై ఎన్. వెంకట కృష్ణ తెలిపారు. అనుమతుల్లేకుండా ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై హెచ్చరించారు. గత ఐదు నెలల క్రితం కేశవాపురం వద్ద ఎస్సై టిప్పర్లను స్వాధీనం చేసుకున్న విషయం తెలిసిందే.

# సమస్యల వలయంలో తల్లాడ పంచాయితీ

### సిబ్బంది కొరత..

### కోతుల సమస్య, వెలగని వీధి దీపాలు..

### సమస్యలపై దృష్టి సారించిన నూతన సర్పంచ్

*తల్లాడ, జనవరి 04, ప్రభాతవార్త*

తల్లాడ మేజర్ పంచాయితీలో సమస్యలు కుప్పలు తెప్పలుగా ఉన్నాయి. ఓ వైపు నిధుల కొరత.. మరో వైపు పాలకవర్గం లేకపోవడంతో అధికారులు కూడా తమ పని తాము చేసుకుంటూ కాలం వెళ్ళదీస్తున్నారు. జిల్లాలోనే మేజర్ పంచాయితీగా ఉన్న తల్లాడ పంచాయితీలో పారిశుద్ధ్య కార్యక్రమాల పనులు చేసేందుకు సిబ్బంది కొరత గ్రామంలో వీధి దీపాలు లేక కొన్ని రహదారులు అంధకారంలో ఉన్నట్లు తెలుస్తోంది. పంచాయితీలకు నిధుల కొరత ఉండటంతో విద్యుత్ లైట్లు కూడా అప్పు ఇవ్వడం లేదు. ఈ పరిస్థితి మండల వ్యాప్తంగా ఉంది. అలాగే కోతుల బెడద తీవ్రంగా ఉంది. పంచాయితీ అభివృద్ధి కంటే కోతులను పట్టించాలని పంచాయితీ ఎన్నికల్లో ప్రచారానికి వెళ్ళిన సర్పంచ్‌లను ప్రశ్నించగా గెలిచిన సర్పంచ్ తాను మొదటి ప్రాధాన్యత అవసరమైతే ప్రజల భాగస్వామ్యంతో సమస్య లేకుండా చేయిస్తానని హామి ఇచ్చారు. అలాగే పంచాయితీ పరిధిలో గాంధీనగర్ తండా, నారాయణపురం గ్రామాలు తల్లాడ పంచాయితీలో ఉండగా సీసీ రోడ్లు గత ప్రభుత్వ హయాంతో పాటు స్థానిక ఎమ్మెల్యే కూడా సీసీ రోడ్లకు నిధులు మంజూరు చేయడంతో రోడ్లు దాదాపు 70 శాతం పూర్తవ్వగా డ్రైనేజీలు చూద్దామన్నా కనిపించడం లేదు. ప్రధానంగా కేతినేని థియేటర్ నుండి బస్టాండ్ వరకు కొత్తగూడెం రోడ్డు నుంచి బస్టాండ్ వరకు డ్రైనేజీల లేకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులెదుర్కొంటున్నారు. అలాగే తల్లాడ రింగ్‌రోడ్డు నుండి బస్టాండ్‌వైపు నీళ్ళు వెళ్ళాలంటే వెళ్ళే పరిస్థితి లేదు. నేషనల్ హైవే అధికారులు ఇటీవల అండర్ గ్రౌండ్ ద్వారా పైప్‌లు వేసి తరలించాలని చేసిన ఫలితం విఫలమైంది. అప్పట్లో ఎంపిడిఓ సురేష్‌బాబు, అప్పటి తహశీల్దార్ సురేష్‌కుమార్, ఈఓ ఎన్‌యుఎంవి కృష్ణారావులు వారిపై ఒత్తిడి తెచ్చిన సంబంధిత నేషనల్ హైవే ఏఈ పల్లిపాడు వరకు మరమ్మత్తులు చేసుకుంటూ వచ్చామని, త్వరలోనే తల్లాడలో చేస్తామని చెప్పి పతా లేకుండా పోయారు. తల్లాడ టూ దేవరపల్లి రోడ్డు నేషనల్ హైవే పరిధిలో ఉండటంతో ఆర్అండ్‌బి పంచాయితీ రాజ్ అధికారులు ఏమీ చేయలేని నిస్సాహక స్థితిలో ఉన్నారు. దీంతో ఇటీవలే సర్పంచ్‌గా ఎన్నికైన పెరిక నాగేశ్వరరావు సమస్యలపై దృష్టి సారించాల్సిన పరిస్థితి ఏర్పడింది. సర్పంచ్ స్వతాహాగా రాజకీయ నాయకుడు కాకపోయినా సమస్యలపై పూర్తి అవగాహన కలిగిన వ్యక్తిగా గుర్తింపు ఉంది. సర్పంచ్‌గా తన పరిధి తెలుసుకుని నిధులు సమీకరించి సమస్యలను గుర్తించి పరిష్కారానికి ఎలాంటి చర్యలు తీసుకుంటారో వేచి చూడాల్సి ఉంది. ముందు పంచాయితీలో పనిచేసే కార్మికుల వేతనాలు సాధారణ కూలీల కంటే దయనీయంగా ఉండటంతో ఆయన దానిపై ఉన్నతాధికారులతో చర్చించి వేతనాలు పెంచి పంచాయితీలో పట్టు సాధించడం కోసం చేస్తున్న కృషి ఫలించాలని ఆశిద్దాం.









# రోడ్డు ప్రమాదంలో ఇరువురికి తీవ్రంగా గాయాలు

*నేలకొండపల్లి, జనవరి 4 ప్రభాతవార్త:*



గువ్వలగూడెం గ్రామ సమీపం లోని జాతీయ రహదారి పై ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు వ్యక్తులకు తీవ్రంగా గాయాలయ్యాయి. వేగంగా వస్తున్న డీసీఎం వాహనం బైక్ ను బలంగా ఢీకొనడంతో ఈ ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన వారిని బోదులబండ గ్రామానికి చెందిన కట్టెకోల మల్లేశం, అనంతు నాగేంద్ర రావుగా గుర్తించారు. గాయపడిన ఇరువురిని 108 అంబులెన్స్ వాహనం ద్వారా వైద్యం నిమిత్తం ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# హెల్మెట్ ధరించండి.. ప్రాణాలు కాపాడుకోండి..

*తల్లాడ, జనవరి 04, ప్రభాతవార్త*

హెల్మెట్ ధరించండి.. ప్రాణాలు కాపాడుకోండి అంటూ తల్లాడ పోలీస్‌లు హెల్మెట్‌తో ర్యాలీ నిర్వహించారు. ఇంఛార్జి ఏసిపి వసుంధర యాదవ్



ఆదేశాల మేరకు తల్లాడ ఎస్సై ఎన్. వెంకట కృష్ణ ఆధ్వర్యంలో పోలీస్‌లు, రాజకీయ నాయకులు, స్టేషన్‌కు వచ్చిన వారితో ద్విచక్ర వాహనాల ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనదారులు ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలని, హెల్మెట్ ధరించకుండా ప్రయాణం చేసినప్పుడు అనుకోకుండా ప్రమాదం జరిగితే వారి ప్రాణాలు గాలిలో కలిసినట్లేనని ఎస్సై వాపోయారు. ఈ కార్యక్రమంలో ఎస్సై వెంకటేష్, సిబ్బంది ఆంగోతు శ్రీను, నాయకులు జక్కంపూడి కిషోర్, ఎర్రి నరసింహారావు, కర్నాటి లక్ష్మారెడ్డి, షేక్ ఈసుబ్, బి. కుటుంబరావు పాల్గొన్నారు.

# లక్ష్మీపురం సర్పంచ్ పుస్తకాలు వితరణ

*తల్లాడ, జనవరి 04, ప్రభాతవార్త*

కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ జన్మదినం సందర్భంగా లక్ష్మీపురం సర్పంచ్ ఇనపనూరి అచ్చమ్మ, ఉప సర్పంచ్ బండి బాల శౌరి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే దంపతులను సన్మానించి, పిల్లలకు కావాల్సిన నోట్ పుస్తకాలు, పెన్నులు, ప్యాడ్‌లు ఎమ్మెల్యేకు అందజేశారు. ఈ సందర్భంగా వారిని ఎమ్మెల్యే అభినందించారు.



# ఆదివాసి ఆనవాళ్లు...!

- తెరపైకి ఇలవేల్పుల చరిత
- పీవో రాహుల్ అద్భుత సృష్టి
- పుస్తక రూపంలో అందుబాటులోకి
- భావితరాలకు సజీవ సంస్కృతి



చరిత్ర ఎంతగానో ఉపకరించనుంది.



**భద్రాచలం ప్రభాతవార్త:** పక్షుల కిలకిల రావాలు..! జింక పిల్లల గంతులు...! పచ్చని అడవులు...! ఆదివాసీల జీవనం...! మాఘ పున్నమి పండు వెన్నెల్లో ఇలవేల్పుల జాతరలు...! ప్రకృతి సమతుల్యత...! సాంప్రదాయ సజీవం...! ఇది ఆదివాసీ సమాజం...! అందమైన వారి నినాదం...!


ఆదివాసీ తెగల జీవన విధానం, సజీవ సాక్ష్యాలను ఇప్పటికే ట్రైబల్ మ్యూజియంలో భద్రపరిచిన భద్రాచలం ఐటీడీఏ పీవో రాహుల్ ఐఏఎస్ మరో అడుగు ముందుకేశారు. ఆదివాసి ఇలవేల్పుల చరితను వెలుగులోకి తెచ్చి భావి ఆదివాసీ సమాజానికి అందించేందుకు పూనుకున్నారు. తలపతులు, ఆర్తి బిడ్డల బృందం కొండ కోనల్లో సేకరించిన సమాచారం పుస్తక రూపం దాల్చుతోంది. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి...

### - తెరపైకి ఆదివాసీల ఇలవేల్పుల చరిత :

భద్రాచలం ఐటీడీఏ పీవో రాహుల్ గిరిజన పాలన సర్వత్ర ప్రశంసలు అందుకుంటోన్న విషయం విధితమే. ప్రతి అంశం వారికి ప్రత్యేకమే. గిరిజన అభ్యున్నతికి, వారి భాష, సంస్కృతికి పెద్దపీట వేస్తూ వచ్చిన పిఓ రాహుల్ అద్భుత ఆలోచన ట్రైబల్ మ్యూజియం ఆధునీకరణ. అంతటితోనే పిఓ రాహుల్ ఆగిపోలేదు. మరో నూతన సృష్టికి తెర లేపారు. అదే ఆదివాసి ఇలవేల్పుల చరిత్రను వెలుగులోకి తీసుకురావడం. తలపతులు, ఆర్తి బిడ్డలను బృందంగా ఏర్పాటు చేసి ఆంధ్ర, తెలంగాణ గోదావరి తీర ప్రాంతాల్లో సుమారు 142 ఇలవేల్పులు వెలిసిన ప్రదేశాలను సందర్శించి ఆదివాసి పెద్దమనుషులను, పూజరులను కలిసి 7గట్టు గోత్రాలు, 750 ఇంటిపేర్లతో ఉన్న ఇలవేల్పుల చరిత్రను సేకరింపజేశారు. పిఓ కూడా స్వయంగా ఈ బృహత్తర కార్యక్రమంలో పాల్గొన్నారు. సేకరించిన ఈ సమాచారాన్ని పుస్తక రూపంలో తీసుకువచ్చే ప్రయత్నం జరుగుతోంది. ఐటీడీఏ పీవో రాహుల్ స్వయంగా ఈ విషయాన్ని పరిశీలిస్తున్నారు. త్వరలోనే ఇది అందుబాటులోకి రానుంది. రాబోయే తరానికి ఈ ఆదివాసి

### - అద్భుత సాంస్కృతిక సంకలనం :

ఆదివాసి కోయ ఇలవేల్పుల చరిత్ర ఒక అద్భుతమైన సాంస్కృతిక సంకలనం అని చెప్పవచ్చు. అడవులు, కొండలు, నదులతో అనుబంధంగా జీవించే కోయ సమాజం తమ జీవన విధానంలో దేవతలను కేవలం ఆరాధన మూర్తులుగా మాత్రమే కాకుండా, తమ రక్షకులుగా, మార్గదర్శకులుగా, సామూహిక చైతన్యానికి ప్రతీకలుగా భావిస్తుంది. తరతరాలుగా నోటి మాటల ద్వారా,ఆచారాలు సాంప్రదాయాల ద్వారా నిలిచిన ఈ కులదేవతల విశ్వాసాలు కోయ తెగ యొక్క చరిత్ర, సామాజిక వ్యవస్థ,నైతిక విలువలను ప్రతిబింబిస్తాయి.22 అంశాల ఆధారంగా సేకరించబడిన సవివరణాత్మక సమాచారం, సమగ్రంగా విశదీకరించడం ఈ గ్రంథానికి ప్రామాణికతను సంతరించి పెట్టింది. కోయ తెగలో వివిధ కులదేవతల ఆవిర్భావ కథలు, పూజా విధానాలు,పండుగలు, ఇలవేల్పుల పండుగలు జరుపుకునే సమయము,వాటి వెనుక ఉన్న లోతైన అర్థాలను సమగ్రంగా పరిచయం చేసిన విశ్వసనీయమైన ప్రయత్నం ఈ పుస్తకంలో కనిపిస్తుంది. ఆధునికత ప్రభావంతో వేగంగా మారుతున్న జీవనశైలిలో కనుమరుగవుతున్న ఈ ఆచారాలను లిఖిత రూపంలో భద్రపరచటం గమనార్హం. ఈ గ్రంథం ద్వారా కోయ తెగ ఆధ్యాత్మిక వారసత్వాన్ని గౌరవిస్తూ భవిష్యత్తు తరాలకు ఒక అమూల్యమైన సంపద అందజేయడం చోటు చేసుకుంది. కోయ కులదేవతల అధ్యయనం ద్వారా మనకు ప్రకృతి మానవ సంబంధం,సామాజిక జీవనస్ఫూర్తి, భక్తి యొక్క సరళమైన శక్తివంతమైన రూపం ప్రస్ఫుటంగా కనిపిస్తుంది.ఈ పుస్తకం పరిశోధకులకు, విద్యార్థులకు అలాగే సాంస్కృతిక సంపదపై ఆసక్తి కలిగిన ప్రతి పాఠకునికి ఒక విశ్వసనీయ మార్గదర్శిగా నిలుస్తుందనటంలో ఏమాత్రము అతిశయోక్తి లేదు. ఈ అరుదైన సమగ్ర సంకలన రూపకల్పనకు మార్గదర్శకులు భద్రాచలం ఐటీడీఏ పీవో రాహుల్ ఐఏఎస్ ను మరి అభినందిద్దామా...!




## టీఎస్ యుటిఎఫ్ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతి కార్యక్రమం

**భద్రాచలం,టౌన్,ప్రభాతవార్త:** ప్రథమ మహిళా ఉపాధ్యాయిని



సంఘసంస్కర్త త్యాగశీలి సావిత్రిబాయి పూలే 195వ జయంతి సందర్భంగా ప్రాంతీయ కార్యాలయం భద్రాచలం నందు జిల్లా మహిళా కార్యదర్శి టి చిన్నక్క అధ్యక్షతన సావిత్రిబాయి పూలే జయంతి కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా యుటిఎఫ్ రిటైర్డ్ నాయకులు ప్రస్తుత 20వ వార్డు మెంబర్ ఇర్పా అనసూయ గారు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆమె మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే 1848 సంవత్సరం తన భర్తతో కలిసి బాలికల కోసం పూణేలో మొదటి పాఠశాలను ప్రారంభించారని, తను పాఠశాలలు ఏర్పాటు చేయడం మత ఛాందసవాదులకు నచ్చలేదని ఆమె పాఠశాలకు వెళ్లే దారిలో ఆమెపై బురద జల్లడం రాళ్లు విసరడం దూషించడం చేశారని అయినా బెదరకుండా మొక్కవోని దీక్షతో దేశంలో బాలికల విద్య కోసం పునాది వేసిన ఘనత సావిత్రిబాయి పూలే కు దక్కుతుందని తెలిపారు. ఇదే సందర్భంలో జిల్లా కార్యదర్శి ఎం సత్యనారాయణ మాట్లాడుతూ చదువులో తల్లి సావిత్రిబాయి పూలే జయంతిని మహిళా ఉపాధ్యాయ దినోత్సవం గా ప్రభుత్వం అధికారికంగా ప్రకటించడం ప్రశంసనీయమని తెలిపారు. టీఎస్ యుటిఎఫ్ 2011 లోనే తీర్మానం చేసి మహిళా ఉపాధ్యాయ దినోత్సవం గా ప్రకటించాలని కేంద్ర ప్రభుత్వానికి పంపించడం జరిగిందని గుర్తు చేశారు. టీఎస్ యుటిఎఫ్ నిర్వహించే కార్యక్రమంలో ఇదే ఒరవడితో అధిక సంఖ్యలో మహిళా ఉపాధ్యాయులు పాల్గొని చైతన్య స్ఫూర్తిని ప్రదర్శించాలని తెలియజేశారు. అనసూయ ను సన్మానం యుటిఎఫ్ లో కీలకంగా పనిచేసే రిటైర్ అయి ఇటీవల జరిగిన పంచాయతీ ఎన్నికలు 20వ వార్డు మెంబర్ గా ఎన్నికైన అనసూయ గారిని ఈ సందర్భంగా హాజరైన జిల్లా మండల నాయకులందరూ ఘనంగా సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఎస్ విజయ్ కుమార్, ప్రాంతీయ కార్యాలయ కన్వీనర్ టీవీఎస్ ప్రసాద్, ఐటీడీఏ సబ్ కమిటీ కన్వీనర్ టీ బాలు,భద్రాచలం మండల అధ్యక్షులు కొమరం శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి పి ఎస్ వి ప్రసాద్ బాబు, మండల ఉపాధ్యక్షులు కే ఎం కరుణ కుమార్, మండల కోశాధికారి ఎస్ ఆశాలత, ఎఫ్ డబ్ల్యూ ఎఫ్ కన్వీనర్ కే. సైదులు, మండల సీనియర్ సంఘ సభ్యులు ఎం.రజిని, బి మమత, దుమ్ముగూడెం మండల అధ్యక్షులు ఏ వెంకటేశ్వర్లు సహాధ్యక్షులు బి రమేష్, బి మంగ వేణి, మండల కార్యదర్శి బి. సమ్మక్క, దుమ్ముగూడెం సీనియర్ నాయకులు ఎన్ని ఆశలతో జె సమ్మక్క, ఎస్ సుబ్బలక్ష్మి, కే వసంత, ఏ రమేష్,ఎం రమేష్ చంద్, పి విజయబాబు, బూర్గంపాడు సీనియర్ సభ్యులు ఎం జె విజయశ్రీ, ఎం వి ఎల్ లక్ష్మి ప్రసన్న, సీనియర్ సభ్యులు ఆర్ భావ్య తదితరులు పాల్గొన్నారు.



## గిరిజన కుటుంబాలకు దుప్పట్లు, దోమతెరలు పంపిణీ

**దుమ్ముగూడెం ప్రభాతవార్త:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలంలోని బక్కచింతలపాడు మరియు కొండవాయి, కుమ్మడితోగు గ్రామాలు కుంట మండలం సుకుమా జిల్లా ఆదివాసి గిరిజనులు చలితో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయాన్ని కన్స్ట్రక్షన్ స్పెషాల్టీస్ ఐటీ సర్వీస్ ఇండియా (ప్రైవేట్ లిమిటెడ్) వారి దృష్టికి తీసుకువెళ్లారు.ఈ విషయంపై స్పందించిన టీం సంభవ ఫౌండేషన్ హైదరాబాద్ వారు, ఎంప్లాయిస్ ఆఫ్ కన్స్ట్రక్షన్ స్పెషాల్టీస్ ఐటీ సర్వీస్ ఇండియా (ప్రైవేట్) లిమిటెడ్ ఉద్యోగుల సహకారంతో సహాయ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. వారి సహకారంతో మొత్తం 68 గిరిజన కుటుంబాలకు దుప్పట్లు మరియు దోమ తెరలు జతగా గత శని,ఆది వారాలు వరసగా పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో టీం సంభవ సభ్యులు శ్రీకాకులపు సత్యప్రసాద్ మరియు సీతానగరం పర్ణశాల



యూత్ సభ్యులు సవిడిబోయిన చంద్రకిరణ్, సవిడిబోయిన సందీప్, నల్లపు అరవింద్,ఆకుల సాయి ప్రసాద్ మరియు అంజూరి సత్యసాయి తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. ఈ సేవా కార్యక్రమం ద్వారా మారుమూల గిరిజన కుటుంబాలకు చలికాలంలో కొంత ఊరట లభించిందని గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేశారు.

## అంధుల జీవితాలలో వెలుగులు నింపిన సాధకుడు,లూయిా బ్రెయిలీ....

**భద్రాచలం క్రైమ్, ప్రభాతవార్త :** స్థానిక సుభాష్ నగర్ కాలనీ నందు మహజన సోషలిస్టు పార్టీ ఎం ఎస్ పి , మహజన మహిళా సమైక్య ఎంఎంఎస్ ఆధ్వర్యంలో కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పిహెచ్పిఎస్ బ్లైండ్ డిజెబిలిటీ రాష్ట్ర ప్రచార కార్యదర్శి మిట్టపల్లి నరేంద్ర, హెచ్ఆర్పి జిల్లా ప్రధాన కార్యదర్శి ,వికలాంగుల నాయకులు కిష్ట శ్రీనివాస్ రావు, మహజన మహిళా సమైక్య జిల్లా అధ్యక్షురాలు మేకల లత, ఎం ఎస్ పి జిల్లా సీనియర్ నాయకులు అలవాల రాజా పెరియార్ లు మాట్లాడుతూ....సమాజం చేత వంచనకు, అవమానాలకు, చీత్కారాలకు గురై అంధత్వాన్ని దూషించుకుంటు మాత్రుతుకితేనే నిరాశా నిస్పృహల్లో జీవించేవారు కృంగిపోకుండా, వారిలో ఆత్మస్థైర్యాన్ని, ధైర్యాన్ని నింపి అందత్వం చూసే మనిషికే కానీ మనకు లేదని, మనం ఎందులో తక్కువ కాదని, మనం తలుచుకుంటే సాధించలేనిది ఏదీ లేదని చేసి నిరూపించిన గొప్ప వ్యక్తి లూయిస్ బ్రెయిలీ 217వ జయంతి సందర్భంగా కేక్ కటింగ్ చేయడం సంతోషకరమని అన్నారు.అంధుడై ఉండి కూడా తాను చదువుకొని, ఆ అందులకే లిపిని కనుకొని, తను చదువుకున్న విద్యాలయానికే ప్రొఫెసర్ గా నియమితులవ్వడం, ప్రపంచ దేశాలకే తను నేడు స్ఫూర్తిగా నిలవడం గొప్ప విషయం అని గుర్తు చేశారు. అదే విధంగా



లూయిస్ బ్రయిలీ ని స్ఫూర్తిగా తీసుకొని సామాజిక, ఆర్థిక, రాజకీయ ఫలాలు అందక చీకట్లో బతుకుతున్న అణగారిన, పీడిత వర్గాల జీవితాల్లో వెలుగులు నింపేందుకు మహజన నేత పద్మ శ్రీ మందకృష్ణ మాదిగ నాయకత్వంలో సామాజిక న్యాయమే ఎజెండాగా భారత రాజ్యాంగ ప్రవేశిక అమలునే మేనిఫెస్టోగా మహజన సోషలిస్టు పార్టీ ని ఏర్పాటు చేయడం జరిగిందని, మహజనులైన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ ,అగ్రకుల ప్రజలను ఏకం చేసి ప్రతి గ్రామంలో మహజన సోషలిస్టు పార్టీని నిర్మాణం చేసి, సమాజ అభ్యున్నతి కోసం కృషి చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మహజన సోషలిస్టు పార్టీ నాయకులు బొడ్డు సత్యనారాయణ, మేకల వెంకటేష్, గద్దల ప్రవీణ్, హెచ్చు వంశీ, మోహిత్, ఎంఎంఎస్ జిల్లా అధికార ప్రతినిధి తెల్లం సమ్మక్క, బొడ్డు రమాదేవి, కొప్పుల నాగమణి, అలవాల రేవతి తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

**భద్రాచలం టౌన్, ప్రభాతవార్త :** విద్యుత్ కార్యాలయంలో ఎల్ సి ఆన్ 132 కె.వి అత్యవసరం మరమ్మత్తుల దృశ్య ఏర్పడనుందని భద్రాచలం విద్యుత్ శాఖ డివిజనల్ ఇంజనీర్ జీవన్ కుమార్ ఆదివారం ఒక ప్రకటన ద్వారా కోరారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... చర్ల, దుమ్ముగూడెం భద్రాచలం బూర్గం పహాడ్ మండలంలో విద్యుత్ సరఫరాను ఉదయం 8 గంటల నుంచి, సాయంత్రం ఐదు గంటల వరకు నిలిపివేస్తున్నట్లు తెలియజేశారు. వినియోగదారులు గమనించి సహకరించాలని కోరారు.

## బీసీ వర్గాలను చైతన్య పరచడమే మా లక్ష్యం

**యువత భవితవ్యమే మా ఆశయం**

**లక్ష్యం కోసమే లక్ష సైన్యం**

**ఆర్ ఎల్ డి నేత కే దిలీప్ కుమార్**

**బీసీ జేఏసీ నేత నరగోని**

*కారేపల్లి జనవరి4 ప్రభాతవార్త*

తెలంగాణ రాష్ట్రంలో బీసీ వర్గాలను చైతన్య పరచడమే లక్ష్యంగా పనిచేస్తూ చదువుకున్న విద్యార్థుల భవిష్యత్తే మా ఆశయంగా రాష్ట్రీయ లోక్ దళ్ పార్టీ పనిచేస్తుందని తెలంగాణ రాష్ట్ర లోకల్ పార్టీ అధ్యక్షులు మాజీ ఎమ్మెల్సీ కపిల్వాయి దిలీప్ కుమార్ బిసి జేఏసీ తెలంగాణ చైర్మన్ నేత శ్రీ నరగోని అన్నారు. మండల కేంద్రమైన కారేపల్లిలో ఆదివారం విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ బి ఆర్ఎస్ నేత మాజీ సీఎం కానీ కెసిఆర్ కుటుంబ అవినీతి పాలన అంతమై ప్రస్తుతం రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పాలన కొనసాగుతున్న ఎలాంటి మార్పు రాలేదని అన్నారు. బీసీలకు న్యాయం చేస్తామని ఇచ్చిన హామీలు అమలు చేయడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. ఎన్నికల సమయంలో ప్రజలకు 420 హామీలు అమలు చేస్తామని అధికారంలోకి వచ్చి వాటిని అమలు చేయకపోగా ప్రభుత్వం దగ్గర డబ్బులు లేవని తెలపడం విడ్డూరంగా ఉందని విమర్శించారు. రాష్ట్ర మంత్రులు సమన్వయం కొరబడిందని ఒకరిపై ఒకరు ఆరోపణలు చేసుకుంటూ కాలయాపన చేస్తున్నారే గాని పథకాల అమలులో శ్రద్ధ చూపడం లేదని ఎద్దేవా చేశారు. హామీలు బీసీ వర్గాలను చైతన్య పరుస్తూ చట్టబద్ధమైన రిజర్వేషన్లు కల్పించడంతోపాటు రాష్ట్రంలో మార్పు తీసుకురావడానికి ప్రయత్నాలు ముమ్మరం చేస్తున్నామన్నారు. స్థానిక ఎన్నికలైన ఎంపీటీసీ జడ్పిటిసి మున్సిపాలిటీలో తమ పార్టీ అభ్యర్థులు పోటీ చేస్తారని తెలిపారు అదేవిధంగా చదువుకున్న విద్యార్థులకు ఉపాధి అవకాశాలు కల్పించే క్రమంలో ఆర్ ఎల్ డి పార్టీ జాబు మేళ నిర్వహిస్తూ ఉద్యోగ అవకాశాలు కల్పిస్తుందన్నారు. హైదరాబాదులో ఏర్పాటుచేసిన జాబు మేళ1800 మంది నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించామన్నారు. త్వరలోనే తెలంగాణ రాష్ట్రంలో ప్రముఖ కంపెనీల సహకారంతో జాబ్ మేళాలు ఏర్పాటు చేస్తామన్నారు. రాష్ట్రంలో తమ లక్ష సాధనకై లక్ష సైన్యాన్ని ఏర్పాటుచేసి అవినీతి రూపుమాపటమే కాకుండా సమస్యల పరిష్కారానికై ఉద్యమిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిసి భద్రాద్రి కొత్తగూడెం చైర్మన్ ప్రసాద్ కొత్తగూడెం ఆర్ ఎల్ డి అధ్యక్షులు సతీష్ భువనగిరి అధ్యక్షులు బీరప్ప శ్రీ జానీ డి వై గిరి ప్రధాన కార్యదర్శులు మడకం ప్రసాద్ నరసింహారావు జి వెంకటేశ్వర్లు వెంకటస్వామి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.



## గ్రామీణ వైద్యుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలి

**గుర్తించి శిక్షణ ఇచ్చి సర్టిఫికెట్ అందజే యాలి**

**428 జీవోను అమలు చేయాలి**

**అభివృద్ధి సంక్షేమ ఫలాలు అందించాలి**

**జిల్లా అధ్యక్షులు బి.వెంకటేశ్వరరావు**

*కామేపల్లి, జనవరి 4 ప్రభాతవార్త:*

గ్రామీణ వైద్యుల న్యాయమైన సమస్యల ను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే పరిష్కరిం చాలని గ్రామీణ వైద్యుల సహాయక సం ఘం జిల్లా అధ్యక్షులు బి.వెంకటేశ్వరరా వు, జిల్లా ప్రధాన కార్యదర్శి వి.వీరాచారి,జిల్లా ఉపాధ్యక్షులు ఎం.శ్రీనివాసరావు, జిల్లా గౌరవాధ్యక్షులు కుందోజు లక్ష్మణా చారి,జిల్లా కోశాధికారి ఏ.అమృత రావు,జిల్లా కార్యవర్గ సభ్యులు ధారా సుందర్ కోరారు.ఆదివారం కామేపల్లి మండలం కొత్త లింగాల లక్ష్మీ




ఫంక్షన్ హాల్ లో గ్రామీణ వైద్యుల సహాయక సంఘం కామేపల్లి మండల 26వ,మహాసభనుపండుగ వాతావరణం లో ఘనంగా నిర్వహించారు.నూతన సంవత్సరాన్ని పురస్క రించుకొని సంఘం ఆధ్వర్యంలో రూపొం దించిన క్యాలెండర్లను లాంఛనంగా ఆవి ష్కరించారు.అనంతరం మండల అధ్యక్షు లు బందెల నాగేశ్వరరావు,మండల ప్రధా న కార్యదర్శి లేతాకుల మహబూబ్ రెడ్డి అధ్యక్షతన జరిగిన వార్షికోత్సవ సభలో వారు ప్రసంగించారు.గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు ఏ చిన్న వైద్య సహాయం వచ్చిన మొట్టమొదటగా ప్రథమ చికిత్స చేసేది గ్రామీణ వైద్యులేనని తెలిపారు.అంతేకా కుండా గ్రామాల్లో అర్ధరాత్రి,ఆపరాత్రి అనే తేడా లేకుండ



ప్రజల ఇంటికి వెళ్లి వారికి ప్రథమ చికిత్స సేవలు అందించే తమను అన్ని రకాలుగా ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.తమకు కనీస భద్రత కల్పించాలని,ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని, తమ సేవలను గుర్తించి తమకు ప్రభు త్వం ద్వారా అధికారిక గుర్తింపు ఇవ్వాల ని,ప్రభుత్వ సంక్షేమ పథకాల్లో తమను భాగస్వామ్యం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.శిక్షణ ఇచ్చి సర్టిఫికెట్లు అందజే యాలని కోరారు.428 జీవోను కూడా అమ లు చేయాలని అన్నారు.ఈ వార్షికోత్సవ కార్యక్రమంలో మండల అధ్యక్షులు బందె ల నాగేశ్వరావు,మండల ప్రధాన కార్యద ర్శి లేతాకుల మహబూబ్ రెడ్డి, మండల ఉపాధ్యక్షులు డి.రాము,మండల కోశాధి కారి రచ్చ అప్పారావు,ప్రచార కార్యదర్శిజి.రమేష్,కొండల్,కే.శ్రీనివాసరావు,ఉపేం దర్, వెంకన్న,నరసింహారావు, రాంబాబు, మనోజ్, శ్రీనివాస్, బిక్షపతి, ఆనం దరావు, సతీష్, ఇమామ్,తిరుపతిరావు,ఫక్రుద్దీన్తదితరులు పాల్గొన్నారు.



## రహదారి నిర్మాణ పనులు చేపట్టాలని ఓసి రోడ్డు వద్ద మాస్ లైన్ నిరసన

*కారేపల్లి జనవరి 4 ప్రభాతవార్త:*


ఖమ్మం ఇల్లందు ప్రధాన రహదారి ఖమ్మం ఆర్!!బి ఓసి రోడ్డు నుండి రాగబోయిన గూడెం రోడ్డుకు నూతన నిర్మాణ పనులు తక్షణమే చేపట్టాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ కారేపల్లి మండల కమిటి ఆధ్వర్యంలోఆదివారం ఖమ్మం ఆర్!!బి ఓసి రోడ్డు వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు .ఈ సందర్భంగా సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ డివిజన్ కార్యదర్శి టి. ఝాన్సీ, మండల కార్యదర్శి, టేకులగూడెం సర్పంచ్ గుమ్మడి సందీప్ మాట్లాడుతూ ఖమ్మం ఆర్ !! బీ రోడ్డు నుండి రాగ బోయినగూడెం వరకు నూతన బీటీ రోడ్డుకు నిర్మాణానికి 2025 జనవరి 22న రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య హాజరై ఖమ్మం ఆర్!!బి రోడ్డు నుండి రాగబోయినగూడెం రోడ్డు వరకు బీటీ రోడ్డు నిర్మాణం కోసం రెండు కోట్లు బడ్జెట్ తో రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. కానీ సంవత్సరం కాలం పూర్తి కావస్తున్నా నేటికీ రోడ్డు నిర్మాణం పనులు ప్రారంభం కాకపోవటం సిగ్గుచేటని అన్నారు. ఖమ్మం ఇల్లందు ప్రధాన రహదారి ఖమ్మం ఆర్ అండ్ బి రోడ్డు ఓసి మీదుగా టేకులగూడెం, రాగ బోయిన గూడెం, మొట్లగూడెం, చింతలపాడు, చీమలపాడు నుండి తిమ్మారావుపేట ,ఏనుకూరు , కల్లూరు, నుండి ఆంధ్రప్రదేశ్ వరకు ప్రతినిత్యం వందలాది వాహనాలు, ప్రయాణికులు ప్రయాణిస్తారు. కానీ ప్రభుత్వం రోడ్డు నిర్మాణ పనులు చేపట్టడంలో నిరక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఎద్దేవా చేశారు. మంత్రులు, ఎమ్మెల్యేలు, ప్రభుత్వ అధికారులు స్పందించి, ఈ రోడ్డు నిర్మాణ పనులు తక్షణమే ప్రారంభించాలని వారు డిమాండ్ చేశారు. లేనియెడల పెద్ద ఎత్తున ఉద్యమానికైనా వెనుకాడబోమని వారు ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ మండలం నాయకులు, ఉప సర్పంచ్ బిక్కసాని భాస్కర్, నాయకులు ఎన్ వి రాకేష్, పులకాని సత్తిరెడ్డి ,బాలు ,వేములపల్లి వీరన్న, ప్రకాష్, కిరణ్ ,కృష్ణ ,చింత ప్రసాద్ ,పాయం లక్ష్మి, మూర్తి, భద్రమ్మ ,గుమ్మడి రవి, తదితరులు పాల్గొన్నారు.




## రోడ్డు వద్ద మాస్ లైన్ నిరసన

*కారేపల్లి జనవరి 4 ప్రభాతవార్త:*

ఖమ్మం ఇల్లందు ప్రధాన రహదారి ఖమ్మం ఆర్!!బి ఓసి రోడ్డు నుండి రాగబోయిన గూడెం రోడ్డుకు నూతన నిర్మాణ పనులు తక్షణమే చేపట్టాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ కారేపల్లి మండల కమిటి ఆధ్వర్యంలోఆదివారం ఖమ్మం ఆర్!!బి ఓసి రోడ్డు వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు .ఈ సందర్భంగా సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ డివిజన్ కార్యదర్శి టి. ఝాన్సీ, మండల కార్యదర్శి, టేకులగూడెం సర్పంచ్ గుమ్మడి సందీప్ మాట్లాడుతూ ఖమ్మం ఆర్ !! బీ రోడ్డు నుండి రాగ బోయినగూడెం వరకు నూతన బీటీ రోడ్డుకు నిర్మాణానికి 2025 జనవరి 22న రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య హాజరై ఖమ్మం ఆర్!!బి రోడ్డు నుండి రాగబోయినగూడెం రోడ్డు వరకు బీటీ రోడ్డు నిర్మాణం కోసం రెండు కోట్లు బడ్జెట్ తో రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. కానీ సంవత్సరం కాలం పూర్తి కావస్తున్నా నేటికీ రోడ్డు నిర్మాణం పనులు ప్రారంభం కాకపోవటం సిగ్గుచేటని అన్నారు. ఖమ్మం ఇల్లందు ప్రధాన రహదారి ఖమ్మం ఆర్ అండ్ బి రోడ్డు ఓసి మీదుగా టేకులగూడెం, రాగ బోయిన గూడెం, మొట్లగూడెం, చింతలపాడు, చీమలపాడు నుండి తిమ్మారావుపేట ,ఏనుకూరు , కల్లూరు, నుండి ఆంధ్రప్రదేశ్ వరకు ప్రతినిత్యం వందలాది వాహనాలు, ప్రయాణికులు ప్రయాణిస్తారు. కానీ ప్రభుత్వం రోడ్డు నిర్మాణ పనులు చేపట్టడంలో నిరక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఎద్దేవా చేశారు. మంత్రులు, ఎమ్మెల్యేలు, ప్రభుత్వ అధికారులు స్పందించి, ఈ రోడ్డు నిర్మాణ పనులు తక్షణమే ప్రారంభించాలని వారు డిమాండ్ చేశారు. లేనియెడల పెద్ద ఎత్తున ఉద్యమానికైనా వెనుకాడబోమని వారు ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ మండలం నాయకులు, ఉప సర్పంచ్ బిక్కసాని భాస్కర్, నాయకులు ఎన్ వి రాకేష్, పులకాని సత్తిరెడ్డి ,బాలు ,వేములపల్లి వీరన్న, ప్రకాష్, కిరణ్ ,కృష్ణ ,చింత ప్రసాద్ ,పాయం లక్ష్మి, మూర్తి, భద్రమ్మ ,గుమ్మడి రవి, తదితరులు పాల్గొన్నారు.



## రాజకీయ కక్షపూరితంగానే నాపై అక్రమ కేసులు...

**- అధికారం ఎవరికి శాశ్వతం కాదు**

**- రానున్న ఎన్నికల్లో జడ్పిటిసిగా పోటీ చేసి సత్తా చూపిస్తా**

**- దాసుతండా సర్పంచ్ భూక్య చందర్ సింగ్ రాథోడ్..**



**టేకులపల్లి జనవరి 4 ప్రభాతవార్త :**
టేకులపల్లి మండలం కేంద్రంలోని ప్రెస్ క్లబ్లో ఆదివారం విలేకరుల సమావేశంలో దాసు తండా సర్పంచ్ భూక్య చందర్ సింగ్ రాథోడ్ మాట్లాడుతూ... శనివారం దాసుతండా గ్రామపంచాయతీ రేగుల తండా గ్రామంలో పారిశుద్ధ పనులు చేపట్టానని అన్నారు. ఈ క్రమంలో కాంగ్రెస్ నాయకులు ఇస్లావత్ రెడ్యా నాయక్ పనులు జరుగుతున్న వద్దకు వచ్చి ... ఇక్కడ సర్పంచులు ఎవరూ లేరని, తానే ఇంచార్జ్ అని చెప్పుకొని వాట్సాప్ గ్రూపులో పెట్టడం జరిగిందన్నారు. దీంతో రెడ్యా నాయక్ ను తనకు జేసిబి వద్ద పనేంటని పనులు మేం చేస్తుంటే మీరు చేస్తున్నట్లు చెప్పుకోవటం ఏంటని అడిగానని చెప్పారు. రెడ్యా నాయక్ తనపై స్థానిక పోలీస్ స్టేషన్లో తనపై కేసు పెట్టారని తెలిపారు. స్థానిక ఎస్సై ఫోన్ చేసి స్టేషన్ కి రమ్మని పిలిచారని, తాను కలెక్టర్ ఆఫీస్ లో ఉన్నానని చెప్పానని అన్నారు. సాయంత్రం తన ఇంటి వద్దకు పోలీసులు వచ్చి నేనే వస్తానని చెప్పినా.. తనను జీబులో ఎక్కించుకొని వెళ్లారని చందర్ సింగ్ అన్నారు. తనపై రాజకీయ కుట్రపూరితంగానే కేసు పెట్టారని అన్నారు. అధికార పార్టీ నాయకులు తనపై ఒత్తిడి తెచ్చిన వేధింపులు గురి చేసిన సహించేది లేదని హెచ్చరించారు. ఇటీవలే ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య దాస్ తండా పంచాయతీలో అభివృద్ధి పనులను పరిశీలించిన తనకు సమాచారం ఇవ్వలేదన్నారు. కాంగ్రెస్ పార్టీలో 12 సంవత్సరాలపాటు అనేక సేవలు అందించిన నాకు సర్పంచ్ టిక్కెట్ ఇవ్వకుండా ఇబ్బంది పెట్టారని, రాజకీయంగా నా ఎదుగుదల అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారని, ఇండిపెండెంట్ గా పోటీ చేసి గెలుపొందానని అన్నారు. ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, కాంగ్రెస్ నాయకులు కోరం సురేందర్ పాటు కాంగ్రెస్ పార్టీలో అనేక కార్యక్రమంలో పాలుపంచుకున్నారని తెలిపారు. రానున్న ఎన్నికల్లో జడ్పిటిసిగా పోటీ చేస్తానని, గెలుపొంది తీరుతానని ధీమా వ్యక్తం చేశారు.




## వెంకటేశ్వర స్వామి దేవాలయంలో పంచాయతీ పాలక మండలి పూజలు..

**చుంచుపల్లి, జనవరి 4 ప్రభాతవార్త:**



మండల పరిధిలోని విద్యానగర్ కాలనీ లో గల శ్రీ శ్రీ పద్మావతి గోదా సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం నందు ధనుర్మాసం సందర్భంగా విద్యానగర్ కాలనీ సర్పంచ్ భూక్య శాంతి శ్రీ , ఉప సర్పంచ్ వాసిరెడ్డి మురళి తో పాటు వివిధ వార్డ్ మెంబర్స్ కలసి ఆలయంలో ఆలయ అర్చకులు మరిగంటి శాయి గోపాలచార్యులు వేదమంత్రాలతో ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ... వెంకటేశ్వర స్వామి ఆశీస్సులతో విద్యానగర్ కాలనీ అభివృద్ధి , సంక్షేమంలో ఆదర్శంగా నిలుపుదామని ఆమె అన్నారు. అనంతరం ఆలయ కమిటీ ఛైర్మన్ వాసిరెడ్డి ప్రసాద్ ఆధ్వర్యంలో పాలక మండల కి తీర్థప్రసాదాలు అందజేస్తూ శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వివిధ వార్డ్ మెంబర్స్, ఆలయ కమిటీ సభ్యులు, స్థానికులు పాల్గొన్నారు.


## వలస ఆదివాసీలకు అండగా "రాహ" ఫౌండేషన్

**- నిత్యవసర సరుకుల పంపిణీ..**

**- పంపిణీ చేసిన సర్పంచ్ కొర్సా ఆదిలక్ష్మి, డైరెక్టర్ బచ్చు హరీ**

**ములకలపల్లి, జనవరి 4 ప్రభాతవార్త :**





నిరుపేద మారుమూల వలస ఆదివాసీలకు అండగా నిలవడం అభినందనీయమని మూకమామిడి సర్పంచ్ కోర్సా ఆదిలక్ష్మి అన్నారు. ములకలపల్లి మండలంలోని మూకమామిడి గ్రామ పంచాయతీ పరిధిలో గల ఏనుగప్పయ్య నగర్ గ్రామంలో రాహ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం నిత్యవసర సరుకులు మరియు మొక్కల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.

**- ప్రభుత్వ పథకాలకు దూరంగా వలస గ్రామాలు**

ఈ సందర్భంగా రాహ ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు బచ్చు హరీష మాట్లాడుతూ.. అటవీ ప్రాంతాల్లోని మారుమూల వలస ఆదివాసీ గ్రామాలు కనీస సౌకర్యాలకు నోచుకోకపోవడం విచారకరమని అన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు వీరికి చేరడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. మానవత్వంతో తమ వంతు సహాయంగా ఒక్కో కుటుంబానికి నెలకు సరిపడా బియ్యం, నిత్యవసర వస్తువులను పంపిణీ చేశామని తెలిపారు. అలాగే పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఇంటికీ ఒక మొక్కను అందజేశామని, భవిష్యత్ తరాలకు ఆక్సిజన్ అందించే బాధ్యత మనందరిపై ఉందని ఆమె పేర్కొన్నారు.

**- సమస్యల సుడిగుండంలో ఏనుగప్పయ్య నగర్**


అనంతరం సర్పంచ్ కోర్సా ఆదిలక్ష్మి గ్రామస్తులతో ముఖాముఖి నిర్వహించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో ప్రధానంగా మంచినీటి సమస్య, రహదారి మరియు విద్యుత్ సౌకర్యం లేకపోవడం, గర్భిణీలకు అంగన్వాడీ సదుపాయం అందకపోవడం, రేషన్ కార్డులు, వృద్ధాప్య పింఛన్లు రాకపోవడం, సాగు చేసుకుంటున్న పోడు భూములకు పట్టాలు లేకపోవడం వంటి సమస్యలను గ్రామస్తులు ఆమె దృష్టికి తెచ్చారు. ఈ సమస్యలను తక్షణమే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి శాయశక్తులా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ముఖ్యంగా పిల్లలను విద్యకు దూరం చేయకుండా పాఠశాలలకు పంపాలని తల్లిదండ్రులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ సంయుక్త మండల కార్యదర్శి కొర్సా రామకృష్ణ, నాయకులు ఎర్రగొర్ల రామారావు, నకిరేకంటి నాగేశ్వరరావు, రాహ ఫౌండేషన్ కోఫౌండర్ కొప్పరపు నాగేశ్వరి, సభ్యులు కందుకూరి రజిత, రవిచంద్ర, బచ్చు శ్రీకర్, గొర్లి తరుణ్, మరియు గ్రామ కమిటీ సభ్యులు బాబురావు, అజయ్, గంగయ్య, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు వనమా గాంధీని పరామర్శించిన పలువురు నాయకులు

**అన్నపురెడ్డిపల్లి, జనవరి 04, ప్రభాతవార్త:**



కాంగ్రెస్ పార్టీ అన్నపురెడ్డిపల్లి మండలాధ్యక్షుడు వనమా గాంధీని పలువురు నాయకులు ఆదివారం పరామర్శించారు. అస్వస్థతకు గురైన వనమా గాంధీ. హైదరాబాదులోని (బంజారా హిల్స్)కేర్ హాస్పిటల్లో ప్రస్తుతం వైద్య చికిత్సలు పొందుతున్నారు. సమాచారం అందుకున్న అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ, ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, హరిహర ఫౌండేషన్ వ్యవస్థాపకుడు మారగాని శ్రీనివాసరావు. వనమాను పరామర్శించారు. తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ(టీపీసీసీ) అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు చరవాణిలో వనమా గాంధీ ఆరోగ్య పరిస్థితిని తెలుసుకొని. హాస్పటల్లో గాంధీకి అందుతున్న చికిత్సలపై ఆరా తీశారు. వనమా త్వరగా కోలుకోవాలని ఆకాంక్షి ంచి. మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్యులను కోరారు.



## ప్రజాపాలనకు ఆకర్షితులై...

**- కాంగ్రెస్ పార్టీలో చేరిన కనుకుంట్ల దంపతులు...**

**కొత్తగూడెం టౌన్, జనవరి 4 ప్రభాతవార్త:**
తెలంగాణ రాష్ట్ర ప్రజాపాలనకు ఆకర్షితులై కొత్తగూడెం మాజీ కౌన్సిలర్స్, టిడిపి కొత్తగూడెం నియోజకవర్గ కన్వీనర్ కనుకుంట్ల కుమార్, వెంకటరమణ దంపతులు, రేఖరాణిలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు తూము చౌదరి ఆధ్వర్యంలో హైదరాబాద్ లోని మంత్రి నివాసంలో తెలంగాణా రాష్ట్ర రెవిన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సమక్షంలో పార్టీ తీర్థం పుచ్చుకున్నారు.



## సాధనా శూరుల ప్రదర్శనలు

**అశ్వాపురం, ప్రభాతవార్త 4 జనవరి 26:**



మొండికుంట గ్రామంలో ఆదివారం రామాలయం వద్ద పద్మశాలీల కుల బంధువు సాధనా శూరులు మంత్ర తంత్ర మాయ ఇంద్రజాల విద్యలతో చూపరులను ఆకర్షించారు. జల దిగ్బంధం విద్య, చక్క చిలకతో కర్ర మీద కావడిని మోపించారు. వేములవాడ రాజన్న లక్ష్మీ నరసింహ స్వామి ధర్మపురి లక్ష్మీ నరసింహ బెజవాడ కనకదుర్గ రాతి ప్రతిమలను పంపించి మంత్ర శక్తితో దేవతా విగ్రహం రప్పించి ఆట ప్రాంగణంలో చూపించి ప్రజలను మంత్రముగ్ధులను చేశారు. చుట్టు ప్రక్కల గ్రామాల ప్రజలు తరలివచ్చి సాధనా శూరుల ప్రదర్శనలు చూసి ముగ్ధులయ్యారు. ఈ కార్యక్రమంలో సాధనాశూరులు, పద్మశాలి నేతలు కొండాబత్తుల ఉపేందర్, కొండాబత్తుల నర్సయ్య, మార్కండేయులు, వెంకటేశ్వర్లు, రాజు, కోడెం సాంబయ్య, సుదర్శన్, తాటిపాముల వీరన్న పాల్గొన్నారు.

## పిల్లలకు క్రమశిక్షణ నేర్పించడంలో అంగన్వాడి టీచర్‌దే కీలకపాత్ర: సర్పంచ్ మంగమ్మ

**బోనకల్, ప్రభాతవార్త జనవరి 4:**

పిల్లలకు క్రమశిక్షణ నేర్పించడంలో అంగన్వాడీ టీచర్లదే కీలక పాత్ర అని సర్పంచ్ మందమంగమ్మ పేర్కొన్నారు మండల పరిధిలోని రామాపురం అంగన్వాడి కేంద్రంలో చిన్నారులకు యూనిఫామ్ అందజేశారు. ఈ సందర్భంగా మంద మంగమ్మ మాట్లాడుతూ... పిల్లలు చిన్నతనం నుండి స్కూలుకు అలవాటు కావాలనే సదుద్దేశంతో అంగన్వాడీ కేంద్రాలు ఏర్పడ్డాయని పిల్లలకు కన్నతల్లి తర్వాత అంగన్వాడి టీచరే తల్లి లాగా చూసుకొని పిల్లలకు క్రమశిక్షణ నేర్పిస్తుందని పేర్కొన్నారు. పిల్లలు చిన్నతనం నుండి బడిబాట పట్టే విధంగా అంగన్వాడి కేంద్రాలు సహాయపడతాయని ఆయన అన్నారు. క్రమశిక్షణ చక్కటి విద్య నేర్పించే విషయంలో అంగన్వాడి టీచర్లు కీలక పాత్ర ఉంటుందని దానికి అనుగుణంగా వారు



వ్యవహరించాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బండి సంపూర్ణ , అంగన్వాడీ టీచర్ తెల్లూరి నాగమణి అంగన్వాడి కార్యకర్త గరిక తిరుపతమ్మ తదితరులు పాల్గొన్నారు.




## ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం

**ముదిగొండ ప్రభాతవార్త:**




ఖమ్మం నగరంలోని వాసవీ కన్యకాపరమేశ్వరి ఫంక్షన్ హాల్‌లో ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ ఎన్నికలలో గెలుపొందిన సర్పంచులు, వార్డు సభ్యులు, అలాగే వివిధ హోదాలు సాధించిన ఆర్యవైశ్యులను అభినందిస్తూ ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ముదిగొండ మండలం బాణాపురం గ్రామానికి చెందిన ఏడవ వార్డు సభ్యురాలు ఆత్మకూరి ఉదయలక్ష్మి–ఉపేందర్‌లను ప్రత్యేకంగా అభినందించారు. వారికి పుష్పగుచ్ఛం అందించి, శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు.కార్యక్రమంలో జిల్లా ఆర్యవైశ్య సంఘ అధ్యక్షుడు చెరుకూరి చందర్ రావు, భద్రాద్రి బ్యాంక్ చైర్మన్ చెరుకూరి కృష్ణమూర్తి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. అలాగే జిల్లా, నియోజకవర్గ, మండల కమిటీల సభ్యులు పాల్గొని విజేతలకు శుభాకాంక్షలు తెలిపారు.గ్రామీణ స్వయంపాలనలో ప్రజాప్రతినిధుల పాత్ర మరింత కీలకమని పేర్కొంటూ, అభివృద్ధి దిశగా సమిష్టిగా పనిచేయాలని నాయకులు ఆకాంక్షించారు.


## కమ్యూనిస్టుల ద్వారానే అభివృద్ధి సాధ్యం...

**- నేతాజీని సన్మానించిన ప్రముఖులు..**

**- నేరడలో పండుగ వాతావరణము సంతరించుకున్న వైనం**

**చింతకాని ప్రభాతవార్త జనవరి 4:**





పల్లెల్లో అభివృద్ధి సాధించాలంటే కమ్యూనిస్టుల ద్వారానే సాధ్యమనీ.. ప్రజా ప్రతినిధులుఅభివృద్ధే శ్వాసగా వనిచేస్తే..ప్రజలే తరతరాలు ఆదరిస్తారని సిపిఐ జాతీయ కంట్రోల్ కమీషన్ చైర్మన్ కె నారాయణ పేర్కొన్నారు. ఆదివారం చింతకాని మండలం నేరడ గ్రామ సర్పంచ్ దూసరి నేతాజీ అభినందన సభకు ఆయన ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జరిగిన అభినందన సభలో నారాయణ మాట్లాడుతూ నేతాజీ చిన్నతనం నుంచి సామాజిక అంశాలపై అవగాహన కలిగిన వ్యక్తి అని జర్నలిస్టుగా ఈ గ్రామ సమస్యలు తనకు తెలుసునని ఈ ప్రాంత అభివృద్ధి కోసం ఎంతో కృషి చేస్తాడని అన్నారు. అభివృద్ధి చేస్తే ప్రజలు ఎప్పటికీ మర్చిపోరని రాజకీయలకతీతంగా అభివృద్ధి చేసి ప్రజలతో మమేకం అవ్వాలని నూతన పాలకమండలికి సూచించారు అనంతరం కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు నూతి సత్యనారాయణ మాట్లాడుతూ ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆధ్వర్యంలో నేతాజీ నేరడ అభివృద్ధిలో అగ్రగామిగా నిలుపుతాడని పేర్కొన్నారు. అంతకుముందు నేతాజీయువజన సంఘం ఆధ్వర్యంలో 50కేజీల కేక్ కట్ చేసి అభినందనలు తెలియజేశారు. అనంతరం గ్రామస్థులు, వివిధ పార్టీల నాయకులు, నూతన సర్పంచ్ లు పలువురు ప్రముఖులు రాజకీయ మేధావులు నేతాజీని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు, జిల్లా కార్యదర్శి దండి సురేష్, ఖమ్మం ఏఎంసి మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ మడిపల్లి భాస్కర్ గౌడ్ సిపిఐ జిల్లాసహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్ రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు తాటి వెంకటేశ్వర్లు, ఏవూరి రవీంద్రబాబు, రామాంజనేయులు, కూచివుడి రవి, పావులూరి మల్లిఖార్జునరావు, జిల్లా కౌన్సిల్ సభ్యులు దూసరి శ్రీరాములు ,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అంబటి వెంకటేశ్వర్లు, టిడిపి మండల అధ్యక్షుడు తేలు కుంట్ల శ్రీనివాసరావు, నూతన సర్పంచ్ లు , సిపిఐ, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## తిరుమలపురము సర్పంచ్‌కు వీరబాబుకు ఘన సన్మానం...

**- స్వేరోస్ పౌండర్ ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్...**

***చింతకాని ప్రభాతవార్త జనవరి 04:*** మండల పరిధిలోని తిరుమలాపురం గ్రామ సర్పంచ్ గా ఎన్నికైన చాపలమడుగు వీరబాబు ను ఆదివారం స్వేరో ఘనంగా సన్మానించినది స్వేరోస్ పౌండర్ ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్ హైదరాబాద్ నగరంలో ఏర్పాటు చేసిన నూతనంగా గెలుపొందిన సర్పంచులను సన్మాన సభలో వీరబాబు ను ఘనంగా సన్మానించారు.రాష్ట్ర వ్యాప్తంగా సర్పంచులుగా ఎన్నికైన స్వేరోస్ ను పెద్ద గోల్కొండ భారతీయ ఫంక్షన్ హాల్లో నిర్వహించిన సన్మాన సభలో వీరబాబు గెలుపు ఆదర్శం అన్నారు.అక్షరం ఆరోగ్యం ఆర్థికం అధికారమే లక్ష్యంగా స్వేరోస్ కమాండ్మెంట్స్ ను ఫాలో అవుతూ అధికారాన్ని ఉపయోగించి విద్య వైద్యం ఉపాధి వంటి కార్యక్రమాల్లో ఉత్తమంగా నిర్వహించి మధిర నియోజకవర్గం లోని ఉత్తమ గ్రామ పంచాయతీగా తీర్చిదిస్తే దిశగా ప్రయాణించాలంటూ ప్రవీణ్ కుమార్ నిర్దేశించారు గ్రామ సభలు ఏర్పాటు చేసి గ్రామంలో ఉన్న పాఠశాలలోని సమస్యలు విద్యార్థి సమస్యల పైన దృష్టి సారించి విద్యలో మంచి పాత్ర పోషించాలని సూచించారు. ఆరోగ్యం పైన అందరికీ అవగాహన కల్పించే విధంగా అవగాహన సదస్సులు ఏర్పాటు చేసి సీజనల్ వ్యాధి నుండి ప్రజలు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో వైద్యుల సలహాతో వైద్య కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. అదేవిధంగా గ్రామంలో ఉన్న యువతకు నిరుద్యోగులకు స్కిల్ డెవలప్మెంట్ ప్రోగ్రామ్స్ నిర్వహించి ఆర్థికంగా ఎదిగే విధంగా కార్యక్రమాలు చేయాలని దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో స్వేరో రాష్ట్ర అధ్యక్షులు చిలకపత్తిని వీరయ్య, బలుగూరి దుర్గయ్య, రమేష్ మధిర స్వేరోస్ నియోజకవర్గ అధ్యక్షులు శ్యాంసుందర్, స్వేరో కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా అయ్యప్ప స్వాముల ఇరుముడి కార్యక్రమం

**బోనకల్, ప్రభాతవార్త :**



మండల పరిధిలోని చిరునోముల గ్రామంలో ఆదివారం అయ్యప్ప స్వాముల ఇరుముడి కార్యక్రమం భ్రమరాంబికా మల్లికార్జున స్వామి దుర్గ మల్లేశ్వరి అమ్మవారి దేవాలయం లో ఘనంగా నిర్వహించడం జరిగినది. 18 మంది అయ్యప్ప స్వాములకు రావుట్ల చారి గురుస్వామి మెట్టల నాగరాజు గురు స్వాములు ఇరుముడి దారణ



గావించారు. సుమారు 500 మంది స్వాములకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఇరుముడి కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ఎమ్మెల్యే పాయంకు మంత్రి పదవి ఇవ్వాలి

**- కాంగ్రెస్ మండల అధ్యక్షులు రామనాథం**

**పినపాక, ప్రభాతవార్త,జనవరి 04:**

స్థానిక నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తున్నా ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు కు మంత్రి పదవి ఇవ్వాలని పార్టీ మండల అధ్యక్షుడు రామనాథం అన్నారు. ఇ బయ్యారం క్రాస్ రోడ్ లో గల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆదివారం ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో 80 శాతానికి పైగా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులు గెలిచారని దానికి కారణం స్థానిక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు చేసిన అభివృద్ధి మాత్రమే అన్నారు.గతంలో ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు బిటిపిఎస్ సంస్థ నిర్మాణం కోసం కృషి చేసి వందల మంది నిరోధ్యగులకు ఉద్యోగాలు ఇప్పించి వారి జీవితాల్లో వెలుగులు నింపారన్నారు.ఏజెన్సీలో అనేక కళాశాలలు ఏర్పాటు చేయడానికి ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు చేసిన కృషి మరువలేనిది అన్నారు. మండల పరిధిలోని గోపాలరావుపేటలో 200 కోట్లతో నవోదయ పాఠశాలను ఏర్పాటు చేయడంలో ఎమ్మెల్యే పాయం కృషి మరువలేనిది అన్నారు.ప్రతి



గ్రామానికి రహదారులు ఏర్పాటు చేసిన ఘనత పాయం వెంకటేశ్వర్లుదే అన్నారు. పార్టీ కోసం కష్టపడే పాయం వెంకటేశ్వర్లకు రాష్ట్ర క్యాబినెట్లో మంత్రి పదవి ఇచ్చి గౌరవించాలని ప్రభుత్వాన్ని ఆయన కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు కొంబత్తిని శ్రీను,కాంగ్రెస్ ఎస్సీ సెల్ నాయకులు బోడా రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# "బూడిద" దోపిడీ...

## - కేజీఎఫ్‌ని మించిన పాల్వంచ

## - కేటీపీఎస్ బూడిద మాఫియా

## - ప్రభుత్వ సంస్థలోనే దోపిడీ రాజ్యం

## - సిండికేట్ కావాలంటూ సొసైటీలపై ఒత్తిడి

## తరచుగా గొడవలు..

## - పోలీసులకు ఫిర్యాదు

కొత్తగూడెం, జనవరి 4 ప్రభాతవార్త:





రాష్ట్రానికి తలమానికంగా ఉన్న కొత్తగూడెం థర్మల్ పవర్ స్టేషన్ (కేటీపీఎస్) కేంద్రంగా బూడిద దోపిడి యదేచ్ఛగా జరుగుతోంది. అచ్చం కేజీఎఫ్ సినిమాను తలపించే విధంగా పాల్వంచ కేటీపీఎస్ బూడిద మాఫియా జోరుగా సాగుతోంది... ప్రభుత్వ సంస్థలు దర్జాగా దోపిడి రాజ్యమేలుతున్న సిండికేట్ గా సొసైటీలో ఏర్పడాలని తరచూ గొడవలు జరుగుతున్న చర్యలు మాత్రం శూన్యం అంటూ పలువురు ఆరోపిస్తున్నారు. కేవలం "బూడిద" అనుకుంటే మీరు పొరపడినట్లే ఆ బూడిదతోనే లక్షలు సంపాదించు కుంటున్నారనేది అక్షర సత్యం... అసలు బూడిదకు సంబంధించి టెండర్లు దక్కించుకొని వాటిని దర్జాగా విక్రయించుకోవడం తమ కాన్స ర్లలోనే అధికారులు వద్ద సిబ్బందిని నియమించుకొని అధికార ప్రజాప్రతినిధుల అండదండలతో ఈ మాఫియాను జోరుగా సాగిస్తున్నట్లు తెలుస్తోంది. పాల్వంచలోని కేటీపీఎస్ (కొత్తగూడెం థర్మల్ పవర్ స్టేషన్) కేంద్రంగా కొనసాగుతున్న బూడిద వ్యాపారం ఇక సాధారణ అవినీతి కాదు..ఇది పూర్తిస్థాయి బూడిద మాఫియా, సిండికేట్ రాజ్యం, ప్రభుత్వ సంస్థలోనే సాగుతున్న బహిరంగ దోపిడీ అని స్థానిక ప్రజలు ఆరోపిస్తున్నారు. కొంతమంది ప్రజాప్రతినిధులు ప్రత్యక్ష-పరోక్ష కనుసన్నల్లో ఈ బూడిద మాఫియా నడుస్తోందన్న ఆరోపణలు ప్రజల్లో తీవ్ర ఆగ్రహాన్ని రగిలిస్తున్నాయి. లిక్కర్ సిండికేట్‌ను కూడా మించిపోయే స్థాయిలో కేటీపీఎస్ బూడిద సిండికేట్ రోజువారీగా కోట్లు గడిస్తోందన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

### - జాతీయ రహదారుల పేరుతో దోపిడీ

జాతీయ రహదారుల నిర్మాణానికి ఉచితంగా ఇవ్వాల్సి న కేటీపీఎస్ బూడిదను కావాలనే దారి మళ్లించి, అక్రమంగా ఇటుక బట్టీలకు తరలిస్తున్నారు. ఇది అధికారుల సమ్మతి లేకుండా సాధ్యమా? అనే ప్రశ్నకు ఇప్పటివరకు సమాధానం లేదు. సంబంధిత అధికారులు నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తుండటమే ఈ అక్రమానికి బలమైన ఆధారమని ప్రజలు అంటున్నారు. అసలు రహదారుల నిర్మాణానికి ఏమాత్రం బూడిదను వినియోగించకుండా దొంగ లెక్కలు చూపిస్తూ అందరిని బురిడికొట్టిస్తున్నారు. దేవుడి పేరు చెప్పి గుడిలో లింగాన్ని మింగినట్లు ఎక్కడ కుండా రోడ్ల పేరు చెప్పి బూడిదను స్వాహా చేస్తున్నారు.

### - వందమంది కాంట్రాక్టర్లు - కానీ రాజ్యం ఐదుగురిదే

### వినకుంటే బెదిరింపులు...

పేరుకే వందమంది కాంట్రాక్టర్లు ఉన్నట్లు చూపిస్తూ, వాస్తవంగా ఐదుగురు వ్యక్తుల ఆధీనంలోనే మొత్తం బూడిద వ్యాపారం నడుస్తోందని ఆరోపణలు స్పష్టంగా వినిపిస్తున్నాయి. సిండికేట్ పెద్దలకు ఒక్కొక్కరికి ఐదు వాటాలు, మిగతా వారికి ఒక్క వాటా – ఇదే ఈ బూడిద మాఫియా పంపిణీ విధానమని సమాచారం. కేటీపీఎస్ కర్మాగారంలో అత్యధిక బూడిద నిల్వలు ఉండటంతో వాటిని బయటకు పంపించేందుకు యాజమాన్యం చర్యలు చేపట్టింది. స్థానికంగా 110 మంది గిరిజన సొసైటీ సభ్యులకు బూడిద తరలించేందుకు అనుమతులు ఇవ్వడంతో వర్గాల మధ్య నిత్యం ఘర్షణలు చోటుచేసుకుంటు న్నాయి. కొన్ని రోజులుగా ఎవరికి వారు కాకుండా సిండికేట్ కావాలంటూ కొందరు, మిగితావారిపై ఒత్తిడి తేవడం, అడ్డుకోవడం, గొడవలకు దిగడం, లారీలను ఆపడం, పుస్తకాలు, స్లిప్పులను గుంజు కుని ఇబ్బందులకు గురిచేస్తున్నారు. వర్గాలుగా మారి గొడవలు పడుతూ పోలీసులకు ఫిర్యాదు చేసుకుంటున్నారు.

### - ప్రతిరోజు ఐదు లక్షలకుపైగా అక్రమ లాభాలు

ప్రస్తుతం బూడిద సిండికేట్ ద్వారా రోజుకు కనీసం ఐదు లక్షల రూపాయలకు పైగా అక్రమ లాభాలు వస్తున్నాయని అంచనా. ప్రభుత్వ సంస్థలో ఉత్పత్తయ్యే బూడిదను ప్రజాసంపత్తిగా కాకుండా వ్యక్తిగత ఆదాయ వనరుగా మార్చుకున్నారన్న ఆరోపణలు తీవ్రంగా ఉన్నాయి. కేటీపీఎస్ 5, 6, 7 దశల కర్మాగారంలో ఉన్న బూ డిద తరలింపు కోసం సొసైటీలు అన్ని సుమారు 20 కంపెనీల చేతుల్లోకి వెళ్లాయి. వీరందినీ సిండికేట్ అయి ధర పెంచి అమ్ముకునేందుకు కొందరు వ్యక్తు లు ఒత్తిడి తెస్తున్నారు. ప్రస్తుతం జెన్కో సంస్థ టన్ను రూ.50 ధర చొప్పున అందిస్తుండగా, నిర్వా హకులు రూ.30 కలపడంతో రూ.80 అవుతుంది. ఇక దీని ధర మార్కెట్ లో రూ.200 వరకు అమ్ముతు న్నారు. అయితే సిండికేట్ అయి ధరను పెంచి అమ్మాలనే విషయంపై వారి మధ్య సయోధ్య కుద రడం లేదు. దీని ద్వారా లక్షల్లోనే సాగిస్తున్నట్లు పలువురు ఆరోపిస్తున్నారు.

### - జెన్కోలోనే "జీరో ట్రిప్స్" - బిల్లులే లేవు

ఒకప్పుడు ఇసుక ర్యాంపుల్లో "జీరో ట్రిప్స్" వ్యవహారం చూశామని, ఇప్పుడు అదే మోసం జెన్కోలోనే కొనసాగుతోందని ప్రజలు మండిపడుతున్నారు. ఎటువంటి బిల్లులు లేకుండా రోజుకు 20కి పైగా లారీలు కేటీపీఎస్ నుంచి బయటకు వెళ్లడం ఎవరి అనుమతి లేకుండా జరుగుతుందా? ఈ అక్రమ రవాణాకు జెన్కో ఎస్పీఎఫ్ సిబ్బంది పూర్తిస్థాయిలో సహకరిస్తున్నారన్న ఆరోపణలు తీవ్రమైనవిగా ఉన్నాయి.

### - జెన్కోకు నష్టం - అధికారులకు లాభం

జీరో ట్రిప్స్ వల్ల జెన్కోకు రోజుకు లక్ష రూపాయలకుపైగా నష్టం జరుగుతుంటే, సహకరిస్తున్న అధికారులకు రోజుకు యాభై వేల రూపాయల వరకు ముడుపులు అందుతున్నాయని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇంత జరుగుతున్నా జెన్కో విజిలెన్స్ అధికారులు నిద్రలో ఉన్నారా? లేక భాగస్వాములా? అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

### - ఆర్టీఓలతో నెలవారీ సెట్టిల్మెంట్లు

రవాణా చట్టాలను తుంగలో తొక్కుతూ ఓవర్‌లోడ్ లారీలను యథేచ్ఛగా నడుపుతున్నారు. కొత్తగూడెం, మహబూబాబాద్, ఖమ్మం ఆర్టీఓ కార్యాలయాలకు లారీకి నెలకు పది వేల రూపాయల చొప్పున సెట్టిల్మెంట్లు ఉన్నాయనే ఆరోపణలు బహిరంగంగా వినిపిస్తున్నాయి. ఈ డీల్స్ వల్లే అధిక బరువుతో వెళ్తున్న లారీల వైపు ఆర్టీఓ అధికారులు కన్నెత్తి చూడటం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. హెల్మెట్ లేకుంటే ఫైన్ వేసే పోలీసులు మాత్రం, పాల్వంచ అల్లూరి సెంటర్ నుంచి కారకవాగు వరకు రోడ్డు ఇరువైపులా బూడిద లారీలు నిలిపి ప్రజలకు నరకం చూపుతున్నా పట్టించుకోవడం లేదని విమర్శలు ఉన్నాయి. ప్రతిరోజూ సుమారు 200కి పైగా బూడిద లారీలు రాకపోకలు సాగించడంతో పై ఊర్లకు వెళ్లే గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రమాదాలు, దుమ్ము, రోడ్డు అడ్డంకులతో ప్రజల జీవితం అతలాకుతలమవుతోంది.

### - సరైన పార్కింగ్ లేక ట్రాఫిక్ జామ్...

ఇక లారీలు యాష్ పాండ్లకు వెళ్లేందుకు సరైన రహదారి కూడా లేదు. ఇక కర్మాగారంలో వం దలాది ఎకరాల స్థలం ఉన్నా వచ్చే లారీలకు పార్కింగ్ స్థలం చూపించడం లేదు. దీంతో అల్లూరి సెంటర్ నుంచి కరకవాగు వరకు సుమారు 2 కిలో మీటర్ల మేర రోడ్డు పక్కనే నిలుపుతుండటంతో ట్రాఫిక్ ఇబ్బందులు ఎదురవుతున్నాయి. లారీలపై సరైన పట్టాలు కప్పక పోవడంతో గాలికి బూడిద అధికంగా స్థానికులపై, ఇతర వాహనదారులపై పడుతుండటంతో అవస్థలు పడుతున్నారు.

### - పూర్తి విచారణ అవసరం...

ఈ బూడిద మాఫియాపై తక్షణమే సిబిఐ / ఏసీబీ స్థాయి విచారణ జరిపి, రాజకీయ నాయకులు సహా బాధ్యులందరిపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. లేకపోతే ఇది మరో పెద్ద స్కామ్‌గా రాష్ట్ర చరిత్రలో నిలిచిపోతుందని హెచ్చరిస్తున్నారు. అసలు ఇందులూ ప్రజాపతినిధులు ఎందుకు కలగా జేసుకుంటున్నారో తేల్చాలని, వారి ప్రోద్బలంతోనే స్థానికులకు ఉపాధి దొరకడం లేదని, ప్రభావిత గ్రామాల యువతకు న్యాయం చేయాలంటూ వేడుకుంటున్నారు.

### - అంతా రూల్స్ ప్రకారమే జరుగుతుంది : కేటీపీఎస్

### 5,6 దశల సిఈ ప్రభాకర్

ఇటీవల వేబ్రిడ్జి వద్ద జరిగిన గోడపై ఈ విషయంపై కేటీపీఎస్ 5,6 దశల సిఈ ప్రభాకర్ ను వివరణ కోరగా... అలాంటివి ఏమి లేవని, వేమెంట్ లేకుండా లారీలను పంపించరు అని చెప్పారు. సిండికేట్ గురించి తమకు సంబంధం లేదు. తమ వద్ద అంతా రూల్స్ ప్రకారమే జరుగుతుంది. మా దృష్టికి ఏమి రాలేదు. గేట్ పాస్ కూడా ఉండాల్సిందే. అన్ని పరిశీలించిన తర్వాతనే పంపిస్తారు. ఇలాంటివి ఏమైనా జరిగితే మాకు తెలియజేయండి. ఇందులో ఎవరు భాగస్వాములైన సరే వారిని ఉపేక్షి ంచం. అలంటి వారిపై చర్యలు తీసుకుంటాం.




చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్

## ఆయుర్వేద మూలికా వైద్య సర్టిఫికెట్ అందుకున్న సుగుణారావు


కొత్తగూడెం టౌన్, జనవరి 4 ప్రభాతవార్త:



హైదరాబాద్ అజీజ్నగర్ లోని, తెలంగాణ మెడిసినల్ ప్లాంట్స్ బోర్డు కేంద్రంలో ఆదివారం సాయంత్రం , ప్రముఖ ప్రకృతి వైద్యులు హీలర్. జి.సుగుణారావుకు ఆయుర్వేద పరంపర మూలికా వైద్య సర్టిఫికెట్ ను అందచేశారు. తెలంగాణా మెడిసినల్ ప్లాంట్స్ బోర్డు, తెలంగాణా బయోడైవర్సిటీ బోర్డు, ఆయుర్వేద పరంపర మూలికా వైద్య మహా సంఘం, తెలంగాణ చాప్టర్ ఆయుష్ యునాని మెడికల్ ఆఫీసర్స్ వింగ్, ఆల్ హెర్బల్ ట్రెడిషనల్ ప్రాక్టీషనర్స్ ఆర్గనైజేషన్ ల సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వన్ డే లైవ్ డిమాన్స్ట్రేషన్ ఆఫ్ మెడిసినల్ ప్లాంట్స్ అండ్ ఇంటరాక్షన్ లో పాల్గొన్నందుకు ఆయనకు ఈ సర్టిఫికెట్ ను అందించారు. ఆయుర్వేద పరంపర మూలికా వైద్య మహా సంఘం అధ్యక్షులు సింహాచలం లక్ష్మణస్వామి, ప్రధాన కార్యదర్శి ఆచార్య పసుల హరీష్ దైవజ్ఞ, సలహాదారులు మొక్కల వెంకటయ్య, రవితేజ, జె.ఎం. రాజు ల చేతుల మీదుగా అందుకున్నారు. కాగా ప్రముఖ ప్రకృతి వైద్యులు డాక్టర్ రామచంద్ర, డాక్టర్ పద్మ లు అతిథులుగా పాల్గొన్నారు.

## నిర్వహణ భారంగా మారుతున్న సిఎసి సెంటర్లు

### - జిల్లా సిఎస్‌సి సొసైటీ జాయింట్ సెక్రెటరీ ధరావత్ సాయి కృష్ణ



టేకులపల్లి జనవరి 4 ప్రభాతవార్త :

కేంద్ర ప్రభుత్వ పరిధిలో నిర్వహిస్తూ ఉన్న సిఎస్సి సెంటర్లు కాలం చెల్లే స్థాయికి రానున్నాయి రాష్ట్ర ప్రభుత్వ పథకాలు మరియు కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లో తీసుకెళ్లేందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సిఎస్సి మీసేవ సెంటర్లను నిర్వహిస్తూ ఉన్నాయి కానీ వీటి మధ్య సమన్వయ లోపం వలన రాష్ట్ర ప్రభుత్వాల పరిధిలో ఉన్న మీసేవ సెంటర్లకే అన్ని రకములైన సేవలను కేటాయిస్తూ ఉండటం వలన సిఎస్సి సెంటర్ నిర్వాహకులు నష్టాల బారిన పడుతున్నారు అలాగే మీసేవ సెంటర్లు మండల స్థాయిలలో ప్రాతినిధ్యం వహిస్తూ ఉంటాయి కానీ సిఎస్సి సెంటర్లు ప్రతి గ్రామస్థాయిలలో ప్రాతినిధ్యం వహిస్తూ ఉంటాయి అలాగే నిత్యం ప్రజల్లో మమేకంగా సి ఎస్ సి సెంటర్ నిర్వాహకులు ఉంటారు కానీ కేంద్ర ప్రభుత్వ పరిధిలో ఉన్నటువంటి ఆధార్ కార్డు పాన్ కార్డు ఓటర్ కార్డ్ రైతు గుర్తింపు కార్డు లాంటి ప్రతి వాటిని మీసేవ సెంటర్లకు కేటాయించడం జరిగేను తద్వారా సిఎస్సి సెంటర్ల నిర్వహణ అనేది సిఎస్సి సెంటర్ నిర్వాహకులకు భారంగా మారెను సిఎస్సి విభాగం నందు ఉన్నటువంటి జిల్లా స్థాయి యంత్రాంగం కేవలం టార్గెట్లను మాత్రమే చూపిస్తూ ఉండటము ఏ రకమైన కొత్త సర్వీస్ లో తీసుకుని రాకపోవడం పరోక్షంగా యువత ఉపాధికి సి ఎస్ సి సెంటర్లు కూడా నిలయంగా ఉన్నాయి కానీ ప్రస్తుతం జరుగుతున్న సర్వీసుల ప్రక్రియల మూలంగా సి ఎస్ సి సెంటర్ల నిర్వహణ భారంగా మారనుంది అనేది కొంతమంది సిఎస్సి సెంటర్ల నిర్వహిస్తున్నటువంటి వి ఎల్ ఈ ఆవేదన జిల్లా స్థాయి యంత్రాంగం ఈ విషయం మీద ఆలోచన చేయని పక్షంలో గ్రామస్థాయిలలో ప్రభుత్వ సంక్షేమం అనేది నిర్వీర్యంగా మారే అవకాశం కలదు.

# మండల డివిజన్ కమిటీల జాబితా 15లోగా అందించాలి

## - కాంగ్రెస్ కమిటీల అబ్జర్వర్ గాలి అనిల్ కుమార్



**ఖమ్మం జనవరి 4, ప్రభాతవార్త:**
ఖమ్మం జిల్లా కమిటీల అబ్జర్వర్ గాలి అనిల్ కుమార్ జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవన్ కు విచ్చేసిన సందర్భంగా జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు,శాసనసభ మాజీ సభ్యులు కొండబాల కోటేశ్వరరావులు.నగర కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి సాధన స్వాగతం పలికారు. అనంతరం జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అబ్జర్వర్ గాలి అనిల్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ఈనెల 8 వ తేదీన గాంధీ భవన్ ఎగ్జిక్యూటివ్ మీటింగ్ ఉన్నదని ఈలోపు జిల్లా లోని మంత్రి లను,శాసనసభ సభ్యులను సంప్రదించి జిల్లా కమిటీ కాపీని టి పి సి సి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ కి అందజేయాలని, అదే మండల కాంగ్రెస్ అధ్యక్షులు,మండల, డివిజన్ కమిటీలను తయారు చేసి ఈనెల 15 వరకు అందజేయాలని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్, నాగండ్ల దీపక్ చౌదరి ని కోరారు. అదే రానున్న రోజుల్లో అన్ని కమిటీలతో ఖమ్మం జిల్లాలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో వీరితో పాటు జిల్లా అనుబంధ సంఘ అధ్యక్షులు వేజెండ్ల సాయి కుమార్, సయ్యద్ గౌస్, మొక్కా శేఖర్ గౌడ్, బొడ్డు బొందయ్య,పుచ్చకాయల వీరభద్రం, చోటా బాబా,మూడుముంతల గంగరాజు యాదవ్,ముళ్ళపూడి సీతారాములు, బాలాజి నాయక్,బోజెడ్ల సతీష్, గజ్జి సూర్యనారాయణ, గంగాధర్,మహమూద్, వసీం, ఫరీద్ ఖాద్రి, మద్దినేని రమేష్, ఏపూరి మల్లిఖార్జునరావు, నల్లమోతు లక్ష్మయ్య, లింగాల రవికుమార్, అల్లే సాయి కుమార్,యశ్వంత్,మెరుగు రత్నరాజు, బచ్చలికూర నాగరాజు, ఖైజర్, కావేటి నారాయణ,తిరుమలశెట్టి జయప్రకాష్ నాయుడు, కాసిని శ్రీనివాస్, వేల్పుల మురలి,చల్లా ప్రతిభారెడ్డి,అన్నపూర్ణ, లక్ష్మీ, సుకన్య,రమాదేవి తదితర నాయకులు పాల్గొన్నారు.

# సీపీఐ పార్టీది నూరేళ్ల చరిత్ర

## - పోరాటాలతోనే ప్రజలతో మమేకం

## - దేశ భవితకు కమ్యూనిజమే మార్గం

## - సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా

**అశ్వాపురం, ప్రభాతవార్త 4 జనవరి 26 :**





భారత గడ్డపై నూరేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా సిపిఐ జిల్లా ప్రచార జాత ఈరోజు అశ్వాపురం మండలం మొండికుంటకు చేరింది. మొండికుంట గ్రామంలో ఉన్నటువంటి కార్యకర్తలు భారీగా స్వాగతం పలికారు మొండికుంట సిపిఐ కార్యాలయంవద్ద సిపిఐ ఉమ్మడి ఖమ్మం జిల్లా నాయకులు,కామ్రేడ్ కొల్లు శ్రీనివాస్ రెడ్డి విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించి అనంతరం సిపిఐ గ్రామ శాఖ అధ్యక్షుడు దండి నాగేష్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సభను ఉద్దేశించి భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషామాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ నూరేళ్ల ఈ చరిత్రలో అలుపెరుగని పోరాటాలు చేసి అనునిత్యం ప్రజల గుండెల్లో ఉన్నటువంటి భారత కమ్యూనిస్టు పార్టీ దేశంలో అనేక రాష్ట్రాలలో సాయిధ పోరాటాలను నిర్వహించి దేశవ్యాప్తంగా సమరశీల పోరాటాలు నిర్వహించిన చరిత్ర ఉందని, ఈ రాష్ట్రంలో ఏ ఊరు వెళ్ళిన భారత కమ్యూనిస్టు పార్టీ అడుగుజాడలు కనబడుతూనే ఉంటాయని దానిని చెరపటం ఎవరి తరం కాదని ఆయన అన్నారు. మతోన్మాద శక్తులు కమ్యూనిస్టులపై అనేకమైనటువంటి దాడులు నిర్వహించేటువంటి క్రమంలో ప్రజలు చైతన్యవంతులై ఈ మతోన్మాద ప్రభుత్వానికి బుద్ధి చెప్పే సమయం ఆసన్నమైందని అన్నారు. తెలంగారాష్ట్రంలో భద్రాద్రి జిల్లాకు ఒక సుదీర్ఘమైనటువంటి చరిత్ర ఉందని ఈ జెండాని భద్రాద్రి జిల్లా ప్రజలు కడుపులో పెట్టుకొని ప్రేమించారని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అంటే పోరాటాల కిల్లగా పేరు ఉన్నటువంటి ఈ గడ్డపై దేశవ్యాప్త భారత కమ్యూనిస్టు పార్టీ నూరు వసంతాల ముగింపు సభ జరుగుతుందని ఈ సభకు వేలాదిగా గ్రామ గ్రామాన నుంచి వచ్చి ఒక సభను విజయవంతం చేసి బడుగు బలహీన వర్గాలకు ఇంకా ఆశాజ్యోతి గా ఉన్నటువంటి సిపిఐని మరింత ముందుకు నడపాలని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలోసిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కల్లూరి వెంకటేశ్వరరావు, సైరెడ్డి పుల్లారెడ్డి, మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి మున్నా లక్ష్మి కుమారి,సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కమటం వెంకటేశ్వరరావు,మువ్వ వెంకటేశ్వరరావు, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి వేల్పుల మల్లికార్జున్,పేరాల శ్రీను,సిపిఐ మండల నాయకులు, కొల్లు ఆశకుమారి, పగిడిపల్లి జంపన్న స్వరూప, దంతాల జగదీష్, ఈనపల్లి పవన్ సాయి, మేలపుర సురేందర్ రెడ్డి, ముత్తబోయిన వెంకటేశ్వర్లు, కొండపర్తి ప్రసాద్, అక్కెనపల్లి నాగేంద్రబాబు, కంచర్ల రవి, సర్వ కృష్ణ, వేపూరి శ్రీను, పురం సంతోష్, కంచర్ల మురళి, దారపు శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

# న్యూ ఇయర్ క్యాలెండర్ ఆవిష్కరణ

**మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 04:**
మణుగూరు మండలంలోని పగిడేరు శాంతి నగర్ లో తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బూర్గుల వెంకటేశ్వర్లు ఆదేశాల మేరకు మణుగూరు మండల కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు వేర్పుల నరేష్, బూర్గుల సతీష్ ల సూచనలతో మణుగూరు ఏరియా సింగరేణి మాల ఉద్యోగుల సంఘం వారు స్పాన్సర్ చేసిన నూతన సంవత్సర క్యాలెండర్ పగిడేరు శాంతి నగర్ డా బి ఆర్ అంబేద్కర్ సెంటర్ లో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జై భీమ్ ఎడ్యుకేషనల్ ట్రస్ట్ నిర్వాహకులు బూర్గుల కరుణాకర్ భీమ్, పగిడేరు గ్రామ పంచాయతీ మాలమహానాడు అధ్యక్షులు గార బుచ్చిరాములు, పప్పుల ప్రసాద్, బేతమళ్ళ సుందర్, విద్యావంతులు ముల్క వేణు, విష్ణం స్టడీ



సెంటర్ గైడ్ టీచర్ గులగట్టు రోజా, వెన్నమళ్ళ నారాయణ, బూర్గుల వెంకటయ్య, బి సి నాయకులు పాస్టర్ జాన్ శీలం, అనపర్తి వీరయ్య, రెంటాల నర్సయ్య, దామల్ల అశోక్, విష్ణం స్టడీ సెంటర్ కేర్ టేకర్ సంకి ఇంద్రమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఇసుక అక్రమ రవాణాపై ఉక్కు పాదం మోపాలి

## – జాతీయ గిరిజన అభ్యుదయ సంఘం జిల్లా అధ్యక్షులు గొగ్గల రామకృష్ణ దొర

**పినపాక, ప్రభాతవార్త, జనవరి 04:** మండలంలో అనుమతి లేకుండా జరుగుతున్న ఇసుక అక్రమ రవాణాపై ప్రభుత్వ అధికారులు ఉక్కు పాదం మోపాలని జాతీయ గిరిజన అభ్యుదయ సంఘం జిల్లా అధ్యక్షులు గొగ్గల రామకృష్ణ దొర డిమాండ్ చేశారు.ఇ బయ్యారం క్రాస్ రోడ్ లో ఆయన ఆదివారం మాట్లాడుతూ ఇసుక అక్రమంగా తరలించకుండా నిరంతరం



అధికారులు తనిఖీలు నిర్వహించలన్నారు. ఇందిరమ్మ ఇళ్ల పేరుతో ఇసుక అక్రమ రవాణా చేస్తూ ప్రభుత్వానికి సైతం చెడ్డ పేరు తెస్తున్నారని అయన మండిపడ్డారు. గిరిజన దర్బార్ లో,జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో జాతి ఆదివాసి గిరిజన అభ్యుదయ సంఘం మండల అధ్యక్షులు శ్రీను పాల్గొన్నారు.




# ధనుర్మాసం సందర్భంగా లక్ష తులసి పూజ

**ఖమ్మం కల్చరల్ జనవరి 4 ప్రభాతవార్త:**



ఖమ్మం శ్రీ స్తంభాద్రి లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం (గుట్ట), ధనుర్మాసం సందర్భంగా లక్ష తులసి పూజా కార్యక్రమం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. దేవతమూర్తులను పుష్పాలతో ప్రత్యేకంగా అలంకరించి పూజలు జరిపారు ఈ కార్యక్రమానికి అశేష భక్తులు హాజరయ్యారు. ఈ కార్యక్రమాన్నిఆలయ అర్చకులు నరహరి నర్సింహాచార్యులు, శ్రీనివాసచార్యులు, రామకృష్ణ చార్యులు. ఈఓ కొత్తూరు జగన్మోహనరావు పాల్గొన్నారు.

# ఎంపీ వద్దిరాజు నివాసాన్ని సందర్శించిన మాజీ మంత్రిలు హరీష్ రావు గంగుల,చామకూర, సింగిరెడ్డి

**ఖమ్మం జనవరి 4, ప్రభాతవార్త:** నూతన సంవత్సరం సందర్భంగా



బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర పలువురు ప్రముఖులను తన నివాసానికి ఆహ్వానించారు. బంజారాహిల్స్ ఎమ్మెల్యే కాలనీలోని తన నివాసానికి విచ్చేసిన మాజీ మంత్రి,సీఎల్పీ డిప్యూటీ లీడర్ తన్నీరు హరీష్ రావుకు ఎంపీ రవిచంద్ర సాదర స్వాగతం పలికి శాలువాతో సత్కరించారు.ఆ తర్వాత హరీష్ రావు, ఎంపీలు కే.ఆర్.సురేష్ రెడ్డి,దీవకొండ దామోదర్ రావు, రవిచంద్ర,శాసనమండలిలో ప్రతిపక్ష నేత సిరికొండ మధుసూదనాచారి,మాజీ మంత్రులు గంగుల కమలాకర్,చామకూర మల్లారెడ్డి, కొప్పుల ఈశ్వర్, డాక్టర్ సీ.లక్ష్మారెడ్డి, సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి,మాజీ ఎంపీ రావుల చంద్రశేఖరరెడ్డి, ఎమ్మెల్సీలు డాక్టర్ దాసోజు శ్రవణ్ కుమార్, తక్కళ్లపల్లి రవీందర్ రావు, ఎమ్మెల్యేలు బండారు లక్ష్మారెడ్డి, డాక్టర్ కల్వకుంట్ల సంజయ్, విజయుడు తదితర ప్రముఖులు మధ్యాహ్న భోజనం చేశారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్,మాజీ ఎమ్మెల్యేలు ఆశన్న,జీవన్ రెడ్డి,చిరుమర్తి లింగయ్య,కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి, రవీందర్ కుమార్ నాయక్,ఎస్సీ కమిషన్ మాజీ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్, ప్రభుత్వ రంగ సంస్థల మాజీ ఛైర్మన్స్ వీ.దేవీప్రసాద్,అయాచితం శ్రీధర్,గ్యాదరి బాలమల్లు,మారెడ్డి శ్రీనివాస్ రెడ్డి,అల్లిపురం వెంకటేశ్వర రెడ్డి,కేతిరెడ్డి వాసుదేవ రెడ్డి,గెల్లు శ్రీనివాస్ యాదవ్,రావుల శ్రీధర్ రెడ్డి,పబ్లిక్ సర్వీస్ కమిషన్ మాజీ సభ్యురాలు సుమిత్రానంద్, ఎస్సీ కమిషన్ మాజీ సభ్యులు బోయిండ్ల విద్యాసాగర్, కరీంనగర్ జేడ్పీ మాజీ చైర్ పర్సన్ తుల ఉమ, బీఆర్ఎస్ నాయకులు బొమ్మెర రాంమూర్తి, రంగినేని అభిలాష్,కురవ విజయ్ కుమార్,అమృత్ చౌహాన్ తదితర ప్రముఖులు ఉన్నారు.



# కష్టజీవుల కోసం ఎర్రజెండా పోరాటాలు

- ప్రజా పోరాటాలకు పురిటి గడ్డ మణుగూరు
- ఈ నెల 18న ఖమ్మంలో జరిగే సభ విజయవంతం చేయాలి
- సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కే సాబీర్ పాషా
- మణుగూరులో సిపిఐ భారీ బైక్ ర్యాలీ



**మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 04:**



కష్టజీవుల కోసం ఎర్రజెండా నిరంతరం పోరాటం కొనసాగిస్తూనే ఉంటుందని, భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ )100 సంవత్సరాల ముగింపు వేడుకలు ఈనెల 18వ తేదీన ఖమ్మంలో ఐదు లక్షల మందితో జరుగు బహిరంగ సభను విజయవంతం చేయాలని, సిపిఐ పురిటి గడ్డైన మణుగూరు నుండి కార్యకర్తలు పెద్ద ఎత్తున ఖమ్మం తరలిరావాలని సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్కే సాబీర్ పాషా అన్నారు. అయన ఆదివారం సిపిఐ ప్రజా ప్రచార జాతయాత్రలో భాగంగా మణుగూరు అంబేద్కర్ సెంటర్ లో నిర్వహించిన కార్నర్ మీటింగ్ లో పాల్గొని మాట్లాడారు. 1925 ఉత్తర్ ప్రదేశ్ లో డిసెంబర్ 26న ఆవిర్భవించిన కమ్యూనిస్టు పార్టీ ఈ దేశానికి స్వాతంత్రం కోసం బ్రిటిష్ పరిపాలన కోసం ఆనాడు కమ్యూనిస్టు పార్టీ ఆవిర్భవించి నాటి నుండి నేటి వరకు ఈ దేశంలో అంటరానితనం, కుల వివక్ష జరగాలని, దున్నేవానికే భూమి కావాలని వ్యవసాయ కూలీలకు కూలీ రేట్లుపెంచాలని సమానత్వం రావాలని పోరాటం కొనసాగించింది ఎర్రజెండా అన్నారు. నిజాం నవాబుకు వ్యతిరేకంగా తెలంగాణ సాయుధ పోరాటం కొనసాగించి సుమారు 4500 మంది ఆత్మబలి దానాలు అయ ,భూస్వాములకు దొరల పెట్టుబడిదారుల వ్యతిరేకంగా పోరాటం కొనసాగించి లక్షలాది ఎకరాల భూములను పేదలకు పంచిన చరిత్ర కమ్యూనిస్టు పార్టీ దన్నారు. పేదల కోసం రైతుల కోసం కార్మికుల కోసం కష్టజీవుల కోసం ఎర్రజెండా నిరంతరం పోరాటం కొనసాగిస్తూనే ఈ దేశంలో 100 సంవత్సరాల సుదీర్ఘ పోరాట చరిత్ర కలిగినదని నేడు అధికారం లేకుండానే అనేక పార్టీలు కనుమరుగైపోతున్నాయని అన్నారు. అన్ని వర్గాల పేద ప్రజల అండ ఉండటంవల్లనే ఇంకా ఈ దేశంలో కమ్యూనిస్టు పార్టీ ముందుకు సాగుతుందన్నారు. కమ్యూనిస్టు పార్టీ పోరాటల వల్ల అనేక హక్కులు, కార్మిక చట్టాలనుసాధించుకున్నామని వాటి స్ఫూర్తితో భవిష్యత్తులో ముందుకు సాగాలని అన్నారు. పిలుపునిచ్చారు. ఈ నెల 18వ తేదీన ఖమ్మం లో జరిగే కనీవినీ ఎరుగని బహిరంగ సభకు 40 దేశాల నుండి ప్రతినిధులు రాష్ట్ర దేశాల నుండి హాజరువుతున్నారని అన్నారు. ఈ బహిరంగ సభకు మణుగూరు మండలం తో పాటు పట్టణం నుంచి పెద్ద ఎత్తున కార్యకర్తలు తరలి రావాలని ఆయన కోరారు. తొలుత అశ్వాపురం నుండి మణుగూరుకు వస్తున్న సిపిఐ ప్రజా ప్రచార జాతయాత్రకు మణుగూరు హనుమాన్ టెంపుల్ వద్ద మండల, పట్టణ నాయకులు స్వాగతం పలికారు. అనంతరం మణుగూరు పట్టణంలో బైక్ ర్యాలీ నిర్వహించి అంబేద్కర్ సెంటర్ లో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కల్లూరి వెంకటేశ్వరరావు, రాష్ట్ర సమితి సభ్యులు పుల్లారెడ్డి మహిళా సమైక్య జిల్లా కార్యదర్శి మున్నా లక్షి ్మ కుమారి, జిల్లా సమితి సభ్యులు, ఏఐటియుసి జిల్లా ఉపాధ్యక్షుడు ఆర్ లక్షీ ్మనారాయణ, సిపిఐ మణుగూరు మండల కార్యదర్శి జక్కుల రాజబాబు, పట్టణ కార్యదర్శి దుగ్గ్యాల సుధాకర్ ,సింగరేణి కాలనీస్ వర్కర్స్ యూనియన్ బ్రాంచ్ కార్యదర్శి వై రాంగోపాల్, ,జిల్లా సమితి సభ్యులు ఏడారి రమేష్, వేరుపుల మల్లికార్జున్, సోందికుటుంబరావు, ఏఐటీయూసీ మణుగూరు మండల కార్యదర్శి గడ్డం వెంకటేశ్వర్లు, కోశాధికారి కొత్తపల్లి సీతారాములు, రైతు సంఘం జిల్లా నాయకులు మంగి వీరయ్య, ఎస్కే సర్వర్, మణుగూరు మండలం మహిళా సమైక్య అధ్యక్షురాలు సమ్మక్క, కార్యదర్శి సుజాత, నిర్మల, సాంబాయిగూడెం సర్పంచ్ చీడ ఉషారాణి, రామాను జవరం సర్పంచ్ బాడిషా కల్పన, ఉపసర్పంచ్ పులిగల రమేష్, వార్డ్ మెంబర్లు వజ్రా వెంకటేశ్వర్లు, వేర్పుల నరేష్ మండల, పట్టణ కార్యవర్గ సభ్యులు కన్నెబోయిన ప్రసాద్ ఆధర్ల రాములు, కోటేశ్వరరావు, రంజిత్ ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు.

# ఇసుక అక్రమ రవాణాకు పాల్పడితే కఠిన చర్యలు

- తహశీల్దార్ మణిధర్ హెచ్చరిక

**అశ్వాపురం, ప్రభాతవార్త 4 జనవరి 26 :**



అశ్వాపురం మండలంలో ఎటువంటి అనుమతులు లేకుండా గోదావరి నుంచి అక్రమంగా ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు తప్పవని అశ్వాపురం తహశీల్దార్ మణిధర్ అన్నారు.ఆదివారం చింతిర్యాల గోదావరి నది నుండి అక్రమంగా ఇసుకను తరలిస్తున్నారన్న సమాచారం మేరకు గోదావరిలోకి ట్రాక్టర్లు వెళ్లకుండా అశ్వాపురం పోలీసుల సహకారంతో జెసిబి తో దారికి అడ్డంగా కందకం తవ్వించారు. ప్రభుత్వపరమైన నిర్మాణాలకు ఇసుక అవసరమైతే తహశీల్దార్ కార్యాలయాన్ని సంప్రదించాలని, నిబంధనలు ఉల్లంఘించి ఎవరైనా అక్రమంగా ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ లీలావతి, అశ్వాపురం ఎస్ఐ రాజేష్, జిపిఓ వరలక్షి ్మ రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

# ఇంటింటికీ బ్రాందీ సీసా కాదు, విద్యా వైద్యాన్ని చేరవేయాలి

- సిండికేట్ విధానాన్ని రద్దు చేయాలి
- బెల్ట్ షాపులపై పర్యవేక్షణ కరువు
- తూతూ మంత్రంగా అధికారుల తీరు
- విద్యా వైద్యాన్ని ప్రోత్సహించండి
- బిఆర్ఎస్ యువజన అధ్యక్షుడు గద్దల రామకృష్ణ

**అశ్వాపురం, ప్రభాతవార్త 4 జనవరి 26 :**



అశ్వాపురం మండల వ్యాప్తంగా 24 పంచాయతీలలోని 69 గ్రామాలలో సుమారు 609 బెల్ట్ షాపులు ఉన్నాయనిమద్యం ప్రియుల బలహీనతే నిర్వాహకులకు,ఎక్సైజ్ శాఖ అధికారులకు బలమని అందుకే విచ్చలవిడిగా ఏర్పాటు చేస్తున్నారని,బెల్ట్ షాపులకు బదులు విద్య,ఆరోగ్య పథకాల కోసం సెంటర్లు ఓపెన్ చెయ్యాలనిబి ఆర్ ఎస్ యువజన విభాగం మండల అధ్యక్షుడు గద్దల రామకృష్ణ అన్నారు.ఆదివారం మండలకేంద్రంలో విలేఖరులతో మాట్లాడుతూ ఒకానొక సందర్భంలో ప్రముఖ గ్రామాలకు పరిమితమైన బెల్ట్ షాపులు మారుమూల గ్రామాలకు అందుబాటులో తీసుకు వచ్చి ఆ గ్రామాలను కూడా తాగు బోతుల గ్రామాలుగా ఈ ప్రభుత్వం తయారు చేస్తుందని దుయ్యబట్టారు.జనవరి ఫస్ట్ కు ముందు తరువాత రెండు రోజుల్లో 50 లక్షల సిండికేట్ మద్యం వ్యాపారం జరిగిందని, ప్రభుత్వం సిండికేట్ బెల్ట్ షాపుల్ని ప్రోత్సహించే విధానం మానుకొని.విద్యార్థుల భవిష్యత్తు కోసం విద్యార్థులకు ఉపయోగపడే విధంగా మరియు, ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని ఆరోగ్య కేంద్రాలను ఏర్పాటు చేసే విధంగా విద్యా వైద్యం ప్రజలకు చేరువ చేసే విధంగా కృషి చేయాలన్నారు.బ్రాందీ షాపుల్లో దొరకని బ్రాండు కూడా బెల్ట్ షాపులో దొరకటం దీనికి నిదర్శనం అని,పొద్దుందాకా కష్టపడి కూలీ పనులు చేసుకొని సాయంత్రం మద్యం సేవించే వారు షాపు దగ్గరకు వెళ్తే వారికి నచ్చిన బ్రాండ్ అక్కడ దొరకదని, దాని కోసం వారు బెల్ట్ షాపులకు బారులు తీయాల్సిందే అని, సంబంధిత అధికారులు మామూళ్ల మత్తులో ఉన్నారా లేక ప్రజలు మద్యం మత్తు ను ఆసరా చేసుకొని అవకాశంగా మలుచుకుంటున్నారా అని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఇప్పటికైనా సిండికేటు విధానాన్ని బంధు పెట్టాలని,సామాన్య ప్రజలు,రైతు కూలీలు సేవించే అన్ని రకాల బ్రాండ్లు వైన్స్ లలో పెట్టాలని,బెల్టు షాపులకు మద్యం షాపు నుండి హోల్సేల్ రేటుకు మద్యం ఇచ్చినట్లయితే వారు కూడా ఎం ఆర్ పి రేటుకు అమ్ముతారని,అప్పుడు సామాన్య ప్రజల మీద భారం పడదని,కాబట్టి సంబంధిత శాఖ అధికారులు ఆ విధంగా మండలంలో మద్యం అమ్మకాలు చేసే విధంగా నిర్వాహకులతో మాట్లాడాలని,లేనిచో బి ఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో సిండికేట్ విధానంపై దశల వారి పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలోమండల బి ఆర్ ఎస్ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి శెట్టిపల్లి శేఖర్,అశ్వాపురం గ్రామపంచాయతీ యువజన యువజన అధ్యక్షుడు మురికిపూడి అశోక్,అరసవెల్లి ప్రదీప్ కుమార్ పాల్గొన్నారు.




# పారిశుద్ధంపై చిరు వ్యాపారులకు అవగాహన

**మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 04:**



మణుగూరు మండలం, సమితి సింగారం గ్రామపంచాయతీ పరిధిలో ఆదివారం సర్పంచ్ కలబోయిన మాధవరావు, ఉప సర్పంచ్ గాండ్ల సురేష్ లు పర్యటించి రోడ్డు పక్కన వ్యాపారం చేసుకునే చిరు వ్యాపారులకు చికెన్ అండ్ మటన్ షాప్ వ్యాపారులకు పారిశుద్ధంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు చిరు వ్యాపారులు జంతు కళేబరాల చెత్తను ఎక్కడ పడితే అక్కడ వేయటం వలన పారిశుద్ధ సమస్యలు ఏర్పడి తద్వారా స్థానిక ప్రజలకు తీవ్ర అనారోగ్య సమస్యలు ఏర్పడతాయని, చిరు వ్యాపారులు సంబంధిత చెత్తను గ్రామపంచాయతీ పారిశుద్ధ ట్రాక్టర్ అందజేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సమితి సింగారం వార్డు సభ్యులు మాదాడి రాజేష్, ఎస్.కె రహీం పాషా, కొలపిన్ని మానస, ఉకే కృష్ణవేణి, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎస్ గణేష్ రెడ్డి, ఎస్కే ఇస్మాయిల్ పాషా పాల్గొన్నారు.

# ఆదివాసీ సర్పంచులకు ఘన సన్మానం

**మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 04:**

మణుగూరు మండలంలో ఇటీవల గ్రామ పంచాయితీ స్థానిక ఎన్నికల్లో గెలుపొందిన ఆదివాసీ సర్పంచులు, ఉప సర్పంచులను ఆదివాసీ జేఏసీ ఆధ్వర్యంలో ఆదివారం మణుగూరులోని అశోక్ నగర్ లో గల ఆదివాసీ (గిరిజన) భవనంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు ఆదివాసీ జేఏసీ నాయకులు మాట్లాడుతూ ముందు ముందు రోజుల్లో కూడా ఘన విజయం సాధించి పలు రాజకీయంగా ఎంతో ఎత్తుకు ఎదగాలని, నేడు ఆదివాసీలకు జరుగుతున్న అన్యాయం పై, జరుగుతున్న దాడులపై ఖండిస్తూ మన స్వరం మన గళం అసెంబ్లీ దాకా వినపడేలా నాయకత్వం ఉండాలన్నారు. స్వార్ధ పరులకు భజన చేయకుండా నీతి నిజాయితీతో మెలకువలు నేర్చుకుంటు ముందుకు సాగాలని, నేడు దేశంలో ఏ ఎమ్మెల్యే లకు, ముఖ్యమంత్రులకు, ఆఖరికి దేశ ప్రదానికి కూడా లేని విధంగా కేవలం గ్రామ స్థాయిలో ఉన్నటువంటి సర్పంచులకు మాత్రమే చెక్కు పై సంతకం పెట్టె విధానం ఉందంటే ఆ స్థానం యొక్క విలువలు, ఆ పదవి యొక్క అధికారాలు ఎంత గొప్పదో అందరూ కూడా ఆలోచన చేయవలసిందిగా గుర్తు చేశారు. ఏజెన్సీ ప్రాంతాల్లో ఆదివాసీలు పడుతున్న పోడు భూములపై, పట్టా భూములపై, నీటి వనరులకోసం, రహదారుల కోసం, వైద్య, విద్య కోసం మొదలైన వసతులు పట్ల ఇంకా వెనుకబాటు తనంతో, ఏజెన్సీ చట్టాలపై అవగాహన లేక కేసుల చుట్టూ, కోర్టుల చుట్టూ, తిరుగుతూ ఆదివాసీ జీవన విధానాన్ని కోల్పోవడం జరుగుతుందన్నారు. ఇకనైనా ఆదివాసీ సమాజం కోసం ఆదివాసీ మనుగడ కోసం, భారత రాజ్యాంగంలో ఆదివాసీలకు ఇచ్చిన హక్కులు ఏదైతే ఉన్నాయో అటవీ హక్కుల చట్టం, పెసా చట్టం, 1/70, 1/59, యల్టిఆర్, పంచాయితీ రాజ్ 2018, మొదలైన చట్టాలను అమలు అయ్యేలా విధంగా పరిపాలన కొనసాగించాలన్నారు. మణుగూరు మండల ఆదివాసీ జేఏసీ నాయకులు, ఉద్యోగ సంఘ నాయకులు, సంక్షేమ పరిషత్, తుడుందెబ్బ, పలు సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# ఇల్లందులో పర్యటించిన ఎస్ ఈఏసి





**ఇల్లందు అర్బన్, జనవరి 4, ప్రభాతవార్త:** ఇల్లందు ఏరియా లో పర్యటించిన స్టేట్ లెవెల్ ఎక్స్పర్ట్ అప్రైజర్ కమిటీ మెంబర్స్ ఇల్లందు ఏరియాలో ఆదివారం స్టేట్ లెవెల్ ఎక్స్పర్ట్ అప్రైజల్ కమిటీ సభ్యులు దినేష్ కుమార్ భరద్వాజ్ డాక్టర్ సరిత సజ్జ పర్యటించారు. ఈ సందర్భంగా వారు సింగరేణి సంస్థ ఇల్లందు ఏరియాలోని జేకే-5 ఓ.సి. ను సందర్శించి, ఓ.బి. పై నాటిన మొక్కలు, ప్లాంటేషన్ ప్రాంతాలు, వాటర్ రిసోర్సులు తదితరాలను పరిశీలించారు. అనంతరం జేకే ఓ.సి. ఓ.బి. ఏరియా ఏ ఖ త్తా న్న సందర్శించి, అక్కడ చేపట్టిన పర్యావరణ పరిరక్షణ పనుల వివరాలను కొత్తగూడెం ఏరియా జీఎం ఎన్విరాన్మెంట్ సైదులు ని అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఇల్లందు గెస్ట్ హౌస్‌ను సందర్శించిన సందర్భంగా ఇల్లందు ఏరియా జీఎం వి. కృష్ణయ్య ఎస్ ఈ ఏ సీ సీ సభ్యులు దినేష్ కుమార్ భరద్వాజ్ డాక్టర్ సరిత సజ్జ ను శాలువాలతో ఘనంగా సత్కరించారు. తదుపరి కోయగూడెం ఓ.సి. లో కొనసాగుతున్న పనులు, ఓ.బి. ఏరియాలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, వాటర్ రిసోర్సులు సిఎస్ఆర్ పనులను ల సభ్యులు పరిశీలించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అవుట్‌సోర్సింగ్ కార్మికులకు డస్ట్ మాస్కులు తప్పనిసరిగా ధరించి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు ఏరియా ఎస్.ఓ. టు జీఎం డి. రామస్వామి, ఎస్.ఓ. టు జీఎం కార్పొరేట్ శంకర్ శ్రీనివాస్, జేకే ఓ.సి. పిఓ జాకీర్ హుస్సేన్, కోయగూడెం ఓ.సి. పిఓ గోవిందరావు, మేనేజర్ శ్రీనివాసరావు, ఫారెస్ట్ ఆఫీసర్ రమణారెడ్డి, ఏరియా ఎన్విరాన్మెంట్ ఆఫీసర్ ఎన్. సతీష్ కుమార్, జేకే ఓ.సి. ఎస్.ఓ. ఏ.జి. శివ ప్రసాద్ పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిస్కారనికేఎర్రజెండా పోరాటం

**- సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా**



**పినపాక, ప్రభాతవార్త, జనవరి 04:** ఖమ్మంలో పట్టణంలో జనవరి 18 న జరగనున్న సిపిఐ భారీ బహిరంగ సభకు మండలం నుంచి పెద్ద ఎత్తున కదలి రావాలని సిపిఐ జిల్లా కార్యదర్శి శబీర్ పాషా పిలుపునిచ్చారు. సిపిఐ ప్రచార జాత ఆదివారం మండలం చేరుకుంది. పార్టీ నాయకులకు ఉప్పాక బ్రిడ్జి నుంచి పార్టీ శ్రేణులు ఘన స్వాగతం పలికాగా ఎడూళ్ళ బయ్యారంలో ఏర్పాటు చేసిన సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి శబీర్ పాషా పాల్గొని మాట్లాడుతూ దేశం వ్యాప్తంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కనికి ప్రజల పక్షాన పనిచేయడానికి ప్రజల నుంచి మరింత మద్దతు కావాలన్నారు. శనివారం చర్ల మండలం నుంచి జరిగినటువంటి ప్రచార యాత్ర ఆదివారం మండలానికి చేరుతుందని, మండల ప్రాంతానికి కమ్యూనిస్టు పార్టీకి 60 సంవత్సరాల అనుబంధం ఉందని, ఈ ప్రాంతంలో అనేకమంది అమర జీవులు భారత కమ్యూనిస్టు పార్టీ నాయకత్వంలో ఇవాళ రెండు మండలాలు మారిన పినపాక, కరకగూడెం ల్లో గిరిజనులకు, గిరిజనేతరుల ప్రజలకు, రైతాంగానికి, పేదలకు ఎర్రజెండా అండగా నిలబడిందన్నారు. కొన్ని వందల గ్రామాల నిర్మించిన చరిత్ర కమ్యూనిస్టు పార్టీదని, వేల, లక్ష ఎకరాల పేదలకు పోడు భూములు కానీ అటవీ భూములు, ప్రభుత్వ భూములు పంచి పినపాక ప్రాంతంలో ఇళ్ల స్థలాలు లేని పేదలకు ఇళ్ల స్థలాలు భూములను సాధించిన చరిత్ర సిపిఐ పార్టీదే అని గుర్తుచేశారు. మారుమూల గ్రామాలలో కరెంట్, రోడ్లు అదేవిధంగా సాగునీటి సౌకర్యాలు అనేక చెక్ డ్యాములు, రిజర్వాయర్లు నిర్మించి సస్యశ్యామలం చేసిన ఘనత ఎర్రజెండాది అన్నారు. ప్రజా పోరాటంలో కేసులను సైతం ఎదుర్కొని కమ్యూనిస్టు పార్టీ జనం పక్షాన నిలబడి పనిచేసిన చరిత్ర ఉందని గుర్తు చేశారు. సిపిఐ ఆవిర్భవించిన తర్వాతనే ఈ దేశ జాతీయోద్యమ పోరాటంలో కమ్యూనిస్టు పార్టీ అగ్రభాగంగా నిలబడిందని, మన తెలంగాణ రాష్ట్రం భారతదేశంలో అంతర్భాగంగా విలీనం కావడానికి సాగిన రైతాంగ సాహిద పోరాటానికి ఎర్రజెండా సిపిఐ నాయకత్వం వహించిందన్నారు. దున్నే వాడికి భూమి కావాలని నినాదాంతో దేశంలో కోట్లా ఎకరాల భూమిని పేదల చేతికి అందించిన ఏకైక రాజకీయ పార్టీ సిపిఐ పార్టీ మాత్రమే అన్నారు. పక్కనే ఉన్నటువంటి బిటిపిఎస్ నిర్మాణానికి సహకరించిందని ఇవాళ 400 వందల మంది కార్మికుల పర్మినెంట్ గా పనిచేస్తున్నారంటే భారత కమ్యూనిస్టు పార్టీ చొరవతో తప్ప మరొకటికాదని అమరజీవి అయోధ్య నాయకత్వంలో చేసిన పోరాటంతోనే భూ నిర్వాసితులకు ఉద్యోగాలు వచ్చాయని గుర్తు చేశారు. సి ఎస్ ఆర్ నిధులతో ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేయవలసిన బాధ్యత బిటిపిఎస్ యాజమాన్యానికి ఉందని, పక్కనే ఉన్నటువంటి సీతారామ ప్రాజెక్ట్ ఏడున్నర లక్షల ఎకరాల ఆయకట్టుతో సాగుతుందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి షాబిర్ బాషా, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కల్లూరు వెంకటేశ్వరరావు, నియోజకవర్గ కార్యదర్శి పుల్లారెడ్డి, జిల్లా మహిళా సంఘం ప్రధాన కార్యదర్శి మున్నా లక్ష్మీ కుమారి, జిల్లా సమితి సభ్యులు గడ్డ మనోహర చారి, పత్తిపాటి నాగేశ్వరావు, మండల కార్యదర్శి పద్మనాభ రాజు, ఏఐటియుసి మండల కార్యదర్శి కుమార్, మాజీ సర్పంచ్ వర్సా నరసింహారావు, మండల కార్యవర్గ సభ్యులు గురజాల సుబ్రహ్మణ్యం, పొనగంటిపురుషోత్తం, తంగళ్ళపల్లి ఎంకన్న, కొప్పుల రవణ, బొగ్గం ధర్మారావు, కారం రమేష్, బగ్గం దుర్గ, బత్తుల అనిల్ రెడ్డి, మోడెం గణేష్ యాతల కాసు, నరసయ్య, గడ్డం వెంకటాచారి తదితరులు పాల్గొన్నారు.





ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

# సమస్యలు పరిష్కరించడంలో మున్సిపల్ అధికారులు విఫలం

**- ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు హరీష్**



**ఇల్లందు అర్బన్, జనవరి 4, ప్రభాతవార్త:** మున్సిపాలిటీ పరిధిలో 24 వార్డుల్లో పేర్కొన్న పలు రకాల సమస్యలను పరిష్కరించడంలో అధికారులు పూర్తిగా విఫలం చెందారని జిల్లా అధ్యక్షుడు హరీష్ విమర్శించారు. కనీసం రోజు విడిచి రోజు రాని చెత్తబండి రోజు విడిచి రోజు రాని నీళ్ల అన్నిటికి కారణం ఇల్లందు రాష్ట్రవ్యాప్తంగా మున్సిపల్ ఎన్నికలు జరగకపోవడమే ఏది ఏమైనా ప్రభుత్వ అధికారుల పనితీరు సరైన మార్గంలో ఉంటే ఇవన్నీ ఆంతర్యాలు జరగవు గతంలో ఇల్లందు మున్సిపాలిటీ పరిధిలో చెరువు నీళ్ల బోర్ నీళ్ల కోటిలింగాల, 47 లైన్ ద్వారా ,ఇల్లందుకు నీటి కష్టాలు లేకపోయి ఉండేవి కనీసం ఈరోజు కేవలం మిషన్ భగీరథ మీద ఆధారపడి మిగిలిన లైన్లన్నీ బంద్ చేసి గత మూర్ఖపు చైర్మన్ ఆలోచనతో ఇల్లందు ప్రాంత ప్రజలను నీటి సమస్యతో నిత్యం ప్రజలను ఇబ్బంది పెడుతున్నారు ఏది ఏమైనా గతంలో మాదిరిగా చెరువు మరియు అందుబాటులో వారికి చెరువు, బోరు, నీళ్ల మరియు 47 లైన్, కోటిలింగాల, ద్వారా నీటి సమస్యను పరిష్కరించడానికి పలుమార్గాలు ఉన్నవి, వాటిని విస్మరించి కేవలం మిషన్ భగీరథ ఆధారపడితే భవిష్యత్తులో చాలా ఇబ్బంది ఎదురుకోవాల్సిన పరిస్థితి నెలకొంటుంది వెంటనే ఇల్లందు మున్సిపల్ కమిషనర్ గారు ఆలోచించి వెంటనే తగు చర్యలు తీసుకొని పక్షంలో ఇల్లందు ప్రాంతంలో కరువు నెలకొనే పరిస్థితి నెలకొంటుంది ఇల్లందులో ప్రజలు ఇబ్బంది పడితే ప్రభుత్వం తో సంబంధం లేకుండా మేము ప్రజా సమస్యలు తీర్చ వలసి వస్తుంది.

# గిరిదర్బార్ కు అధికారుల సకాలంలో హాజరు కావాలి

**- ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్**

**భద్రాచలం, ప్రభాతవార్త :** సోమవారం నాడు భద్రాచలం ఐటిడిఏ కార్యాలయంలో నిర్వహించనున్న గిరిజన దర్బార్ కార్యక్రమానికి అన్ని శాఖల ఐటీడీఏ యూనిట్ అధికారులు సకాలంలో హాజరుకావాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. గిరిజనులు వారి వారి సమస్యలకు సంబంధించిన అంశాలపై లిఖితపూర్వకంగా ఫిర్యాదును అందజేయాలని ఆయన తెలుపుతూ సంబంధిత యూనిట్ అధికారులు ఉదయం 10.30 గంటలకు ఐటీడీఏ సమావేశ మందిరంలో హాజరుకావాలని ఆయన పేర్కొన్నారు.



# ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాడేది సిపిఐ పార్టీనే

### సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్ రెడ్డి వెల్లడి

*నేలకొండపల్లి, జనవరి 4 ప్రభాతవార్త:*
ప్రజల కోసం, ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడేది భారత కమ్యూనిస్ట్ పార్టీ (సిపిఐ) అని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్ రెడ్డి వెల్లడించారు. ఈనెల 18వ తేదీన ఖమ్మం నగరంలో జరుగును సిపిఐ శతవసంతాల ముగింపు భారీ బహిరంగ సభను జయప్రదం చేయాలని కోరుతూ సిపిఐ పార్టీ ప్రచార జాతా ఆదివారం నేలకొండపల్లి మండలంకు చేరింది. ఈ సందర్భంగా నేలకొండపల్లి,



మూటాపురం గ్రామాల నందు సిపిఐ మండల కార్యదర్శి మారిశెట్టి వేంకటేశ్వరరావు అధ్యక్షతన సభలు జరిగాయి. ఈ సభలలో జమ్ముల జితేందర్ రెడ్డి మాట్లాడుతూ స్వాతంత్రం ఉద్యమం నుండి ప్రస్తుతం ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఉద్యమిస్తున్న ఏకైక పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ అని అన్నారు. భారతదేశంలో భారత కమ్యూనిస్ట్ పార్టీ వంద సంవత్సరాలు పూర్తి చేసుకుని శత వసంతాల ముగింపు సభ ఖమ్మం నగరంలో నిర్వహించుకోవడం మనకు గర్వకారణం అని చెప్పారు. ఈ భారీ బహిరంగ సభకు వేలాదిగా తరలి వచ్చి ఫాసిస్టు బిజెపి పాలనకు వ్యతిరేకంగా పోరాటాం చేయాలన్నారు. 40 దేశాల నుంచి ప్రజాప్రతినిధులు మన దేశంలో అని రాష్ట్రల నుంచి సిపిఐ ప్రతినిధులు, పార్టీ శ్రేణులు హాజరవుతారని ఆయన చెప్పారు. ఈ భారీ బహిరంగసభకు మండలం నుంచి అధిక సంఖ్యలో సిపిఐ పార్టీ శ్రేణులు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సింగు నరసింహారావు, కర్నాటి భాను ప్రసాద్, సీతామహాలక్ష్మి ౣ, జిల్లా కౌన్సిల్ సభ్యులు కనకబండి సీతారాములు, సహాయ కార్యదర్శి మల్లెబోయిన ఉపేందర్, మండలం కార్యవర్గ సభ్యులు బాగం నరసింహ రావు, కౌన్సిల్ సభ్యులు తాళ్లూరి శ్రీమతి, గుగులోతు కాంతమ్మ, బానోతు బాలాజీ, మూడు శ్రీను, గుగులోతు రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి

### తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు తుమ్మల ప్రఫుల్ రెడ్డి డిమాండ్

*నేలకొండపల్లి, జనవరి 4 ప్రభాతవార్త:*
తెలంగాణ ఉద్యమకారులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు తుమ్మల ప్రఫుల్ రెడ్డి డిమాండ్ చేశారు. ఈ నెల 10 వ తేదీన సూర్యాపేటలో జరుగునున్న మహాసభ పోస్టర్ ను ఆదివారం కొత్తకొత్తూరు గ్రామం నందు ఆయన ఆవిష్కరించారు. అనంతరం, తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ జిల్లా అధ్యక్షుడు మాదాసు శ్రీనివాసరావు అద్యక్షతన సమావేశం జరిగింది. ఈ సమావేశంలో తుమ్మల ప్రఫుల్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ బోర్డు ను ప్రభుత్వం వెంటనే ఏర్పాటు చేయాలని చెప్పారు. ఉద్యమకారుల పై పెట్టిన అక్రమ కేసులు తక్షణం ఎత్తివేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఉద్యమకారులకు 250 గజాల స్థలంతో పాటు, నాలుగు గదుల ఇంటిని నిర్మించాలని కోరారు. రూ.30 వేల గౌరవ వేతనం ను చెల్లించాలని డిమాండ్ చేశారు. వివిధ డిమాండ్ల సాధన కోసం ఉద్యమ భవిష్యత్తు కార్యచరణను రూపొందించేందుకు ఈనె10వ తేదిన సూర్యాపేటలో భారీ బహిరంగ సభను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ బహిరంగసభ ను విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ ప్రధాన కార్యదర్శి చంద్రన్న ప్రసాద్, నాయకులు మోహన్ బైరాగి, మాదాసు శ్రీనివాసరావు, తీగ రాములు, మందాడి వెంకటేశ్వర్లు, వడ్డె జగన్, కోయ వెంకటనారాయణ, కాకామాను మల్లిఖార్జున్, ఏపూరి స్వామి, కర్లపూడి కోటయ్య, ధనమూర్తి, కూరపాటి కృష్ణమూర్తి, తోట వెంకన్న, రామనాథం, అంబటి వెంకటేశ్వర్లు, భాస్కరరావు, జి.నాగమణి తదితరులు పాల్గొన్నారు.



# ఉజ్వల పథకంను సద్వినియోగం చేసుకోండి

### మండల బిజెపి పార్టీ అధ్యక్షుడు పాగర్తి సుధాకర్ వెల్లడి

*నేలకొండపల్లి, జనవరి 4 ప్రభాతవార్త:*
కేంద్ర ప్రభుత్వం పథకాల్లో భాగంగా ఉజ్వల పథకం ద్వారా గ్యాస్ కనెక్షన్ లేని నిరుపేద మహిళలు దరఖాస్తు చేసుకోవాలని నేలకొండపల్లి మండల బిజెపి పార్టీ అధ్యక్షుడు పాగర్తి సుధాకర్ వెల్లడించారు. ఆదివారం నేలకొండపల్లి నందు స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడారు. నేలకొండపల్లి మండల పరిధిలో అన్ని గ్రామాల్లో బీజేపీ విస్తరణ క్రమక్రమంగా పెరుగు తుందని అన్నారు. గ్రామాల్లో యువత ప్రధాన మంత్రి నరేంద్రమోదీ పాలన పట్ల ఆకర్షితులై, దేశం కోసం మోదీ వెంట నడవటానికి సిద్ధంగా ఉన్నారని అన్నారు. రానున్న రోజుల్లో నేలకొండపల్లి మండలంలో బిజెపి పార్టీ విస్తరణ మరింతగా పెరిగే అవకాశం ఉందని ఆయన



చెప్పారు. గతంతో పోలిస్తే ఇటీవల జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో మండలంలో ఓట్ల శాతం పెరిగిందని, పార్టీ నిర్మాణం కోసం కార్యకర్తలు బూత్ స్థాయిలో ప్రజాసమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఆయన పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో పలువు బిజెపి నాయకులు పాల్గొన్నారు.

# సిపిఐ పార్టీ ఆవిర్భావ ముగింపు సభ చరిత్రలో నిలిచిపోతుంది.

### సిపిఐ జిల్లా నాయకులు సింగ్ నరసింహారావు, దంతాల బాలరాజు. బత్తుల రాధాకృష్ణ,

*తిరుమలాయపాలెం,జనవరి 04(ప్రభాత వార్త)*
భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆవిర్భవించి వంద సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఈ నెల 18న ఖమ్మంలో జరుగు ముగింపు సభను సిపిఐ రాష్ట్ర కమిటీ కనివిని ఎరగని రీతిలో ఖమ్మంలో జరగబోతుందని దీనికి గ్రామ గ్రామాన సిపిఐ పార్టీ కార్యకర్తలు నాయకులు సానుభూతిపరులు భారీ సంఖ్యలో హాజరుకావాలని సిపిఐ జిల్లా నాయకులు సింగు నరసింహారావు సిపిఐ మండల కార్యదర్శి బత్తుల రాధాకృష్ణ, జిల్లా సమితి సభ్యులు దంతాల బాలరాజు కోరారు. తిరుమలాయపాలెం మండలంలోని కాకరవాయి, జూపెడ, బచ్చోడు, బీరోలు, తాళ్లచెరువు, తిమ్మకపేట, ఎర్రగడ్డ, కొక్కిరేణి, తిరుమలాయపాలెం గ్రామాలలో ప్రచార జాత కొనసాగింది ఈ ప్రచార జాత కళాకారులు గ్రామాలలో తమ ఆటపాటలతో ప్రజలను అలరింపజేశారు. జనవరి 18న ఖమ్మంలో జరుగు ఆవిర్భావ ముగింపు సభకు భారీ సంఖ్యలో ప్రజల హాజరుకావాలని ఈ కార్యక్రమానికి దేశ విదేశాల నుండి మేధావులు హాజరవుతున్నారని వారన్నారు. సోషలిస్ట్ దేశాల ప్రతినిధులు భారతదేశంలోని పలు రాష్ట్రాల్లో ఉన్న కమ్యూనిస్టు మేధావులు హాజరవుతారని ప్రపంచ దేశాల్లో నెలకొన్న పరిస్థితులు భారతదేశంలో పాలిస్తున్న మతతత్వ బిజెపి వైఖరిని ఎండగడతారని వారన్నారు ప్రతి ఒక్కరు ఆవిర్భావ ముగింపు సభను విజయవంతం చేయాలని వారి కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా నాయకులు సింగ్ నరసింహారావు, దంతాల బాలరాజు, సీతామహాలక్ష్మి ౣ, మండల కార్యదర్శి బత్తుల రాధాకృష్ణ, సహాయ కార్యదర్శి చీమ రామకృష్ణ, కొలిశెట్టి వేణు, తదితరులు పాల్గొన్నారు.




# ప్రభుత్వ పథకాలకు ఆకర్షితులై రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ లో చేరిక

### కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించిన మండల అధ్యక్షులు గింజల నరసింహా రెడ్డి

*కామేపల్లి, జనవరి 4 ప్రభాతవార్త:*
కామేపల్లి మండలం పాతలింగాల గ్రా మం లో తెలంగాణ రాష్ట్ర అగ్రికల్చర్ కమి షన్ సభ్యులు రాంరెడ్డి గోపాల్ రెడ్డి సమ క్షంలో బర్లగూడెం గ్రామానికి చెందిన 10 కుటుంబాలు బి ఆర్ ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీ



లో ఆదివారం చేరారు. వా రికి మండల కాంగ్రెస్ అధ్యక్షులు గింజల నర్సింహా రెడ్డి కండువాలు కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు. రాష్టం లో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షతులై పార్టీలోచేరినట్లు వారు తెలిపారు. అట్టి కుటుంబా లకు పార్టీలో సమూచితస్థానం ఉంటుం దని ఈ సందర్బంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వారికీ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం లోవార్డ్ మెంబర్లు భూక్యా కరుణ, మాలోత్ కవిత, దారావత్ ఈరు, ఇల్లందు నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు మాలోత్ ప్రేమ్ కుమార్, భూక్యా కిషన్, మాజీ సర్పంచ్ మున్నా నాయక్, ధర్మసోత్ దేవేందర్, నునావత్ దేవేందర్, బానోత్ శంకర్, నునవత్ శంకర్, గ్రామ నాయకులు, యువకులు పాల్గొన్నారు.

# శ్రీ సత్య సాయి ప్రేమ ప్రవాహిని రథయాత్ర ను జెండా ఊపి స్వాగతం

### పలికిన ఎమ్మెల్యే రాందాస్ నాయక్

*వైరా పట్టణం డిసెంబర్ 4 ప్రభాతవార్త*
శ్రీ భగవాన్ శ్రీ సత్య సాయిబాబా వారి శతజయంతి ఉత్సవాలు పురస్కరించుకొని అఖిల భారత దేశ వ్యాప్తంగా నిర్వహిస్తున్న భగవాన్ సత్యసాయి ప్రేమ ప్రవాహానిరథయాత్ర ఉదయం 12 గంటలకు వైరాకు చేరుకుంది. ఇ రథయాత్రను స్థానిక శాసన సభ్యులు రాందాస్ నాయక్ శ్రీ సత్యసాయి సేవా సంస్థల జిల్లా అధ్యక్షులు దమ్మాలపాటి సుధాకర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ జిల్లా సమితి సభ్యులు డాక్టర్ కాపా మురళీకృష్ణ జండా ఊపి స్వాగతం పలికారు. అంగరంగ వైభవంగా కోలాటాలుతో బతుకమ్మలతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా రాందాస్ నాయక్ మాట్లాడుతూ సత్యసాయి సేవలు మరువలేనివని ప్రజల అవసరాలు నిమిత్తం ఆయన చేసిన అనేక సేవా కార్యక్రమాలు మర్చిపోలేనివని ఈ సందర్భంగా పేర్కొన్నారు. భగవాన్ శ్రీ సత్య సాయి బాబా ఆశీర్వాదాలు ప్రజలందరికీ కలగాలని తద్వారా ఆయన బోధనలు ప్రవచనాలను ప్రచారాలకు తీసుకురావాలని సూచించారు ఈరోజు ఈ మహా రథయాత్ర ప్రారంభించి ఇటువంటి పుణ్య కార్యక్రమం చేపట్టటం నా అదృష్టంగా భావిస్తున్నానని ఈ సందర్భంగా తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శతజయంతి ఉత్సవాల రోజున రాష్ట్ర ప్రభుత్వం కూడా బాబా వారి శత జయంతి ఉత్సవాలను అధికారికంగా చేపడతామని తెలియజేశారని ఈ సందర్భంగా తెలిపారు. ఈ రథయాత్ర శ్రీ హరి హర సుత అయ్యప్ప క్షేత్రం నుండి మధిర క్రాస్ రోడ్డు వరకు కొనసాగింది ఈ రథయాత్రలో సత్య సాయి సేవ సమితి కార్యవర్గ సభ్యులు సమితి కన్వీనర్లు సమితి కార్యవర్గ సభ్యులు భజన మండల కన్వీనర్లు యాక్టివ్ సభ్యులు యూత్ సభ్యులు మహిళా సభ్యులు మరియు శ్రీ సత్య సాయి జిల్లా సంస్థల నిర్వాహకులు భక్తులు కన్యధారి హనుమాయమ్మ వేద పాఠశాల మాత రాధికా కామేశ్వరి ముళ్ళపాటి సీతారాములు నూకల శ్రీనివాసరావు నూకల ప్రసాద్ రావు చింతలపూడి వెంకటేశ్వరరావు తోటకూర శ్రీకాంత్ చింతోజు నాగేశ్వరరావు చెరుకూరి శ్రీనివాసరావు కన్యధారి శ్రీనివాసరావు పాల్గొన్నారు



# వైరా మున్సిపాలిటీ అభివృద్ధి నా లక్ష్యం

**ఎమ్మెల్యే రాందాస్ నాయక్**

**మున్సిపాలిటీ అభివృద్ధికి ఎన్ని కోట్ల నిధులైన తీసుకొస్తా**

**వైరా మున్సిపాలిటీని రాష్ట్రంలోనే మోడల్**

**మున్సిపాలిటీగా తీర్చిదిద్దాలనేదే నా లక్ష్యం**

*వైరా టౌన్ జనవరి 4 (ప్రభాతవార్త)*

వైరా మున్సిపాలిటీలోని 20 వార్డులలో సుమారు 17 కోట్ల రూపాయల నిధుల మంజూరుతో మునిసిపాలిటీలోని 20 వార్డులలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు భూమి పూజ శంకుస్థాపన కార్యక్రమాలు ఎమ్మెల్యే రాందాస్ నాయక్ నిర్వహించారు. శంకుస్థాపన భూమి పూజ కార్యక్రమాల ప్రారంభోత్సవానికి ముందు వైరా రింగ్ రోడ్డు సెంటర్ నందు స్వర్గీయ రాజీవ్ గాంధీ విగ్రహానికి జిల్లా పార్టీ అధ్యక్షుడు నూతి సత్యనారాయణ, ఎమ్మెల్యే రాందాస్ నాయక్ పూలమాల వేశారు. అనంతరం వైరా రిజర్వాయర్ అలుగుల వద్ద దాసాంజనేయ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి. రిజర్వాయర్ విద్యుత్ సబ్స్టేషన్ నుండి దాసాంజనేయ స్వామి దేవాలయం వరకు సుమారు కోటి రూపాయల నిధులు మంజూరుతో సిసి రోడ్డు నిర్మాణానికి ఆయన శంకుస్థాపన చేశారు. అలాగే రింగ్ రోడ్డు సెంటర్ నందు మినీ ఫౌంటైన్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అలాగే కూరగాయల మార్కెట్ వద్ద సిసి రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేసి సెంట్రల్ లైటింగ్ ను ప్రారంభించారు. అలాగే జాలాది రామకృష్ణ వాటర్ సర్వీసింగ్ సెంటర్ వద్ద నుండి కె వి సి యం డిగ్రీ కాలేజ్ మీదుగా కమ్మవారి కల్యాణ మండపం వరకు రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు వైరా మున్సిపాలిటీలోని 20 వార్డులలో సిసి రోడ్లు సైడే నిర్మాణానికి ఆయన శంకుస్థాపన చేశారు. అనంతరం జరిగిన సభలో ఎమ్మెల్యే రామదాసు నాయక్ మాట్లాడుతూ వైరా మున్సిపాలిటీ అభివృద్ధి తన లక్ష్యమని మున్సిపాలిటీ అభివృద్ధికి ఇన్ని కోట్ల రూపాయల నిధులైన తీసుకొస్తానని ఆయన హామీ ఇచ్చారు వైరా పట్టణాన్ని అద్భుతంగా తీర్చిదిద్ది మునిసిపాలిటీని మోడల్ మున్సిపాలిటీగా తీర్చిదిద్దాలనేదే తన లక్ష్యమని ఆయన అన్నారు..వైరా మున్సిపాలిటీలో మండల కేంద్రంలో వంద పడకల ఆసుపత్రి నిర్మాణానికి పనులు వేగంగా జరుగుతున్నాయని అలాగే యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాల నిర్మాణానికి శంకుస్థాపన చేశామని యూనివర్సిటీ కంటే గొప్పగా పాఠశాల నిర్మాణం త్వరలో ప్రారంభం కాబోతుందని ఆయన అన్నారు. అలాగే వైరా రిజర్వాయర్ కు గతంలో నాగార్జునసాగర్ నుండి నీరు వచ్చిన ఎండాకాలంలో తీవ్ర ఇబ్బందులు ఉండేవని త్రాగునీటికే అనేక ఇబ్బందులు పడ్డారని అటువంటి సమస్యలు ఉండకుండా ఉండేందుకే ఇందిరమ్మ రాజ్యంలో ప్రజా పాలనలో 100 కోట్లు ఖర్చు చేసి గోదావరి నుండి గోదావరి జలాలను వైరా రిజర్వాయర్కు తీసుకొచ్చామని ఆయన అన్నారు. దీనివల్ల నియోజకవర్గంలోని 4 మండలాలకు త్రాగునీటి సమస్య సాగునీటి సమస్య ఉండదని ఎండాకాలంలో కూడా 16 17 అడుగుల నీరు నిలువ ఉండేలా చర్యలు తీసుకుంటున్నామని ఆయన అన్నారు. వైరా పట్టణంలోని రెండో పెద్ద రోడ్డుగా వాసవి కళ్యాణ మండపం నుండి కమ్మవారి కళ్యాణ మండపం వరకు నిర్మాణం చేపడుతున్న ఈ రోడ్డును ప్రతిష్టాత్మకంగా నిర్మాణం చేపట్టాలని అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు నాణ్యతలో ఎక్కడ రాజీ పడకుండా ప్రజలకు ఇబ్బంది కలగకుండా వారం పది రోజులలో పనులను ప్రారంభించాలని ఎమ్మెల్యే రాందాస్ నాయక్ ఆదేశించారు. వైరా టౌన్ లో నిరుపేదలైన లబ్ధిదారులకు 500 మందికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేశామని అలాగే అర్హత ఉన్న ప్రతి నిరుపేద లబ్ధిదారుడికి ఇందిరమ్మ ఇల్లు ఇప్పించే బాధ్యత నాది అని ఆయన అన్నారు.త్వరలో రానున్న మున్సిపల్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని ఎమ్మెల్యే రాందాస్ నాయక్ ప్రజలను విజ్ఞప్తి చేశారు. నిరంతరం ప్రజాక్షేమం కోసం పాటుపడే కాంగ్రెస్ పార్టీ పక్షాన ప్రజలు నిలబడాలని ప్రజలకు మేలు చేసే ప్రజా ప్రభుత్వాన్ని దీవించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ అధ్యక్షుడు నూతి సత్యనారాయణ, పిసిసి కార్యదర్శి కట్ల రంగారావు, మార్కెట్ కమిటీ చైర్మన్ బోళ్ళ గంగారావు, పట్టణ అధ్యక్షుడు ఏదునూరి సీతారాములు. రాష్ట్ర మార్క్ఫెడ్ మాజీ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శీలం వెంకట నర్సిరెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ సూతకాని జైపాల్. పొదిల హరినాథ్. ర్నాపూడి రోశయ్య, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ ముళ్ళపాటి సీతారాములు.పాలేటి నరసింహారావు.పమ్మి అశోక్, కొప్పురావూరి శబరి, వీరం శెట్టి సీతరాములు, పనితీ శ్రీను,పనితీ సైదులు,.కట్ట సంతోష్, ధర్నా రాజశేఖర్. మిట్టపల్లి నాగి. గొల్లపూడి కృష్ణారావు కొల్లి రమేష్.సయ్యద్ అన్వర్. మాజీ మార్కెట్ చైర్మన్ బీడీ కే రత్నం. మాజీ జెడ్పిటిసి నంబూరి కనకదుర్గ.రెండో వార్డ్ మాజీ కౌన్సిలర్ బత్తుల గీత,పల్లపు కొండలు. చెరుకూరి కిరణ్. మాజీ కౌన్సిలర్ సూర్యదేవర శ్రీధర్. మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఐవి నాగేశ్వరరావు.మార్కెట్ కమిటీ డైరెక్టర్ రేచర్ల మల్లేశ్వరి.ఆది ఆనందరావు.కంభంపాటి సత్యనారాయణ పాల్గొన్నారు.






# సేవంటే మమ అనిపించడం కాదు ఆర్యవైశ్య నిరుపేదలను ఆదుకోవాలి

**ప్రతి ఆర్యవైశ్య విద్యార్థులను ఆదుకుంటాం**

**గ్రంధి ప్రవీణ్ కుమార్ జిల్లా ఆర్యవైశ్య కార్పొరేషన్ ఇంచార్జ్**

*వైరా టౌన్ జనవరి 4 +(ప్రభాతవార్త )*

సేవ చేయడమంటే మమ అనిపించడం కాదని ఫోటోలు దిగటం కాదని నిరుపేద ఆర్యవైశ్యులు ఆదుకోవడం లో కృషి చేయాలని ఆయన సూచించారు. ప్రతి ఆర్యవైశ్య నిరుపేద కుటుంబంలో చదువుకు దూరమైన విద్యార్థులను ఆర్యవైశ్య కార్పొరేషన్ ఆదుకుంటుందని ప్రవీణ్ కుమార్ తెలిపారు. వాసవి క్లబ్ వైభవం ప్రమాణ స్వీకార మహోత్సవంలో ప్రవీణ్ మాట్లాడుతూ వాసవి క్లబ్ ను పక్కన పడేసిన నాయకులు ఈరోజు మరలా పునర్దించటం మంచిదేనని కానీ చిత్తశుద్ధి లేని నాయకులు ఉండటం దురదృష్టకరమని అన్నారు.ప్రతి ఆర్యవైశ్య కుటుంబాలకు కార్పొరేషన్ తరపున కార్డుతో రాయితీతో కూడిన వైద్యం అదేవిధంగా ఆర్యవైశ్య కుటుంబంలో నిరుపేద కుటుంబానికి పెళ్లి ఖర్చుల నిమిత్తం 10 వేల రూపాయలు.పేద ఆర్యవైశ్య కుటుంబాలకు అంత్యక్రియలకు ఎనిమిది వేల రూపాయలు కార్పొరేషన్ ద్వారా అందిస్తామని గ్రంధి ప్రవీణ్ కుమార్ ఈ సందర్భంగా తెలిపారు. గత సంవత్సరం జనవరి నుండి వాసవి క్లబ్ వైభవం ఏర్పాటు చేసి అనేకమందికీ సేవా కార్యక్రమాలు పాల్గొని సేవలందించామని ఏది ఏమైనా ఆర్యవైశ్య కుటుంబం ఆదుకోటమే మా కార్పొరేషన్ లక్ష్యమని అని అన్నారు. మేము అన్ని సహించి ఉంటున్నామని పెద్ద తరహా మనుషులు పెద్ద తరహా ఉండటమే మంచిది అని అన్నారు. చెప్పుడు సలహాలతో తప్పుడు సూచనలతో ఆర్యవైశ్య కుటుంబ సభ్యుల మనోభావాలను దెబ్బతీయొద్దని సూచించారు. రాబోయే స్థానిక సంస్థలు ఎన్నికల్లో కూడా ఆర్యవైశ్య నాయకులు ఖచ్చితంగా పోటీ చేస్తామని వైరా పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవి ఆర్యవైశ్యులకు ఇవ్వాలని ఈ సందర్భంగా తెలిపారు.ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ వైభవం నూతన ప్రమాణ స్వీకారం సభ్యులు జిల్లా గవర్నర్ మరియు భద్రాద్రి బ్యాంకు చైర్మన్ తదితరులు పాల్గొన్నారు.




# మతతత్వ బీజేపీపై ఐక్య ప్రజా ఉద్యమా లు నిర్వహిస్తాం

**ప్రజా ఉద్యమాల ద్వారానే పార్టీ బలోపేతం**

**వెనుజులపై అమెరికా సామ్రాజ్యవాద దాడులు తక్షణమే నిలిపివేయాలి**

**పార్టీ కోసం త్యాగాలకు కూడా వెనకాడొద్దు**

**ఉపాధి పథకాన్ని నిర్వీర్యం చేసేందుకు కేంద్రం కుట్ర**

**రాజ్యాంగానికి వ్యతిరేకంగా వ్యవహరిస్తున్న బిజెపి,ఆర్ఎస్ఎస్**

**తిట్టుకోవడానికే శాసనసభ సమావేశాలు**

**వాగ్దానాల అమలులో ప్రజా పాలన ప్రభుత్వం వైఫల్యం**

**కెసిఆర్ సరైన విధంగా ప్రతిపక్షపాత్రను పోషించడం లేదు**

**సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ, పోతినేని సుదర్శన్ రావు**

*కామేపల్లి, జనవరి 4 ప్రభాతవార్త:*

మతతత్వ బిజెపి పై ఐక్య ప్రజా ఉద్యమా లు నిర్వహిస్తామని సిపిఎం రాష్ట్ర కార్య దర్శి జాన్ వెస్లీ,రాష్ట్ర కార్యదర్శి వర్గ స భ్యులు పోతినేని సుదర్శన్ రావు లు అన్నారు.ఖమ్మం జిల్లా కామేపల్లి మండ లం జాస్తిపల్లి గ్రామంలో సీపీఐ(ఎం) వైరా డివిజన్ విస్తృత స్థాయి సమావేశం జిల్లా కమిటీ సభ్యులు దుగ్గి కృష్ణ అధ్యక్ష తన ఆదివారం జరిగింది.ఈ సందర్భంగా గ్రామంలోని మల్లెంపాటి శ్రీనివాసరావు స్థూపం వద్ద నివాళులు అర్పించారు.వె నుజులపై అమెరికా సామ్రాజ్యవాదం చేస్తు న్న దాడులను నిరసిస్తూ నిరసన ప్రదర్శ న నిర్వహించారు.అనంతరం జరిగిన సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న సీపీఐ(ఎం) తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ మాట్లాడుతూ వెనుజులపై అమెరికా సామ్రాజ్యవాదం చేపడుతున్న యుద్ధోన్మాద చర్యలు ప్రపంచ శాంతికి తీవ్రమైన ముప్పుగా మారాయని అన్నా రు.ఈ దాడులను తక్షణమే నిలిపివేయాలని డిమాండ్ చేశారు.సామ్రాజ్యవాద విధానాలకు వ్యతిరేకంగా ప్రజలను చైత న్యపరచాల్సిన అవసరం ఉందన్నారు.దేశంలో మతతత్వ రాజకీయాలతో ప్రజల ను విభజిస్తున్న బీజేపీపై ఐక్య ప్రజా ఉద్య మాలు నిర్మించి,లౌకిక ప్రజాస్వామ్య విలు వలను కాపాడుతామని స్పష్టం చేశారు.సమావేశంలో పాల్గొన్న సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శ న్ రావు మాట్లాడుతూ,ప్రజా సమస్యల ఆధారంగా ఉద్యమాలు నిర్మించి పార్టీని మరింత బలోపేతం చేయాలని పిలుపుని చ్చారు.వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం మాట్లాడుతూ పార్టీ పిలుపు నిచ్చిన "ఇంటి ఇంటికి సీపీఐ(ఎం)" కార్యక్ర మాన్ని డివిజన్ వ్యాప్తంగా విజయవంతం చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ప్రజల మధ్యకు వెళ్లి పార్టీ విధానాలను వివరించి ప్రజా మద్దతును పెంచుకోవాల ని అన్నారు.బిజెపి, ఆర్ఎస్ఎస్ భారత రాజ్యాంగానికి వ్యతిరేకంగా, సోషలిజానికి వ్యతిరేకంగా వ్యవహరిస్తున్నాయని విమ ర్శించారు.ఉపాధి హామీ పథకాన్ని నిర్వీ ర్యం చేసేందుకు కుట్రకు పాల్పడుతుంద న్నారు.నిధులను తగ్గించి పని దినాలు పెంచడంలో అంతర్యం ఏమిటి అని ప్ర శ్నించారు.ప్రజా పాలన ప్రభుత్వం ఎన్నికల కు ముందు అనంతరం చేసిన వాగ్దానాల అమలులో వైఫల్యం చెందిందన్నారు.మా జీ సీఎం కేసీఆర్ సరైన ప్రతిపక్ష పాత్రను పోషించడం లేదన్నారు.తెలంగాణ అసెం బ్లీ సమావేశాలు ప్రజా సమస్యలను పక్క నపెట్టి కేవలం తిట్టుకోవడానికే పరిమిత మయ్యాయని అన్నారు.ఈ సమావేశంలోసీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులుబొంతు రాంబాబు,మెరుగు సత్యనారాయ ణ,జిల్లా కమిటీ సభ్యులు మెరుగు రమణ, తాళ్లపల్లి కృష్ణ,కొండబోయిన నాగేశ్వరావు, సుంకర సుధాకర్,దొంతిబోయిన నాగేశ్వరా వు,చింత నిప్పు చలపతిరావు,బాణాల శ్రీనివాసరావు,మచ్చా మణి, కె.నరేంద్ర, మండల కార్యదర్శి అంబటి శ్రీనివాస్ రె డ్డి,డివిజన్ నాయకులు వింజం నాగభూ షణం,బాదావత్ శ్రీను,ఉపతల వెంకన్న, వరికొల్లు లక్ష్మీనారాయణ, కనికరపు వీర స్వామి, డేగల రాంబాబు, కిన్నెర రామ చంద్రయ్య,అడప ఉపేందర్,అష్టగుర్తి, సింగరాయపాలెం సర్పంచ్ లు కంచర్ల అనిత, వేము నాగరాజు,ఉప సర్పంచ్ లు, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు. వివిధ మండలాల పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజ యవంతం చేశారు





## భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ వంద వసంతాల బహిరంగ సభ జయప్రదం చేయండి

**- సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సింగ్ నరసింహారావు**

కల్లూరు, జనవరి 04, ప్రభాతవార్త:



బ్రిటిష్ కాలం నుండి 1925 డిసెంబర్ 26వ తారీకు సామ్రాజ్యవాదులకు వ్యతిరేకంగా భారతదేశానికి సంపూర్ణ స్వతంత్రం కావాలని అందిస్తూ ఏర్పడిన పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ అని కమ్యూనిస్టు పార్టీ కార్మిక వర్గ పరిరక్షణ కోసం అనేక చట్టాలు హక్కులు సాధన కోసం ఎందరో అమరవీరుల త్యాగాలతో అనేక చట్టాలను తీసుకువచ్చిందని అట్టి చట్టాలను కాపాడుకోవాలంటే కమ్యూనిస్టు పార్టీని బలోపేతం చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సింగ్ నరసింహారావు అన్నారు. సిపిఐ ప్రచార జాత కల్లూరు వచ్చిన సందర్భంగా ఆయన పాల్గొని మాట్లాడుతూ దేశంలో నరేంద్ర మోడీ ప్రభుత్వ అధికారంలోకి వచ్చిన తర్వాత బ్రిటిష్ కాలం నుంచి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను నాలుగు కోడలుగా విభజించి దేశంలో కార్మిక వర్గం పై కత్తి దూసిందని నరేంద్ర మోడీ ప్రభుత్వం ఈ దేశంలో రైతులు కార్మికులు కష్టజీవులు పేదల కంటే కార్పొరేట్ కంపెనీల మీద ఎక్కువ ప్రేమ చూపుతున్నారని అంబానీ ఆదానిలకు ఇప్పటికే లక్షల కోట్ల రూపాయలు మాఫీలు చేశారని ఆయన విమర్శించారు. దేశంలో



ప్రజాస్వామ్య రక్షణ కోసం రాజ్యాంగ రక్షణ కోసం ఈ దేశంలో ప్రజా సంక్షేమం కోసం భారత కమ్యూనిస్టు పార్టీ అనేక పోరాటాలు త్యాగాలు తెలిసిందని అతి పార్టీకి ఈనాడు వంద సంవత్సరాలు పూర్తి అయ్యాయని డిసెంబర్ 18 తారీకు ఖమ్మం లో జరిగే బహిరంగ సభను జయప్రదం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు రానున్న కాలంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం ఉపాధి హామీ పథకాన్ని కూడా తీసేయడానికి ప్రయత్నం చేస్తుందని అందులో భాగంగానే మహాత్మా గాంధీ పేరు తొలగించి ఉపాధి కూలీల పొట్ట కొట్టేందుకు ప్రయత్నం చేస్తుందని ఆయన విమర్శించారు ఈ దేశంలో కమ్యూనిస్టులు అవసరం ఏర్పడిందని ఈ దేశం ప్రజాస్వామ్యం రాజ్యాంగం పడడం వెళ్లాలంటే కమ్యూనిస్టులను బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని అలనాటి అమరవీరుల స్ఫూర్తితో భూమి కోసం వృత్తి కోసం పీడిత జన విముక్తి కోసం వేలాదిమంది కమ్యూనిస్టులు అమరులయ్యారని వారి యొక్క స్ఫూర్తితో వంద సంవత్సరాలు మహాసభను జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్ రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు దండు ఆదినారాయణ, జిల్లా కార్యవర్గ సభ్యులు సిహెచ్ సీతామహాలక్ష్మి ్మ, జిల్లా కౌన్సిల్ సభ్యులు షేక్ రంజాన్ బి , సత్తుపల్లి మండల కార్యదర్శి తడికమళ్ళ యోబు, ఐఐ టియూ సి జిల్లా నాయకులు వేము రాంబాబు, సిపిఐ మండల కార్యదర్శి దామాల దయాకర్, ప్రజా సంఘాల నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.




## సర్పంచ్‌ను సన్మానించిన పూర్వ విద్యార్థులు

పెనుబల్లి, జనవరి 04, ప్రభాతవార్త:




తమ తోటి మిత్రుడు గ్రామ సర్పంచ్ కావడంతో తనతో పాటు చదువుకున్న విద్యార్థులంతా కలిసి గ్రామ సర్పంచు ఆదివారం ఘనంగా సన్మానించారు. పెనుబల్లి మండలం లంకపల్లి గ్రామ సర్పంచ్గా ఇటీవల జరిగిన ఎన్నికల్లో మాచినేని రాజా చంద్రశేఖర్ గెలుపొందారు. ఆయనతో పాటు డిగ్రీ చదువుకున్న స్నేహితులంతా కలిసి లంకపల్లి గ్రామంలో ఘనంగా సన్మానించి, లంకపల్లి గ్రామానికి పేరు ప్రతిష్ఠలు తీసుకురావాలని, గ్రామాన్ని మరింత అభివృద్ధి పరచాలని అభినందనలు తెలుపుతూ కోరారు. ఈ కార్యక్రమంలో కె. ప్రసాద్, ఆర్.ప్రసాద్, రాంబాబు, చంద్రశేఖర్, రాఘువ, వరలక్ష్మి ్మ, శ్రీలక్ష్మి ్మ, స్వరూప, సునీత, మాధురి, కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## "సోమిశెట్టి శ్రీధర్" ఇంట శ్రీనివాస కళ్యాణం...

**- హాజరైన ఎమ్మెల్యే దంపతులు...**

సత్తుపల్లి జనవరి 4 ప్రభాతవార్త:



సత్తుపల్లి పట్టణంలోని ద్వారకాపురి 7వ లైన్ లో ఉన్న శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ధనుర్మాస ఉత్సవాలు సందర్భంగా గత సంవత్సరం డిసెంబర్ 17వ తేదీ నుండి ఇంటింటా శ్రీనివాస కళ్యాణం చేయాలని ఆలయ కమిటీ సంకల్పం చేసి ఈనెల రోజులు కోరుకున్న భక్తుల స్వగృహంలోఉత్సవమూర్తులకు శ్రీనివాస కళ్యాణం జరుగుతున్న సందర్భంగా పట్టణానికి చెందిన ప్రముఖ న్యాయవాది పట్టణ ఆర్య సంఘం అధ్యక్షులు, ప్రసన్న వెంకటేశ్వర స్వామి దేవాలయ చైర్మన్, సోమిశెట్టి శ్రీధర్, శ్రీమతి వాసంతి ల స్వగృహంలో ఆదివారం ఇంటింటా శ్రీనివాస కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి దేవాలయంలో సోమిశెట్టి శ్రీధర్, వాసంతి దంపతులు చే స్వామివారికి ఆలయ పర్యవేక్షకులు ద్రోణం రాజు మల్లికార్జున శర్మ సారథ్యంలో ఆలయ ప్రధాన అర్చకులు అరవెల్లి ఉదయ్ కుమార్ ఆచార్యులు, కొత్తగూడెం వాస్తవ్యులు శ్రీమాన్ ప్రతాపం గిరిధరాచార్యుల



బ్రహ్మత్వంలో ఆదివారం ఉదయం అభిషేకాలు ప్రత్యేక పూజలు చేయించారు. అనంతరం సోమిశెట్టి శ్రీధర్ దంపతుల స్వగృహంలో ఇంటింటా శ్రీనివాస కళ్యాణంను పై పురోహితులు అత్యంత భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించగా భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై తిలకించి పరవశించిపోయారు. ఈ ఇంటింటా శ్రీనివాస కళ్యాణ మహోత్సవానికి టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానందు, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్లు హాజరు కాగా వారికి ఆలయ కమిటీమర్యాదపూర్వకంగాస్వాగతం పలికి వారిచే ప్రత్యేక పూజలు చేయించారు. అనంతరం హాజరైన భక్తులకు సోమిశెట్టి శ్రీధర్ దంపతులు ఏర్పాటుచేసిన మహా అన్నప్రసాదాన్ని భక్తులు ప్రసాదాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దంపతులను సోమిశెట్టి శ్రీధర్ దంపతులు శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు వందనపు సత్యనారాయణ, ఆలయ వ్యవస్థాపకులు రాగాల చంద్రారెడ్డి, సత్యవతి, ఉబ్బల వెంకటేశ్వరరావు, గుండు ఉమామహేశ్వరావు, వంగరి పద్మారావు, చల్లగుండ్ల నరసింహారావు, గాదే చెన్నారావు, మాజీ మున్సిపల్ వైస్ చైర్పర్సన్ తోట సుజలా రాణి, మానుకోట ప్రసాదు తదితరులు హాజరైన వారిలో ఉన్నారు.

## వాలీబాల్ కిట్ అందజేసిన ఉపసర్పంచ్

అశ్వాపురం,ప్రభాతవార్త,4 జనవరి 26 :




కళ్యాణపురం ఉపసర్పంచ్ చల్లా రాజేష్ జగ్గారం గడ్డ బజార్ యువకులకు వాలీబాల్ కిట్టు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడలు శారీరిక దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసానికి ఉత్సాహానికి దోహదపడతాయని యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలనే ఉద్దేశంతో ఈ వాలీబాల్ కిట్టు అందజేయడం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళ్యాణపురం వార్డ్ మెంబర్ బానోతు నాగేష్ జగ్గారం నాయకులు కొల్లిపాక నరసింహారావు, సోడే వెంకటేశ్వర్లు, ,వీరయ్య, గుంపెన గోవిందు, ,సందీప్, శేషు, ప్రేమ్ కుమార్, ఉదయ్, ప్రణయ్, చరణ్, వరుణ్, విహార్, తేజ్, ప్రసాద్, సాయి తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటా కళ్యాణ మహోత్సవానికి బొబ్బిలి వాస్తవ్యులు రూ.35,116లు వితరణ...

సత్తుపల్లి జనవరి 4 ప్రభాతవార్త :

సత్తుపల్లి పట్టణంలోని ద్వారకాపురి కాలనీ7వ లైన్ లో ఉన్న శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి దేవాలయం సన్నిధిలో ధనుర్మాసం సందర్భంగా ఇంటింట శ్రీనివాసుని కళ్యాణ మహోత్సవం సందర్భంగా బొబ్బిలి వాస్తవ్యులు శ్రీమతి గుణవతి రూ 35,116 లు ఆలయ కమిటీకి ఆదివారం అందజేశారు. ద్వారకాపురి లోని శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి దేవాలయానికి వచ్చి కీర్తిశేషులు సాలా వెంకట మురళీకృష్ణ రావు జ్ఞాపకార్థం బొబ్బిలి వాస్తవ్యులు శ్రీమతి గుణవతి శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి ఇంటింటా కళ్యాణం నిమిత్తం ఉత్సవ ఉత్సవమూర్తుల నిమిత్తం 35,116 రూలు విరాళం ఆలయ కమిటీకి అంద చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపకులురాగాల చంద్రారెడ్డి శ్రీమతి సత్యవతి, దేవాలయ నిర్వాహకులు ద్రోణంరాజు మల్లికార్జున శర్మ, ట్రస్ట్ చైర్మన్ సోమిశెట్టి శ్రీధర్, వంగరి పద్మారావు, ఉబ్బల వెంకటేశ్వరరావు ప్రధాన కార్యదర్శి, తోట కిరణ్ పాల్గొని స్వామి వారి శేష వస్త్రంతో వారిని సత్కరించి కృతజ్ఞతలు తెలియజేశారు.



## ఆర్య వైశ్యులు రాజకీయంగా ఎదగాలి

### ఆర్యవైశ్య సంఘం మహాసభ జిల్లా అధ్యక్షులు పసుమర్తి సీతా చందరరావు వెల్లడి

*నేలకొండపల్లి, జనవరి 4 ప్రభాతవార్త:*

ఆర్యవైశ్యులు రాజకీయంగా ఎదగాల్సిన అవసరం ఎంతో ఉందని ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు పసుమర్తి సీతా చందరరావు వెల్లడించారు. సమాజం లోని అన్ని వర్గాల ప్రజలకు సామాజిక సేవలు అందిస్తూ వారి మద్దతును మరింతగా పొందాలని ఆయన చెప్పారు. ఆర్థికంగా, రాజకీయంగా ఆర్యవైశ్యులు ఉన్నత స్థానాలకు ఎదిగి ప్రజలకు మరింతగా సేవలు అందించాలని ఆయన చెప్పారు. ఆదివారం ఖమ్మం లోని శ్రీవాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవాలయం నందు జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు పసుమర్తి సీతా చందరరావు అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపొందిన ఆర్యవైశ్యుల ప్రజా ప్రతినిధులకు రాజకీయాలకు అతీతంగా పలువురు సర్పంచులు, ఉప సర్పంచ్ లు, వార్డ్ మెంబర్స్ కుఆర్యవైశ్య సంఘం మహాసభ జిల్లా అధ్యక్షులు పసుమర్తి సీతా చందరరావు శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సన్మానం పొందిన వారిలో నేలకొండపల్లి మండలం లోని రాజారాంపేట సర్పంచ్ రాయపూడి రామారావు, నేలకొండపల్లి మేజర్ గ్రామ పంచాయతీ వార్డ్ మెంబర్ లు వంగవేటి పవన్ కుమార్, రాయపూడి రోహిత్, రాజేశ్వరపురం గ్రామ పంచాయతీ వార్డ్ మెంబర్ పెనుగొండ పద్మావతి ఉన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్యవైశ్య మహాసభ కార్యవర్గం, ఆర్యవైశ్య మహాసభ జిల్లా మహిళా వర్కింగ్ ప్రెసిడెంట్ రేగూరి వాసవి, నేలకొండపల్లి పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు రేగూరి హనుమంతరావు, స్థానిక మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు దోసపాటి చంద్రశేఖర్, మాజీ ఎంపీటీసీ దోసపాటి కల్పన విజేతలైన స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులను ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా నూతనంగా గెలుపొందిన స్థానిక సంస్థల ఆర్యవైశ్య ప్రజా ప్రతినిధులు మాట్లాడుతూ తమ పై ప్రజలు ఎంతో నమ్మకంతో ప్రజా ప్రతినిధులుగా ఎన్నుకున్నందుకు మా వంతుగా గ్రామ పంచాయతీల అభివృద్ధికి కృషి చేస్తామని చెప్పారు. ప్రజాప్రతినిధుల మైన తాము బాధ్యతగా వ్యవహరిస్తూ ప్రజల సమస్యల పరిష్కారం కోసం అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించేందుకు ప్రయత్నిస్తామని వారు చెప్పారు. తద్వారా గ్రామ పంచాయతీల అభివృద్ధికి తోడ్పడుతామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు ఆర్యవైశ్య మహాసభ జిల్లా, మండల నాయకులు పాల్గొన్నారు.



## జిల్లా లోని అన్ని మున్సిపాలిటీలలో ఆమ్ ఆద్మీ పార్టీ పోటీ చేస్తుంది

### ఆద్మీ పార్టీ జిల్లా ఇంచార్జ్ లు స్వర్ణ సుబ్బారావు, పసుమర్తి శ్రీనివాస్ వెల్లడి

*నేలకొండపల్లి, జనవరి 4 ప్రభాతవార్త:*

జిల్లా లోని అన్ని మున్సిపాలిటీలలో ఆమ్ ఆద్మీ పార్టీ అభ్యర్థులు పోటీ చేసేందుకు సిద్ధంగా ఉన్నారని ఆమ్ ఆద్మీ పార్టీ జిల్లా ఇంచార్జ్ లు స్వర్ణ సుబ్బారావు, పసుమర్తి శ్రీనివాస్ వెల్లడించారు. ఆదివారం నేలకొండపల్లి నందు స్థానిక విలేకరులతో వారు మాట్లాడారు. విద్య, వైద్య ఉపాధి హామీల తో పార్టీ ముందుకు వెళ్తుందని, సామాజిక కార్యకర్తలు, నీతి నిజాయితీగా పాలన చేయాలి అనే ఉద్దేశంతో పని చేసే వారికీ ప్రాధాన్యం ఇస్తామని వారు చెప్పారు. సమాజంలో మార్పు కోరుకునే వారు ముందుకు రావాలని వారు చెప్పారు. ఆమ్ ఆద్మీ పార్టీ జాతీయ పార్టీ కావడంతో బ్యాలెట్ లో మొదటిగా పార్టీ గుర్తు చీపురు ఉంటుందని చెప్పారు. గత నెలలో పంజాబ్ లో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికలలో 93!! విజయం సాధించినట్లు చెప్పారు. పంజాబ్ లో ప్రభుత్వం పాలన తీరుకు ఆమ్ ఆద్మీ పార్టీకి ప్రజలు బ్రహ్మరథం పట్టారని చెప్పారు. నాలుగేళ్ల పరిపాలనలో ప్రజా వ్యతిరేకత లేకపోవడం పాలనతీరుకు నిదర్శనమని వారు చెప్పారు. గోవా, కేరళ లో కూడా ఆమ్ ఆద్మీ పార్టీకి మంచి ఫలితాలు వచ్చాయని చెప్పారు. తెలంగాణాలో సర్పంచ్, వార్డు మెంబెర్ లు కూడా గెలుపొందారని వారు చెప్పారు. తెలంగాణాలో మున్సిపాలిటీలో ఆమ్ ఆద్మీ పార్టీ గట్టి పోటీ ఇస్తుందన్నారు. ప్రజా వ్యతిరేక పాలన చేస్తున్నా కాంగ్రెస్, బీజేపీ విధానాలు ప్రజల్లోకి తీసుకెళ్తాము వారు తెలిపారు.



## భారత గడ్డపై సీపీఐది నూరేళ్ల చరిత్ర

### 18న ఖమ్మంలో జరిగే సభను జయప్రదం చేయండి

### సీతామహాలక్ష్మిశతాబ్ద కాలపు పోరాటాల జ్ఞాపకాలతో శత జయంతి ఉత్సవాలు : సింగు నరసింహారావు

*కూసుమంచి, జనవరి 4 (ప్రభాతవార్త ) :*

భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) పుట్టి భారత గడ్డపై నూరేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా.. పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్ రెడ్డి, ఏఐటియుసి రాష్ట్ర కార్యదర్శి సింగ్ నరసింహారావు, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సిహెచ్. సీతామహాలక్ష్మి మ్మ నేతృత్వంలో సత్తుపల్లి లో ప్రారంభమైన సీపీఐ జిల్లా ప్రచార జాతా ఆదివారం కూసుమంచి మండలానికి చేరింది. ఈ సందర్భంగా.. కూసుమంచి మండల కార్యదర్శి భూక్య నరసింహ ఆధ్వర్యంలో, స్వాగతం పలికారు. అనంతరం సెంటర్ లో కార్నర్ మీటింగ్ నిర్వహించారు.. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సీత మహాలక్ష్మి మ్మ మాట్లాడుతూ.. భారత కమ్యూనిస్టు పార్టీ నూరేళ్ల చరిత్రలో అలుపెరగని పోరాటాలు చేసి అను నిత్యం ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిం దన్నారు. అనేక రాష్ట్రాల్లో సాయుధ పోరాటాలు, దేశ వ్యాప్తంగా సమరశీల పోరాటాలు నిర్వహించిన చరిత్ర సిపిఐకి ఉందన్నారు. కమ్యూనిస్టులపై మతోన్మాద దాడులు పెరిగిపోయాయని, ఈ క్రమంలో ప్రజలు చైతన్యవంతులై ఈ మతోన్మాద ప్రభుత్వానికి బుద్ధిచెప్పే సమయం ఆసన్నమైందని అన్నారు. అనంతరం ప్రచార జాత మండలంలోని గైగొళ్లపల్లి, లాల్ సింగ్ సింగ్ తండా, సంధ్య తాండ మీదుగా తిరుమలయపాలెం మండలానికి చేరుకుంది. గైగోళ్ళపల్లి లో నిర్వహించిన కార్నర్ మీటింగ్ లో ఏఐటియుసి రాష్ట్ర కార్యదర్శి సింగ్ నరసింహారావు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో ఖమ్మం జిల్లాకు ఒక సుదీర్ఘమైన చరిత్ర ఉందని, గైగోళ్ళపల్లి గ్రామానికి చెందిన పార్టీ సీనియర్ నాయకులు అమరజీవి కామ్రేడ్ సంగబత్తుల వెంకటరెడ్డి పేద ప్రజల సమస్యలపై అనేక పోరాటాలు చేసి భూమి లేని నిరుపేదలకు వందల ఎకరాల భూమిని పంచి ఇచ్చిన ఘనత ఉందన్నారు. పోరాటాల ఖిల్లాగా పేరుపొందిన ఖమ్మం గడ్డపై దేశవ్యాప్త భారత కమ్యూనిస్టు పార్టీ శతాబ్ద కాలపు పోరాటాల జ్ఞాపకాలతో శత జయంతి ఉత్సవాల ముగింపు సభ జరుగుతుందని, ఈ సభకు వేలాదిగా గ్రామ, గ్రామాన సిపిఐ నాయకులు, కార్యకర్తలు, అనుబంధ సంఘాల ప్రతినిధులు హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్ రెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు కత్రోజు పాండు రంగాచారి, సీపీఐ జిల్లా సమితి సభ్యులు గుండెపొంగు మల్లేష్, మండల కార్యదర్శి భూక్యా నరసింహ, సహాయ కార్యదర్శి జిల్లా లింగయ్య, లాల్ సింగ్ తండా శాఖ కార్యదర్శి భూక్యా శ్రీకాంత్, గిరిజన సమాఖ్య మండల అధ్యక్షులు వీరన్న నాయక్, నాయకులు జిల్లా నాగరాజు, చెరుకుపల్లి మల్సూరు, గుండెపంగు మధు, జిల్లా రంగమ్మ, విజయ్ తదితరులు పాల్గొన్నారు.







## అధికారిక విద్య, సాధారణ ఉపాధి వివరాల సేకరించిన విద్యార్థులు.

### ముఖ్యఅతిథిగా పాల్గొని అవగాహన కల్పించిన ఎస్సై కూచిపూడి జగదీష్

*తిరుమలాయపాలెం, జనవరి 04 (ప్రభాత వార్త)*

తిరుమలాయపాలెం మండల కేంద్రంలో ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ఖమ్మం, జాతీయ సేవా పథకం మూడవరోజు శిబిరం ఏర్పాటు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు తిరుమలాయపాలెం గ్రామంలో సర్వే నిర్వహించారు. ఈ సర్వేలో విద్యార్థులు అధికారిక విద్య, సాధారణ ఉపాధిలో లేని యువత వివరాలు ప్రతి ఇంటికి వెళ్లి సేకరించారు . యువత వయస్సు, చదువు వివరాలు , ఉద్యోగ వ్యాపార వివరములు , వారి యొక్క ఆదాయ వివరములు ప్రతి ఇంటికి వెళ్లి సేకరించారు . తిరుమలా




యపాలెం ఎస్సై జగదీష్ అవేర్నెస్ ప్రోగ్రాం లో భాగంగా విద్యార్థులతో మాట్లాడుతూ, చట్టాలు, సమాజం , విద్యార్థుల పాత్ర గురించి వివరించారు . మహిళలకు ఉన్న రక్షణ చట్టాలను గురించి వివరించారు . సమాజంలో ఉన్న వివిధ రకాల నేరాలను గురించి తెలిపారు. విద్యార్థినులు సమాజంలో ఏ విధంగా మంచి ప్రవర్తనను కలిగి ఉండాలో తెలిపారు. యువత డ్రగ్స్ కి బానిస కాకూడదని తెలియజేశారు. మహిళలు సాధించిన విజయం లను గురించి తెలుపుతూ విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవాలని వివరించారు. మధ్యాహ్నం భోజన కార్యక్రమం ముగిసిన తర్వాత మోటివేషన్ కార్యక్రమంలో భాగంగా ఏకాగ్రత , యోగాసనాలు గురించి పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు విజయ కుమారి విద్యార్థులతో యోగాసనాలు వేయించి ఏకాగ్రత గురించి విద్యార్థులకు తెలియజేశారు. అనంతరం రామ కుమారస్వామి కళాశాల జువాలజీ అధ్యాపకులు మాట్లాడుతూ విద్యార్థులకు చదువులో ధ్యానం ఎలా ఉపయోగపడుతుందో వివరించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ యూనిట్ 1 శ్యామల దేవి, కళాశాల సీనియర్ అసిస్టెంట్ సత్యనారాయణ, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా లక్ష తులసీ దళాల అర్చన

*నేలకొండపల్లి, జనవరి 4 ప్రభాతవార్త:*

ధనుర్మాసం పర్వ దినోత్సవం ను పురస్కరించుకుని ఆదివారం నేలకొండపల్లి లోనిశ్రీ సంతాన వేణుగోపాలస్వామి దేవాలయము నందు లక్ష తులసి దళాల పూజా కార్యక్రమంను ఘనంగా నిర్వహించారు. మహిళా భక్తులు తులసీ దళాలను పూజలకు సిద్ధం చేశారు. తులసీ దళాల పూజా వేడుకలలో భక్తులు అధిక సంఖ్యలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ సంతాన దేవాలయం చైర్మన్ మన్నె రవి, పాలకవర్గ సభ్యులు, దేవాలయ పూజారి రామానుజాచార్యులు తదితరులు పాల్గొన్నారు.



# సమన్వయంతో పని చేస్తే అద్భుత ఫలితాలు

## జిల్లా కలెక్టర్ జితేష్ వి పటేల్

**కొత్తగూడెం, జనవరి 4 ప్రభాతవార్త:**

ప్రభుత్వ ఉద్యోగులు సమన్వయంతో పనిచేస్తే జిల్లాలో అద్భుత ఫలితాలు సాధించవచ్చు అని కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. టీఎన్జీవో, టీజీవో, ట్రస్మా ఆధ్వర్యంలో పాల్వంచలోని ఓ గార్డెన్ లో ఆదివారం నిర్వహించిన ఖిప్రగతి టుగెదర్ఖి కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొని మాట్లాడారు. ప్రధానంగా పంచాయతీరాజ్, రెవెన్యూ, వ్యవసాయ శాఖ అధికారులతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలు అడిగి తెలుసుకున్నారు. వారి సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. జిల్లాలో ఇప్పటివరకు సాధించిన ప్రగతికి సంబంధించిన అంశాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అధికారులకు వివరించారు. జిల్లా అభివృద్ధికి కావలసిన వనరులు పుష్కలంగా ఉన్నాయని.. వాటిని ఉపయోగించుకోవడంలో వివిధ శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. మునగ, అజోల్ల, సమీకృత వ్యవసాయం, కొర్రమీను, కంజు పిట్టల పెంపకం, బయోచార్,




ఇటుకల తయారీ వంటి వాటిల్లో మెరుగైన ఫలితాలు సాధించామని అన్నారు. వీటిపై మరింత దృష్టి సారిస్తే జిల్లా రైతాంగం ఆర్థికంగా అభివృద్ధి వైపు అడుగులు వేస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా ఐటీడీఏ పీవో రాహుల్ మాట్లాడుతూ... గిరిజన సంస్కృతి సాంప్రదాయాలను ప్రతి ఒక్కరికి తెలిసేలా వినూత్న కార్యక్రమం చేపట్టామన్నారు. ఇప్పటికే గిరిజన విద్యార్థుల భవిష్యత్తును నిర్ణయించేందుకు కెరియర్ గైడెన్స్ ప్రోగ్రాం విజయవంతంగా కొనసాగిస్తున్నామన్నారు. గిరిజన మ్యూజియాన్ని ఆధునికరించి సందర్శకుల సంఖ్యను పెంచినట్లు పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో గిరిజనుల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వేణుగోపాల్, కొత్తగూడెం ఆర్డిఓ మధు, జిల్లా పరిషత్ సీఈవో నాగలక్ష్మి ్మ వివిధ ఉద్యోగ సంఘాల నాయకులు, పంచాయతీరాజ్, వ్యవసాయ శాఖ, రెవెన్యూ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# మధిర పీఠంపై మళ్లీ.. మగువనేనా?

## జనాభాలో ఓటర్లలో మహిళలే అధికం

## రొటేషన్ రిజర్వేషన్లలో బిసిలకు అవకాశం

## ఆశావాహుల ఊహల కందని మున్సిపల్ రిజర్వేషన్ ప్రక్రియ

**మధిర ఆగస్టు 4 ప్రభాతవార్త**

మధిర నియోజకవర్గ కేంద్రం మున్సిపాలిటీగా మారిన తరువాత జరుగుతున్న మూడో ఎన్నికలు రసవత్తరంగా మారనున్నాయి. గత రెండు విడతలుగా టిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్న కాలంలో జరగగా, ప్రస్తుతం రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో కొనసాగుతుం డడంతో మధిర మున్సిపల్ ఎలక్షన్ లపై రసవత్తరమైన చర్చ కొనసాగుతోంది. ప్రధానంగా మధిర నియోజకవర్గ శాసనసభ్యులుగా ఉన్న మల్లు భట్టి విక్రమార్క డిప్యూటీ సీఎంగా రాష్ట్ర ప్రభుత్వంలో కీలక భూమిక పోషిస్తుండడంతో ఈ విడత జరిగే ఎన్నికలకు అధికార పార్టీ హోదాలో కాంగ్రెస్ పట్టు సాధించేందుకు సిద్ధమవుతోంది. ఇదిలా ఉండగా గత పాలకులు మున్సిపల్ చట్టాన్ని మార్చడంతో పాటు మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ శాఖ కు అపరిమితమైన పరిధిని ఇవ్వడం గతంలో ఉన్న మున్సిపల్ చైర్మన్లు చైర్పర్సన్ల పాలకవర్గాల తీర్మానాలకు విశేష అధికారాలకు పరిమితం విధించి జిల్లా కలెక్టర్ ను లేదా తత్సామనమైన అధికారిని పూర్తిస్థాయి పర్యవేక్షణ అధికారిగా చేయడం చేసింది. ఇదే క్రమంలో రిజర్వేషన్ల ప్రక్రియను పదేళ్లపాటు కొనసాగేలా ప్రభుత్వం ప్రత్యేక చట్టాన్నిఅమలు చేసింది. కాగా ప్రస్తుతం రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ నేతృత్వంలో ప్రజా ప్రభుత్వం పాలన కొనసాగిస్తున్న క్రమంలో గత మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ చట్టానికి ఎటువంటి మార్పులు చేయకపోగా రిజర్వేషన్ల ప్రక్రియ ను మాత్రం మార్చేందుకు చర్యలు చేపట్టింది.




దీనిలో భాగంగా రొటేషన్ విధానాన్ని అమలు చేసే దిశగా మున్సిపల్ శాఖ కు ఇచ్చిన ఆదేశాల మేరకు కసరత్తును చేస్తుంది. రాష్ట్రంలో ఉన్న మొత్తం 125 మున్సిపాలిటీలలో ఎన్నికలను నిర్వహిస్తున్న క్రమంలో కొత్తగా మున్సిపాలిటీలుగా మారిన, కార్పొరేషన్లలో విలీనమైన మున్సిపాలిటీలను రిజర్వేషన్ల అంశాలను మార్పు చేస్తూ ప్రస్తుతం మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ ప్రభుత్వానికి రిజర్వేషన్ లను నిర్దేశిస్తూ ముసాయిదా ప్రతిని అందించినట్లు తెలిసింది. తుదిగా డెడికేషన్ కమిటీ సిఫారసుల మేరకు పూర్తిస్థాయిలో రాష్ట్రంలోని అన్ని మున్సిపాలిటీలకు రిజర్వేషన్లను అమలు చేయనుంది. ప్రధానంగా రోటేషన్ ప్రాతిపదికన రిజర్వేషన్లను అమలు చేసే క్రమంలో మధిర నియోజకవర్గ కేంద్రంగా ఆయువుపట్టుగా ఉన్న మధిర మున్సిపాలిటీ రిజర్వేషన్ పై భిన్న స్వరాలు అంచనాలతో కూడిన అభిప్రాయాలు వినబడుతున్నాయి. మధిర మున్సిపాలిటీ ఎస్సీ మహిళ కు కేటాయించి పదేళ్లపాటు కొనసాగింది. సామాజిక వర్గంగా ఎస్సీలకు మున్సిపాలిటీలో 30 శాతం అనగా 8953 పైచిలుకు ఓట్లు ఉండగా, ఎస్టీ జనాభా కు వేయి ఓట్ల వరకు ఉన్నట్లు అంచనా. అలాగే ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన బీసీ కులగనన మేరకు సేకరించిన నివేదిక కు అనుగుణంగా బిసి జనాభా ప్రాతిపదిక అంచనాల మేరకు 45 శాతం అనగా సుమారు 14 వేలకు పైచిలుకు ఉండగా, ఇదే క్రమంలో ఓసి జనాభా 25 శాతం ఉన్నట్లు అధికారిక అంచనా. ఇదిలా ఉండగా మధిర పట్టణంలో ఇతర ప్రాంతాల నుండి వచ్చి తాత్కాలిక నివాసం ఏర్పాటు చేసుకున్న అనేకమంది ఓటర్లుగా నమోదైనట్లు వీరికి స్వస్థలాలలో కూడా ఓటర్లుగా ఉన్నట్లు ఇటీవల సర్వేలో వెలుగు చూడడం గమనించాల్సి న అంశం. అయితే ఈ అంశానికి ఎక్కువ ప్రాముఖ్యత ఇవ్వకుండా ఓటు బ్యాంకును పెంచుకునే దిశగా రాజకీయ పార్టీలు అభ్యంతరాలను వ్యక్తం చేయకపోవడం జరిగిందని విమర్శలు ఉన్నాయి. పూర్తిస్థాయి పట్టణఓటర్ల ముసాయిదా జాబితా తోపాటు జనాభా సంఖ్యలో కూడా మహిళలు అధికంగా ఉండడంతో మధిర మున్సిపాలిటీ చైర్పర్సన్ స్థానం మరోసారి మహిళ కే దక్కే అవకాశాలు మెండుగా ఉన్నాయి. ఇక రిజర్వేషన్ ప్రక్రియ కు సంబంధించి రొటేషన్ ప్రాతిపదికన జనాభా అధికంగా ఉన్న సామాజిక వర్గాన్ని అంచనా వేయడం ద్వారా రిజర్వేషన్ ను అమలు చేసే అవకాశం ఉంది. రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్ను, మహిళలకు 33 శాతం రిజర్వేషన్ ను అమలు చేయాలన్న సంకల్పాన్ని పరిగణలోకి తీసుకుంటే రొటేషన్ ప్రాతిపదికన మధిర మున్సిపాలిటీ బీసీలకు రిజర్వు కావడం తథ్యంగా మారనున్నదని చెప్పవచ్చు. మరొక కోణంలో రాష్ట్రవ్యాప్తంగా రిజర్వేషన్లను అమలు చేసేందుకు జనాభాతో పాటు ఇతర ప్రామాణిక అంశాలను క్రోడీకరించి ఎస్సీ ఎస్టీ బీసీ సామాజిక వర్గాలకు స్థానాల కేటాయింపు జరిగిన క్రమంలో ఓసి సామాజిక వర్గానికి రిజర్వేషన్ను కేటాయించే అవకాశాలు ఉన్నాయి. ప్రస్తుతం ప్రభుత్వం కొటేషన్ విధానాన్ని అమలు చేస్తూ బిసి సామాజిక వర్గానికి మహిళలకు ప్రాధాన్యత నిచ్చే క్రమంలో మధిర మున్సిపాలిటీ స్థానం బీసీలకే అన్న సంకేతాలు మెండుగా ఉండే అవకాశాలు ఉన్నాయి. మధిర మున్సిపాలిటీ లో జనాభా మొత్తం జనాభా: 31,958మొత్తం ఓటర్లు : 25679మహిళా ఓటర్లు :13424పురుష ఓటర్లు : 12251 ఇతరులు : 04 కొత్త ఓటర్లు: 305 మొత్తం వార్డులు: 22



# జిల్లాలో తొలిరోజు టెట్ పరీక్షలు ప్రశాంతం

## జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్

**కొత్తగూడెం, జనవరి 4 ప్రభాతవార్త:**

జిల్లాలో నిర్వహిస్తున్న ఉపాధ్యాయ అర్హత పరీక్షలు (టెట్) మొదటి రోజు ఎలాంటి అవాంఛనీయ ఘటనలు లేకుండా పూర్తిగా ప్రశాంతంగా ముగిశాయని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ తెలిపారు. అభ్యర్థుల భవిష్యత్తుతో ముడిపడి ఉన్న ఈ కీలక పరీక్షలను పకడ్బందీగా, పారదర్శకంగా నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం ముందుగానే అన్ని ఏర్పాట్లు చేసిందని ఆయన తెలిపారు. జిల్లాలో టెట్ పరీక్షల నిర్వహణ కోసం మొత్తం రెండు పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఇందులో భాగంగా పాల్వంచ అనుబోస్ ఇంజనీరింగ్ కాలేజ్ నందు ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రంలో రెండు సెషన్లకు కలిపి 200 మంది అభ్యర్థులు హాజరు కావాల్సి ఉండగా, మొదటి సెషన్‌కు 44 మంది, రెండవ సెషన్‌కు 38 మంది అభ్యర్థులు పరీక్షలకు హాజరయ్యారని తెలిపారు.అలాగే అబ్దుల్ కలాం ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజికల్ సైన్సెస్ కళాశాలలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రంలో రెండు సెషన్లకు కలిపి 200 మంది అభ్యర్థులు హాజరు కావాల్సి ఉండగా, మొదటి సెషన్‌కు 60 మంది, రెండవ సెషన్‌కు 74 మంది అభ్యర్థులు పరీక్షలు రాశారని జిల్లా కలెక్టర్ వివరించారు. ఈ విధంగా మొదటి రోజు టెట్ పరీక్షలకు జిల్లాలో మొత్తం 400 మంది అభ్యర్థులు హాజరుకావాల్సి ఉండగా, అందులో 216 మంది అభ్యర్థులు మాత్రమే పరీక్షలకు హాజరై, 184 మంది అభ్యర్థులు గైహాజరు అయినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. పరీక్షా కేంద్రాల వద్ద పటిష్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయడంతో పాటు, సీసీ కెమెరాల ద్వారా నిరంతర పర్యవేక్షణ చేపట్టినట్లు తెలిపారు.

అభ్యర్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తాగునీరు, విద్యుత్, వైద్య సదుపాయాలు అందుబాటులో ఉంచామని తెలిపారు. అలాగే పరీక్షా కేంద్రాల పరిసరాల్లో 163 బి.ఎన్.ఎస్.ఎస్ సెక్షన్ అమలు చేస్తూ ప్రశాంత వాతావరణాన్ని కల్పించినట్లు ఆయన తెలిపారు. టెట్ పరీక్షల నిర్వహణలో పాల్గొన్న విద్యాశాఖ అధికారులు, కేంద్రాల చీఫ్ సూపరింటెండెంట్లు, పర్యవేక్షకులు, సిబ్బంది, పోలీసు శాఖ అధికారుల సమన్వయంతో పరీక్షలు సజావుగా నిర్వహించగలిగామని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ తెలిపారు. మిగిలిన పరీక్షలు కూడా ఇదే విధంగా ప్రశాంతంగా, పకడ్బందీగా నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని ఆయన స్పష్టం చేశారు.

# మంత్రి పొంగులేటిని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన టియుడబ్ల్యూజే (ఐజేయు) నాయకులు

## పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు...

**ఖమ్మం టౌన్ ప్రభాతవార్త :**



రాష్ట్ర సమాచార పౌర సంబంధాలు, రెవెన్యూ, హౌసింగ్ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని ఆదివారం మధ్యాహ్నం ఖమ్మం కలెక్టరేట్ లో హెలిపాడ్ వద్ద టి యు డబ్ల్యూ జే (ఐ జే యు) ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో టి యు డబ్ల్యూ జే (ఐ జే యు) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కట్టెకోల రామనారాయణ, జిల్లా కార్యదర్శి మైస పాపారావు, ఖమ్మం నగర కమిటీ అధ్యక్షులు చెరుకుపల్లి శ్రీనివాస్, కార్యదర్శి నంచర్ల జనార్ధనచారి, జిల్లా నాయకులు వేగినాటి మాధవరావు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.